## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

సమావేశము: రోజు)

---

శుక్రవారము, 19 మార్చి 1993

---

సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### ప్రశ్నలు వాగ్రూప సమాధానములు

199- **అనేక అంతస్థుల భవనములకు అనుమతి**

*8338-సర్వశ్రీ డి. కిరణ్‌కుమార్, సి. నర్సిరెడ్డి, (మక్తల్) టి. పురుశోత్తమ రావు, పి. మోహన్ గౌడ్ (నాగర్‌కర్నూలు):-పురపాలక శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1991, హుడా అనేక అంతస్థుల భవనముల నిబంధనల ప్రకారం-అగ్నిమాపక సర్వీసుల శాఖవారు భవన నమూనా (ప్లాను) లను ఆమోదించిన తరువాతనే ఎం.సి.హెచ్. వాటికి అనుమతిని మంజూరు చేయవలసి యున్న విషయం వాస్తవమేనా;

(ఆ) భవనములకు అనుమతిని మంజూరు చేయునపుడు ఎం.సి.హెచ్. ఈ నిబంధనను పాటించుటలో విఫలమైనదా; అయినచో, దానికి బాధ్యులెవరు;

(ఇ) ఆ విధంగా ఇంతవరకు ఎన్ని భవనాలకు అనుమతి మంజూరు చేశారు; దానిని సరిదిద్దుటకు తీసుకొనదలచిన చర్య ఏమి?

పురపాలక శాఖామంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి:- (అ) లేదండీ. అగ్నిమాపక సర్వీసుల శాఖ డైరెక్టరు నుండి పూర్వానుమతి పొందడం మాత్రం అవసరమవుతుంది.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఈ సిటీలో నిర్మాణం చేసే భవనాలన్నిటికీ కూడా చట్టబద్ధమైన అన్ని ఫార్మాలిటీస్‌ను కంప్లీట్ చేసిన తరువాతనే పర్మిషన్ ఇచ్చారా? అట్లా లేకుండా కూడా ఇచ్చినవి ఉన్నాయా?

*An asterisk before the name indicates confirmation by the Member.

Sri M. Narasimha Reddy:- This question relates to the rules and regulations to be followed in multi-storeyed buildings, which have come into effect from 1981.

We have given permission right from ' 81 till to date, to only 87 multi-storeyed buildings. అందులో 11 గవర్నమెంటు బిల్డింగ్స్ ఉన్నాయి. రెస్ట్రిక్టెడ్ జోన్స్‌లో బిల్డింగులకు రిలాక్సేషన్ ఇచ్చాము. పర్మిసబుల్ జోన్స్‌లో 12 బిల్డింగులకు రిలాక్సేషన్ ఇచ్చాము. వాస్తు కొరకు కానీ, రోడ్లు కోసం ల్యాండ్ ఎక్వైర్ చేసినందుకు కానీ ఇచ్చాము.

శ్రీ టి. పురుషోత్తం రావు:- ఈ మల్టీస్టోరీడ్ బిల్డింగుల రెగ్యులేషన్ యాక్టు వచ్చినది 1981లో అన్నారు. 1981లో ఈ యాక్టు రావడానికంటే ముందు చట్టాన్ని అధిగమించి కట్టిన కట్టడాలు ఉన్నాయా? వాటికి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో చట్టం పెట్టారా? ఈ రెగ్యులేషన్ యాక్టు తెచ్చినప్పటికీ, ఇప్పటి వరకూ పాటించకుండా చట్టవిరుద్ధంగా వచ్చిన కన్‌స్ట్రక్షన్లు ఎన్ని ప్రభుత్వ దృష్టికి వచ్చాయి? వస్తే వాటిపైన తీసుకున్న చర్య ఏమిటి?

Sri M. Narasimha Reddy:- Building with height 17.5 meters with stilts parking comes under the purview of Multi-Storeyed Building Regulations. అంటే 17.5 మీటర్ల వరకు, అంతకంటే ఎక్కువ హైట్ ఉన్న బిల్డింగులు They come under Multi-Storeyed Building Regulations, 1991, ఇది లెక్కకు రాదు. గ్రౌండు మీదనుంచి లెక్కకువస్తుంది. గ్రౌండునుంచి 15మీటర్లకంటే ఎక్కువగల బిల్డింగులు ఎం.ఎస్.బి.ఆర్. క్రిందకువస్తాయి. దీనికి ఒక కమిటీ ఉంది. ; There is a committee consisting of C.E. MCH; C.E. HUDA, Chief City Planner, M.C.H. Director, Town & Country Planning; Chairman of Indian Institutes of Architects; C.E. Metro Waters. వీరంతా ఒక కమిటీలో ఉంటారు. దీనికి కొన్ని నియమ నిబంధనలున్నాయి. The minimum area required for building multi-storeyed buildings is 2000 sq.meters and width should not be less than 24 meters; approach road should not be less than 1.2 meters. The Standard perscribed in respect of open spaces, parking etc. are separate. Plot coverage should be 40% Floor area ratio 1.25:1.75. ఇటువంటి నియమ నిబంధనలున్నాయి. From 1981 till today 8 exemptions were given in the restricted zone and 12 exemptions were given in other places.

శ్రీ ఎం. రఘుమారెడ్డి(నల్గొండ).- ఫ్లోర్ ఏరియా 1:1.75 ఉన్నారు. సిటీ కన్‌జెస్టెడ్ అయింది. పార్కింగు ప్లేసెస్ లేవు. వేరే మెట్రోపాలిటన్ సిటీలలో 1:1.05 ఉంది. ఆ విధంగానే కనీసం కన్‌జెస్టెడ్ ఏరియాలలో అయినా ఉంచడానికి ప్రభుత్వం చర్య తీసుకుటుందా? కమిటీ అన్నారు. కానీ ఆ నియమ నిబంధనలు కూడా-అంటే 1:1.75 అన్నది అధిగమించి, పర్మిషన్ ఇచ్చిన కట్టడాలు ఉన్నాయా? పార్కింగ్ ఏరియా అన్నారు. నగరంలో ఉష్ణోగ్రత పెరుగుతోంది. పార్కింగు ఏరియా లేకుండా మల్టీస్టోరేడ్ బిల్డింగుల్సు ఉంటే వాటిపైన చర్యలు తీసుకోబోతున్నారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- రీసెంట్గా ఒక సభా సంఘం రిపోర్టు వచ్చింది. Recently, a sub-committee was formed which has gone into details. మొత్తం ఆలోచించిన తరువాత, డెన్సిటీ ఉన్నచోట ఇవ్వరాదనీ, రోడ్ విడ్త్ ప్రకారం, ఈ రోడ్డుకు ఇంత, ఈ రోడ్డుకు ఇంత ఎఫ్. ఎస్.ఐ. ఇవ్వాలనీ నియమ నిబంధనలున్నాయి. ప్లాట్ కవరేజ్ ఇంత అనీ, సైడ్ ఓపెన్ ఇంతనీ, ఈ విధంగా కొన్ని నియమ నిబంధనలున్నాయి. ఆ ప్రకారంగా రూల్సు తయారు చెయ్యడం జరిగి, దాని ప్రకారంగా పర్మిషన్స్ ఇస్తాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కూడా పరిగణనలోకి తీసుకుంటాము. వాటర్ సప్లయ్ కానీ/డ్రైయినేజ్ కానీ-మినిమం సదుపాయాలు ఈ మల్టీ స్టోరేడ్ బిల్డింగుల్సలో కల్పించాలి. ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న తరువాతనే చేస్తాము. ప్రధాన ప్రశ్నప్రకారం అగ్నిమాపక సర్వీసుల శాఖ డైరెక్టరు నుంచి పూర్వానుమతి పొందిన తరువాతనే పర్మిషన్ ఇస్తాము. వారి అనుమతి తప్పకుండా ఉండాలి. లేకపోతే పరిమషన్ దొరకదు.

శ్రీ వి. నాగేశ్వరరావు(ఖమ్మం):- 8 సంస్థలకు ఎగ్జెంప్షన్ ఇచ్చామన్నారు. ఆ పేర్లు, వాటి యజమానుల పేర్లు చెబుతారా?

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:- కన్‌జెస్టెడ్ ఏరియాలలో 1: 1.05కు తగ్గిస్తారా?

Sri N. Narasimha Reddy:- Details I would give:

1. Government Building at Boorgula Ramakrishna Rao Bhavan, opposite Fisheries Department.

2. Construction of Multistoreyed building, Telephone Exchange Gowliguda, Hyderabad.

3. Construction of tenth floor in Parisram Bhavan.

4. Construction of multistoreyed building at Plot No. 1-1-573, Bakaram, Hyderabad- S.M. Dass.

5. Construction of multistoreyed building at plot No. 1-1-530 Bakaram, Hyderabad, by Indian Bank Employees Co-operative Housing Society.

6. Construction of multistoreyed building Bottan Compounded at secunderabad by Shanti Constructions. రెసిడెన్షియల్ జోన్స్‌లో ఇచ్చాము. ఆ 12 బిల్డింగుల లిస్టు కూడా కావాలంటే ఇస్తాను.

8.40 ఉ. శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఫైర్ సర్వీస్ డిపార్టుమెంటు నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికేటు తీసుకున్న తరువాత మున్సిపల్ కార్పొరేషన్ వాళ్ళు పర్మిషన్ ఇస్తారని చెప్పారు. చాలా బాగుంది. కానీ ఈ రోజు మల్టీస్టోరీడ్ బిల్డింగులు చూసినట్లయితే అమీర్‌పేటలో కానీ, పంజగుట్టలో కానీ పుట్టగొడుగులలాగా వస్తున్నాయి. చాలా వాటికి పర్మిషన్ లేనట్లుగా మాకు సమాచారం అందుతున్నది. అంతే గాకుండా ఈ రోజు సిటీలో ఓపన్ స్పేస్ లేకుండా ఎక్కడబడితే అక్కడ ఈ బిల్డింగులు రావడం వలన ఒక ప్లానింగ్ అనేది లేకుండా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా, డ్రైనేజ్ ఫెసిలిటీ, డ్రింకింగు వాటరు ఫెసిలిటీ సరిగ్గా లేదు. ఈ మల్టీస్టోరీడ్ బిల్డింగులు పర్మిషన్ లేకుండా వచ్చిన వాటి గురించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నది?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, నర్సిరెడ్డిగారు చెప్పినది నూటికి నూరు పాళ్ళు వాస్తవమే. కొన్ని మల్టీస్టోరీడ్ బిల్డింగులు పర్మిషన్ లేకుండా వెలిసాయి. ఈ మధ్యనే అమీర్‌పేటలో వున్న టోపాజ్ బిల్డింగులో అగ్నిప్రమాదం జరిగింది. ఆ బిల్డింగుకు ఇంతవరకు పర్మిషన్ లేదు. ఇంకా రెగ్యులరైజ్ కాలేదు. మొన్న కూడా దీని కొరకు హౌస్ కమిటీ నియామకం అయినప్పుడు వారు దీనిని రెగ్యులరైజ్ చేయమని చెప్పారు. రెగ్యులరైజ్ చేయాలనుకున్నప్పుడు పర్మిషన్ లేకుండా ఎంత ఎక్సెస్ ఏరియాలో కట్టారో దానికి స్క్వేయర్ మీటరుకు రు. 500 లు పెనాల్టీ వేసి దానిని రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. అది కూడా మన నివేదికలన్నిటి మీద ఒకసారి ఆలోచన చేసిన తరువాత చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇంకా కొన్ని బిల్డింగులు పర్మిషన్ లేకుండా కట్టడం జరిగింది. వాటి విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ కె. సాయిరెడ్డి(హుజురాబాద్):- ఇప్పుడు మినిస్టరుగారు చెప్పిన టోపాజ్ బిల్డింగు మేము వుంటున్న క్వార్టర్లు ప్రక్కనే వున్నది. అందులో అగ్నిప్రమాదం జరిగినప్పుడు మేమంతా మా నియోజకవర్గాలలో వున్నాము. మా ఇళ్ళు కాలిపోయినంత భయపడ్డాము. అంత పెద్ద బిల్డింగుకు ఇప్పటివరకు పర్మిషన్ లేదని మంత్రిగారు చెబుతున్నారు. తమరు కూడా స్పీకర్ అయిన తరువాత మూడు నెలలు, నాలుగు నెలల వరకు తమరికి కూడా క్వార్టర్ దొరకలేదు. రిట్జ్ హోటల్ దగ్గర హెర్మిటేజ్ అనే గవర్నమెంటు గెస్టు హౌజ్ వున్నది. దానిని మొదలు తమరు ఆక్యుపై చేసుకుందాము

అనుకున్నారు. హోకా బిల్డింగు ఎదురుగా రూరల్ ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ క్రొత్తగా కడుతున్నారు ఆ మూల కొంచెము స్థలము వదలి కడుతున్నారు కొంచెము టర్న్ తీసుకున్నారు. దానికి పర్మిషన్ ఇచ్చారా, ఇవ్వలేదా? ఎవరు అన్యాయంగా పర్మిషన్ ఇచ్చారు? మార్గదర్శి బిల్డింగు ప్రక్కన, హెర్మిటేజ్ ఎదురుగా, రోజు మనం అసెంబ్లీకి వచ్చే దారిలో వున్నది. అక్కడ న్యారోగా వుండడం వలన యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఇప్పుడే సరైన చర్య తీసుకోకపోతే ఇంకొక 50 సంవత్సరాలు అయినా దానిని తొలగించలేము.

శ్రీ. ఎం. నరసింహారెడ్డి:- సాయిరెడ్డి గారు చెప్పినట్లు ప్రమాదం లేకుండా టోపోజ్ బిల్డింగులో అగ్నిప్రమాదం సంభవించినపుడు ఎక్స్‌టింగ్విషర్ తీసుకువచ్చి త్వరలోనే దానిని చల్లార్పడం జరిగింది.

శ్రీ కె. సాయిరెడ్డి:- హెర్మిటేజ్ గెస్టు హౌస్‌లో మంత్రులు కాకపోతే ఇంకా ఎవరైనా వి.ఐ.పి.లు వుంటారు. దానిని గవర్నమెంటు గెస్టు హౌస్ క్రింద కన్వర్టు చేశారు.

మిస్టర్ స్పీకర్:- ఆ విషయాన్ని చూడండి.

శ్రీ కె. విద్యాధరరావు:- హుడా బిల్డింగుకానీ, మున్సిపల్ బిల్డింగ్‌కానీ రూల్స్‌ను వయలేట్ చేశాయా, లేక ఫ్లోర్ స్పేస్ ఇండెక్సు వయలేట్ చేశాయా అంటే చేయలేదని మంత్రిగారు సమాధానం ఇచ్చారు. ఎక్కడయినా వయలేట్ చేయబడినట్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే కండిషన్స్ ప్రకారం ఇతర బిల్డర్సుకుకూడా ఇస్తారా? లేకపోతే "యథారాజా, తథాప్రజా" అన్నట్లు ప్రభుత్వ సంస్థలకే రూల్స్ అన్నిటిని వయలేట్ చేసి ప్రభుత్వం ఇష్టానుసారంగా ఇతరుల దగ్గరికి వచ్చేసరికి కేవలం రెడ్‌టేపిజం కోసం చిన్న, చిన్న లూప్‌హోల్స్ కోసం వాళ్లను హరాస్ చేయడం మంచి పద్ధతి కాదు. సింగిల్ విండో సిస్టంను నిర్ణయిస్తారా? ఇవాళ సామాన్య ప్రజలు హౌస్ సైట్స్ లేక బాధపడుతున్నారు. అందువలన అర్బన్ ఏరియాస్‌లో ప్లాట్ సిస్టం ఎక్కువగా వస్తున్నది. అందులో సింగిల్ విండో విధానాన్ని ప్రవేశ పెడతారా? ఖైరతాబాద్ ఫ్లైఓవర్ బ్రిడ్జు వద్ద ఒక వ్యక్తి నిబంధనల ప్రకారం స్థలాన్ని వదలకుండా కాంపౌండ్ వాల్ కట్టారు. ఈ ఇర్రెగ్యులారిటీస్‌ను ఎందుకు ప్రభుత్వం అవలంభిస్తున్నది? ఇలాంటివి ఏమైనా ప్రభుత్వ దృష్టికి వస్తే సెటిల్‌మెంట్ చేస్తారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- గౌరవనీయ విద్యాధరరావు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతాను. రెసిడెన్షియల్ బిల్డింగ్స్ అయిన పక్షంలో ఓనర్ వున్న చోట పర్మిజబుల్ లిమిట్స్‌లో లేకపోయినా పెద్ద కాంప్లికేషన్స్ ఏమి వుండవు. ఒక వేళ వున్నా అవి కార్పొరేషన్ లెవల్‌లో అయిపోతాయి. అదీగాక ఏదయినా ఓపన్ స్పేస్ వున్నా కానీ చాలా లిబరల్‌గా పర్మిషన్స్ ఇవ్వడం జరుగుతుంది. కానీ కొన్ని స్టోరేడ్ బిల్డింగ్స్ దగ్గర, అక్కడ వుండే ప్లాట్స్ దగ్గర లేకపోతే గ్రూప్ హౌసింగ్ దగ్గరనే కొంచెము కాంప్లికేషన్స్

వస్తున్నాయి. ప్రతి ఇండ్వీజువల్ కేసు మెరిట్ మీద కొన్నిటికి ఇచ్చారు, కొన్నిటికి ఇవ్వలేదని అన్నారు. ప్రతి ఇండ్వీజువల్ కేసు మెరిట్ మీద చేస్తాము. సింగిల్ విండో సిస్టం గురించి చెప్పారు. సింగిల్ విండో సిస్టం పరిశీలన చేయడం జరుగుతుంది. ఎందుకొరకంటే బిల్డర్స్‌కు ఎక్కువ ఇబ్బందులు కలుగకుండా సింగిల్ విండో సిస్టం పెట్టడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- మేము స్వయంగా తనిఖీ చేసి అన్యాయం జరిగిందని చెబితే కూడా మా దురదృష్టం ఏమిటో కానీ సరైన జవాబు లేదు.

మిస్టర్ స్పీకర్:- ఇక్కడ అన్యాయం జరిగిందని వాళ్లకు యివ్వవలసిందని నా దగ్గరకు కూడా కొన్ని ఉదాహరణలు వచ్చాయి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- విద్యాధరరవు గారు ఏమయినా నా దృష్టికి తీసుకువస్తే దానిని పరిశీలిస్తాము.

Sri Ch. Vidyasagar Rao (Metpally):- There was a House Committee which recommended about irregularities committed by builders. What is the action taken by the Government?

Sri M. Narasimha Reddy:- I have already given a reference of the House Committee Recommendations which have been given by the Committee and they are under consideration of Government. In some cases they have been implemented.

శ్రీ ఎం. కోదండరెడ్డి(ముషీరాబాద్):- అధ్యక్షా, గతంలో ఒక హౌస్ కమిటీని వేసిన సంగతి వారికి తెలుసు. ఆ హౌస్ కమిటీకి అప్పట్లో మైసురారెడ్డిగారు అధ్యక్షులుగావున్నారు. అనాధరైజ్డ్ కన్‌స్ట్రక్షన్ మల్టీస్టోరీడ్ బిల్డింగుల గురించిపెద్ద ఎత్తున అన్ని నగరాలు కూడా తిరిగి రావడం జరిగింది. ఈ మధ్యనే మోడల్ సిటీ చండీఘర్‌ను చూసిన తరువాత మున్సిపల్ కార్పొరేషన్‌కు కొన్ని సలహాలు, సూచనలు యివ్వడం జరిగింది. వాటిలో ముఖ్యంగా మల్టీస్టోరీడ్ బిల్డింగులు కట్టేటప్పుడు ప్రాథమిక స్థాయిలోనే ఫౌండేషన్ వేసే ముందే వాటర్, డ్రైనేజ్, ఎలక్ట్రిసిటీ వీటన్నిటికి పర్మిషన్ తీసుకున్న తరువాతనే మున్సిపల్ కార్పొరేషన్ వాళ్ళు పర్మిషన్ యివ్వాలనే నిబంధన అక్కడ వున్నది. కాబట్టి ఆ నిబంధనల ప్రకారం ఇక్కడ కూడా వుండాలని సూచించడం జరిగింది. ఇక్కడ అవి అమలు జరగడం లేదు. ఇక్కడ ముందు బిల్డింగు కట్టిన తరువాత వసతుల గురించి పెడుతున్నారు. రాత్రిళ్ళు దొంగతనంగా డ్రైనేజీలు త్రవ్వుకోవడం, వాటర్ కనెక్షన్స్ తీసుకోవడం ఇలా ఎన్నో జరుగుతున్నాయి. ఇప్పుడు హైదరాబాదు సిటీలో ఇలాంటివి ఎన్నో జరుగుతున్నాయి. ప్రభుత్వం ఏమయినా జోనల్ సిస్టంను ఎడాప్టు చేసి, ఆ నాడు హౌస్ కమిటీ ఇచ్చిన సూచనలను ఏమయినా అమలు చేస్తుందా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు విద్యాసాగరరావు గారు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పాను. హౌస్ కమిటీ ఇచ్చిన సూచనలను స్వీకృతిగా పాలో చేస్తాము. రెగ్యులరైజ్ చేయమని చెప్పారు. దీనికి పీనల్ ఎమౌంటు కలెక్టు చేసి రెగ్యులరైజ్ చేస్తాము. వాటర్, డ్రైనేజ్ కనెక్షన్స్ దొంగతనంగా తీసుకుంటున్న వాటి గురించి తగు చర్యలు తీసుకుంటాము. నేషనల్ బిల్డింగ్ బైలాస్‌ను బట్టి హౌస్ కమిటీ రిపోర్టులో ఇచ్చిన వాటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకుని సమగ్రంగా బైలాస్‌ను ప్రిపేర్ చేయడం జరుగుతుంది.

## పట్టాదారు పాసు పుస్తకములు

200–

*8277– సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్), పి. రామయ్య, (నిడుమోలు), 8.50 డి. రాజగోపాల్ (ఆచంట), బి. వెంకటేశ్వరరావు (మధిర):– రెవిన్యూ శాఖమంత్రి ఉ. దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) రైతుల రికార్డు హక్కులను తెలుపు పట్టాదారు పాసు పుస్తకములను జారీ చేయుట ప్రస్తుతం ఏ దశలోవున్నది;

(ఆ) సదరు పుస్తకములలో రికుర్డు చేయదలచిన అంశములేవి?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ కె. రాంరెడ్డి):–(అ) 1971, ఆంధ్రప్రదేశ్ హక్కుల రికార్డు చట్టానికి కొన్ని సవరణలను ప్రతిపాదించి, కేంద్రప్రభుత్వ ఆమోదం కొరకు వాటిని పంపటం జరిగింది. కేంద్రం నుండి ఆమోదం లభించిన వెంటనే రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయటం జరుగుతుంది.

(ఆ) హక్కు పత్రాలు:– పట్టాదార్ల కోసం మాత్రమే ఈ హక్కు పత్రాలను తయారు చేయాలి. ఈ హక్కు పత్రాలలో ఈ క్రింది విషయాలు ఉంటాయి.

(1) భూమి కమతాల వివరాలు అంటే సర్వే నెంబరు, విస్తీర్ణం, వర్గీకరణ, భూమిని ఏ విధంగా పొందింది, రిజిష్టరు కాని రుణాదిభారాలు, బేసిక్ వాల్యూ రిజిస్టరు ప్రకారం రేటు, 13 సంవత్సరాలకు రిజిస్టరయిన రుణాధిభారాల వివరాలు మొదలైనవి.

(2) పట్టాదారు పాసుపుస్తకం:— ఈ పుస్తకంలో ఈ క్రింది విషయాలు ఉంటాయి.

(i) తన నిర్వహణలోని కమతాల వివరాలు — అంటే, తాను స్వంతంగా కలిగివున్న భూమి, ఇతరులకు కౌలు కిచ్చిన తన భూమి, తాను కౌలుకు తీసుకున్న ఇతరుల భూమి.

(ii) భూమి శిస్తు, డి.సి.బి. మున్నగు వాటికి సంబంధించిన వివరాలు.

(iii) రుణాలు, తిరిగి చెల్లింపులు మున్నగు వాటికి సంబంధించన వివరాలు.

(3) కౌలుదారు తనఖాదారు పాసు పుస్తకం:— కౌలుదార్లు, తనఖాదార్లకు మాత్రమే ఈ పాసు పుస్తకాన్ని తయారు చేయాలి. ఈ పుస్తకంలో ఈ క్రింది వివరాలు ఉంటాయి:

(i) కౌలు క్రింద తనఖా క్రింద సాగుచేస్తున్న భూముల వివరాలు.

(ii) రుణాలు, తిరిగి చెల్లింపులకు సంబంధించిన వివరాలు.

(4) ఈనాము భూముల ఆక్రమణదార్ల పాసు పుస్తకం:— ఈనాము భూములు స్వాధీనంలో వున్న వారికి మాత్రమే ఈ పాసు పుస్తకాన్ని తయారు చేయాలి. ఈ పాసు పుస్తకంలో ఈ క్రింది విషయాలు ఉంటాయి:

(i) స్వాధీనంలో వున్న ఈనాము భూములు అంటే సర్వే నెంబరు, ఈనాముదారు పేరు, వర్గీకరణ, విస్తీర్ణం మొదలైనవి.

(ii) భూమిశిస్తు, డి.సి.బి. వివరాలు.

(iii) మంజూరు చేసిన రుణాలు, తిరిగి చెల్లింపుల వివరాలు.

ఇప్పుడు మీకు పంపినవి మోడల్ పాస్ బుక్స్ మాత్రమే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మేము ఈ విధంగా ఆచరిస్తున్నాము. మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఏమయినా వారి సలహాలుంటే ఇచ్చినట్లయితే, వాటిని కూడా పొందుపరుస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— 1989–90లో ఆ నాడు ఉగాదికి ముందే అప్పటి ప్రభుత్వం పాస్ బుక్స్ ఇస్తామన్నారు. మూడు సంవత్సరాలయినా ఇంకా, ఇంకా వ్రాస్తునే ఉన్నారు. 1971 చట్టానికి సవరణను కేంద్రప్రభుత్వానికి పంపారు. పుస్తకాలు ఎప్పుడో అచ్చయినాయి. నాలుగేళ్ల క్రితం అచ్చయిన వాటిని తెచ్చి, ఇప్పుడు మాకు చూపిస్తే ఎట్లా? ఆర్.వో.ఆర్. ఎన్ని జిల్లాలలో, ఎన్ని మండలాలలో కంప్లీట్ చేశారు? మిగతా చోట్ల ఎందుకు చెయ్యలేదు? కేటయించిన డబ్బు అవసరమైన దానికంటే చాలా తక్కువ. స్టాఫ్‌ను కూడా తరువాత తగ్గించారు. ఇది వాస్తవం అవునా కాదా? కేంద్రప్రభుత్వానికి వివరణను ఎప్పుడు పంపారు? ఏ ఏ విషయాలపై అడిగారు? తెలియచేస్తారా?

శ్రీ కె. రాంరెడ్డి:– మూడు సంవత్సరాల నుంచీ ఏమిటన్నది చెప్పలేను. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చినప్పటి నుంచీ వారు ఈ పాస్‌బుక్స్ విషయంలోపర్టిక్యులర్‌గా ఉన్నారు. వారు వచ్చిన తరువాతనే ఇనీషియేట్ చేశాము. డ్రాఫ్టు బిల్లు కూడా ఉంది. కాంప్రెహెన్సివ్‌గా వచ్చిన తరువాత వెంటనే ఆర్డినెన్సు ద్వారా పాస్ బుక్సు ఇస్తాము. మొత్తం 28,261 గ్రామాలకు 18,547 గ్రామాలు కన్‌ఫర్మ్ అయినాయి. 15, 413 గ్రామాలకు ఐ.పి. ఫార్మ్ రెడీగా ఉన్నాయి. 13 వేల గ్రామాలకు వెంటనే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. 10 వేల గ్రామాలు మిగిలి ఉంటాయి. వాటిని కూడా పూర్తి చేస్తాము.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):– సూచనలు ఇస్తే తీసుకుంటామన్నారు. మా తెలుగుదేశం ప్రభుత్వ విధానంలో పాస్‌బుక్కు విధానం ప్రవేశపెట్టదలచాము. కాబట్టి మా అభిప్రాయం చెబుతాము. పాస్‌బుక్కు అంటే మిగతా వ్యాపారస్థులకు చెక్ ద్వారా రుణాలు తీసుకున్నట్లు, రైతులకు కూడా తాకట్టు విధానం పోయి, స్వేచ్ఛగా, సౌకర్యం కల్పించాలన్నది లక్ష్యం. సహకార రుణాలు, ప్రభుత్వ రుణాలు కానీ తెచ్చుకోడానికి పాస్ బుక్స్ తాకట్టు పెట్టడం కాదు, ఇన్ని పుస్తకాలు దండగ. అనవసరం. రైతు ఆస్తి ఎంత, ఎంత ఎలిజిబిలిటీ లోన్ తీసుకునేందుకు ఉంది అన్నది చూసి, ప్రభుత్వం నుంచి సహకార రుణాలు పొందవలసి వచ్చినప్పుడు, తాకట్టు లేకుండా, పాసుబుక్కు చూసి రుణాలు తీసుకునే సౌకర్యం కోసం పెట్టాలన్నది ఉద్దేశం. ఇందులో చాలా విషయాలు అర్థం కానివి ఉన్నాయి. రైతుకు అర్థం చేసుకుని, వ్యవహరించే విధానం ఏమాత్రం లేదు. దీనిలో ప్రధాన ఉద్దేశం ఏమంటే రైతులకు మార్టిగేజ్ విధానం పూర్తిగా పోవాలి. ఈ పాస్‌బుక్కును చూపినప్పుడు దానిలో ఎండార్స్ చేస్తే, లోన్సు పొందడానికి ఎలిజిబులిటీ ఉండేలా ఉండాలి. అర్థం కాని విధానంలో నాలుగు పుస్తకాలిచ్చారు. ప్రయివేటు లోన్సు విషయంలో సంబంధంలేదు. కేవలం ఆదర్శైజ్డ్‌లోన్స్‌విషయంతోనే సంబంధం. కాబట్టిసింప్లిఫై చేస్తారా? నా వంటి వారికే అర్థం కాకపోతే, సామాన్య రైతుకు ఎట్లా అర్థం అవుతుంది? కాబట్టి దీనిని సింప్లిఫై చెయ్యాలి. తాకట్టు నుంచి తప్పించుకోడానికి, రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడడానికిగాను, వారికి సదుపాయాలు కల్పించాలి. వ్యాపారస్థులు బ్యాంకు చక్‌బుక్కు ద్వారా తీసుకుంటున్నట్లు, ఈ పాస్ బుక్ విధానాన్ని కూడ సింప్లిఫై చేస్తారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంత్రిగారు సవరణను కేంద్రానికి ఎప్పుడు పంపారో చెప్పలేదు. ఏ విషయాల మీద పంపారు?

శ్రీ కె. రాంరెడ్డి:– మోడల్ పుస్తకాలు ఇచ్చాము. ఏదయినా సజెషన్స్ ఉంటే పంపండి. We will definitely take into consideration the suggestions. వాటిలో రైతులకు తిరిగి అవకాశం కలగాలనే ఈ సవరణ పెట్టాము. ఇన్‌ప్రిన్సిపుల్ రిజర్వు బ్యాంకు ఒప్పుకున్నారు. అమెండుమెంటు

చెయ్యకుండా రిజర్వు బ్యాంకు ఒప్పుకోలేము. టైటిల్‌డీడ్‌లేకుండా ఒప్పుకోమని వారన్నారు. సవరణద్వారా టైటిల్‌డీడ్ క్రియేట్ చెయ్యబోతున్నాము. ఇది వస్తే లోన్సుతీసుకునే అవకాశం ఉంటుంది. మార్టిగేజ్ చేసుకుని కాబట్టి ఇంకా ఏమయినా సజెషన్సు ఉంటే నాకు వ్రాసి పంపితే తప్పకుండా కన్సిడర్ చేస్తాము.

శ్రీ ఎన్.టి. రామారావు:- గవర్నమెంటు రిజిస్టరులో రైతుల ఆస్తుల వివరాలుంటాయి. వాటినాధారంగా చేసుకుని 'నీకింత ఆస్థి ఉంది, ఇంత అప్పుకు అర్హత ఉంది' అని చెప్పి, మంజూరు చెయ్యాలన్నని ఈ పాస్ బుక్కు ఉద్దేశం.

శ్రీ కె. రాంరెడ్డి:- ఇవన్ని కూడా పాస్‌బుక్‌లో ఉంటాయి.

శ్రీ ఎన్.టి. రామారావు:- రైతుల గౌరవం కాపాడాలి. తాకట్టు విధానం వారు తప్పించుకోవాలి. కనుక సింప్లిఫై చెయ్యండి. సామాన్య రైతు కూడా గుర్తించేట్లు చెయ్యండి.

శ్రీ డి. రాజగోపాల్:-సవరణను కేంద్రం ఆమోదానికి ఎప్పుడు పంపారు? రాష్ట్రంలో పట్టేదారు పాస్‌బుక్స్ ఎన్ని ఉన్నాయి? సంఖ్యఎంత? సలహాలుకోరారు. అసెంబ్లీ అయ్యేలోగా అన్ని పార్టీల నాయకులను పిలిచి సమావేశం ఏర్పాటు చేస్తారా? వారు సలహాలు ఇస్తారు.

శ్రీ కె. రాంరెడ్డి:- సవరణను ఆల్‌రెడీ కేంద్రప్రభుత్వానికి పంపాము. సజెషన్స్ వ్రాసి పంపమనండి. సవరణ వచ్చిన తరువాత పొందుపరుస్తాము.

శ్రీ డి. రాజగోపాల్:- రాష్ట్రంలో పట్టేదారు పాస్‌బుక్కు సంఖ్య ఎంత? రాష్ట్రం మొత్తం మీద ఖర్చెంత?

శ్రీ కె. రాంరెడ్డి:- ఇంతకుముందే ప్రతిపక్ష పార్టీల నాయకులతో సమావేశం పెట్టాము. సజెషన్స్ పంపితే, కేంద్రం నుంచి వచ్చిన తరువాత తిరిగి సమావేశం పెట్టి, పిలుస్తాము.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఆల్‌రెడీ ప్రెసిడెంటుగారి ఆమోదం కూడా వచ్చింది. తెలుగుదేశం హయాంలో దీనిని కనిపెట్టింది, ఉద్దేశించింది మేము కాబట్టి ప్రశ్న పంపిస్తున్నాను, గౌరవ మంత్రిగారిని పరిశీలించమనండి. రెండవసారి పర్మిషను కోసం పంపడం ఎందుకండి?

9.00 ఉ. శ్రీ కె. రాంరెడ్డి:- టైటిల్ డీడ్ లేనందువల్ల ఈ ఎమెండుమెంటు చేయాల్సిన అవసరం వచ్చింది. టైటిల్ డీడ్ లేకుండా సదుపాయాలేవి కల్పించలేము.

**Sri N.T. Rama Rao:-** I am sending the authorised copy permitted by the President of India. I am sending this to you Let the Hon'ble Minister refer it. (He then passed on the copy.)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, రెడ్డొచ్చె మొదలాడరా అన్నట్లుందండి. నేను అడిగేదానిలో కనస్ట్రక్టివ్‌గా ప్రశ్న లేకపోతే తొలగించండి. అధ్యక్షా, 1971వ సంవత్సరంలో భూమి హక్కుల రికార్డుకు సంబంధించి ఒక సవరణ తీసుకువచ్చి 1978, 1980 సంవత్సరాల మధ్య కాలంలో ఆమోదించి అమలు పరిచారు. రాష్ట్రంలో వున్న 2,861 గ్రామాలలో 1990లో పాస్ పుస్తకాలు తయారుచేసి పంపిణీ చేశారు. అయితే దీనికి సంబంధించిన వాలిడిటీ లేదు. కాబట్టి, మరొకసారి చట్టం సవరించవలసివచ్చింది. 1988వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం చట్టాన్ని సవరించి కేంద్రప్రభుత్వానికి పంపింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ అంగీకరించి పంపించిన తర్వాత రాష్ట్రపతి గారు ఆమోద ముద్ర 1989 ఫిబ్రవరిలో అందింది. 1989 డిసెంబరుకల్లా పూర్తి చేయాలనుకున్నారు రెవెన్యూ మినిస్టరు గారు. అనుకుంటే అప్పటో ఎన్నికలు జరగడం, ప్రభుత్వాలు మారడం, తుఫానులు రావడం, రేషన్ కార్డులు తిరిగి లెక్కలు వేయడం, వీటి కారణంగా వాయిదా వేయడం జరిగింది. ఆ తర్వాత, 7,314 గ్రామాలలో ఈ తెలుగుదేశ ప్రభుత్వం సవరించిన దాని ప్రకారం మళ్ళీ కొత్తగా 50 లక్షల పుస్తకాలు తయారుచేశారు. ఇప్పటివరకు మొత్తం 16 వేల గ్రామాలలో పుస్తకాలు తయారయ్యాయి. మధ్యలో రెవెన్యూ మినిస్టరు సమరసింహారెడ్డిగారు త్వరితంగా పంచిపెడతామని అన్నారు. యతిరాజారావు గారు అధ్యక్షులుగా వున్న పి.ఎ.సి. కూడా తొందరలో అమలు పరచాలని, లేకపోతే నష్టం వస్తుందనే సిఫార్సు చేసినమాట వాస్తవమా? 1988లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన ఈచట్టం రాష్ట్రపతి ఆమోదముద్ర పొందిన తర్వాత మళ్ళీ సవరించారా? సవరించవలసివస్తే ఎందుకు? ఇది చాలా కీలకమైనది. ఎప్పటికప్పుడు, రెడ్డొచ్చెమొదలాడరా అని, 10 - 12 సంవత్సరాల నుండి రావణకాష్టం లాగా తయారవుతోంది. దీనిని మళ్ళీ సవరణకు పంపారు. 1988లో శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. దాని ప్రాతిపదికగా 16 వేల గ్రామాలలో పట్టాలు తయారు చేసి మళ్ళీ ఎప్పుడు పంపించారు?

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):- మా నాయకుడు కాగితాలు మీకు సమర్పించడం జరిగింది. పబ్లిక్ అకౌంటు కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి రిపోర్టు యివ్వడం జరిగింది. 1990-91లో యిచ్చింది. దానిలో 2 కోట్ల పాస్ పుస్తకాలు ప్రింటు చేయడానికి అవసరమైన కాగితం కొరవడిందని డిపార్టుమెంటు వారు మాకు సాక్ష్యం చెప్పడం జరిగింది. అదేవిధంగా మీ తెలుగుదేశం ప్రభుత్వ ఉద్దేశం, రైతు ఎలాంటి తాకట్టు విధానం లేకుండా పాస్‌బుక్ విధానం ద్వారా డబ్బు తీసుకోవాలని. వ్యాపారస్తులు తీసుకున్నట్లే రైతు కూడా తీసుకోవాలని. ఈ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో పాస్ అయింది. దీనికి ఇంత తికమకపడాల్సినంత అవసరం ఏమిటి? ఎమెండుమెంటు వుంటే బ్యాంకర్సుతో మాట్లాడి, దానికి సెక్రటరీ, రెవెన్యూ; సెక్రటరీ,

ఫైనాన్సు; కమీషనరు, సర్వే, సెటిల్‌మెంటు వాళ్ళు వెళ్ళి అవసరమైతే రిజర్వుబ్యాంకుతో మాట్లాడి చేయాలని నేను చెబుతూవుంటే 3 సంవత్సరాల నుండి దగ్గరపెట్టుకుని ఎన్.టి.ఆర్. గారి బొమ్మ వుందని దానిని పాస్ చేయలేదు. ఇది ఏం విధానం?

శ్రీ కె. రాంరెడ్డి:- యతిరాజారావు గారికి సంగతి తెలుసు. నేను పాతది మాడదలుచుకోలేదు. నేను 1967 నుంచి ఎం.ఎల్.ఏ. గా వున్నాను. ఆ రోజునుంచి రైతును ఆదుకోవాలని, రైతుకు అన్ని విధాలా ఋణాలివ్వాలని ప్రయత్నిస్తున్నాను. వారికి తెలుసు.

శ్రీ ఎన్. యతిరాజారావు:- యతిరాజారావు కాదు, తెలుగుదేశమూ కాదు. ప్రభుత్వ విధానం చబుతున్నాను. నా నిదానం కాదు. రిపోర్టు యిచ్చాక కూడా ఏమిటి?

శ్రీ కె. రాంరెడ్డి:- చాలా ఇంప్రూవ్‌మెంటు చేయడం జరిగింది. ఇప్పుడు కూడా ఎన్.టి.ఆర్. గారు కొన్ని ఎమెండుమెంట్సు తీసుకువచ్చారు. వాటిని డిస్‌ప్యూట్ చేయట్లేదు. I do not want to go back. దీనికి దీనికి రిజర్వుబ్యాంకు వాళ్ళు కొన్ని అబ్జక్షన్సు పెట్టి సజెషన్సు చేశారు. టైటిల్‌డీడ్ లేనిది ఏ మాత్రం ఈక్విటీ మార్ట్‌గేజ్ క్రియేట్ చేయడం వీలుకాదని వాళ్ళు చెప్పారు. టైటిల్ డీడ్ జారీ చేయాలంటే ఎమెండుమెంటు కంపల్సరీ. ఎమెండుమెంటు బిల్లుకూడా నా వద్ద వుంది. కాంగ్రెసు వచ్చిన తరువాత ఆర్డినెన్సు రూపకంగానైనా తీసుకువచ్చి పాస్ బుక్కులు యివ్వాలని దృఢసంకల్పంతో వున్నాం. బ్యాంకు వాళ్ళు క్లియర్‌గా చెప్పారు టైటిల్ డీడ్ లేకుండా ఈక్విటబుల్ మార్టుగేజి క్రియేట్ చేయలేమని. అది చేయకపోతే రైతుకు ఎటువంటి సహాయం లభించదు. అందుకే ఈ టైటిల్‌డీడ్‌ను మనం యిష్యూ చేయాలి కాబట్టి ఈ ఎమెండుమెంటు తీసుకురావడం జరిగింది. రాఘవరెడ్డి గారు చెప్పారు డబ్బు లేనందున కొంత జాప్యం జరిగింది. ఇప్పుడు డబ్బు కొరత లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పారు ఎంతవరకు పాస్‌బుక్సు అవసరం వుంటే అంతవరకు బడ్జెటు పెట్టమని. 1993-94లో డబ్బుకు కొరత లేకుండా తప్పకుండా యాక్షను తీసుకుంటాం. తప్పకుండా పాస్ బుక్కులు యిచ్చి ఆదుకోవాలని ఆ ఉద్దేశంతో వున్నాం.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- 1988లో చట్టానికి సవరణ తీసుకువచ్చారు. అప్పుడున్న తెలుగుదేశం వారు సవరణ తీసుకువచ్చి కేంద్రానికి పంపారు. 1989 ఫిబ్రవరిలో రాష్ట్రపతి ఆమోదించారు. దాని ఆధారంగా తయారుచేసి యిస్తామన్నారు. దానికి అనుగుణంగా 7,314 గ్రామలలో రైతులను గుర్తించారు. పట్టా పుస్తకాలు ప్రింటు చేయడానికి కాగితం కూడా కొన్నారు. మళ్ళీ ఎప్పుడు సవరించారు? అది ఎప్పటిలోగా వస్తుంది?

శ్రీ కె. రామిరెడ్డి:– నేను డిస్‌ప్యూట్ చేయడం లేదు. ప్రెసిడెంటుగారి కన్‌సెంటు వచ్చినపుడు రిజర్వ్‌బ్యాంకు వాళ్ళుఅబ్జక్షను తెలిపారు. కనుకనే ఎమెండుమెంటు అని చెబుతున్నాను. రెండవది, 1978–81 లలో కూడ పాస్‌పుస్తకాలు యివ్వడం జరిగింది. అప్పుడు కంపల్సరీ అనేది లేదు. ఏ రైతు ముందు వస్తే ఆ రైతుకు పాస్‌బుక్ యిచ్చేది. ఇప్పుడు ఎమెండుమెంటు ప్రకారం కంపల్సరీగా రైతు తీసుకోవాల్సిందే. అది లేకుంటే యిప్పుడు రిజిస్ట్రేషను చేయడానికి వీలులేదు. ఇవన్నీ పకడ్బందీగా చేసి అమెండుమెంటు చేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా వస్తున్న ఈ ఇష్యూను ఎంత తొందరగా సెటిల్ చేయాలో అంత తొందరగానూ 5–6 నెలల్లో పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– వెంకటేశ్వరరావు గారికి ఆన్సరు రాలేదు అధ్యక్షా. పట్టాదారు పాస్ బుక్కుల గురించి సమరసింహారెడ్డి గారు మీటింగు పెట్టారు. మేము కొన్ని సజెషన్సు చేశాము. ఆ సజెషన్సు ఢిల్లీకి పంపారో ఏమి చేశారో తెలియదు. మంత్రిగారు ఎమెండుమెంటు చేయాలంటున్నారు. ఎవరి టైటిల్‌కు ఎవరు ఎమెండు చేస్తారు? నా హంబుల్ సజెషన్ ఏమిటంటే, ఈ ఆర్.ఓ.ఆర్. యాక్టు వీరు మొదలు పెట్టారంటున్నారు. చెన్నారెడ్డి గారూ యిచ్చారు. కాని ఎన్.టి.ఆర్ గారు తెచ్చిన ఆర్.ఓ.ఆర్ యాక్టు భారతదేశంలో తెచ్చిన కొత్త చట్టం. ఈ యక్టు రైతులపాలిట మంగళసూత్రం వంటిది. మంత్రిగారు చెప్పేది, యిందులో ఖచ్చితంగా రైతులు యిది తీసుకోవాలని. కాని ఇది ఆల్‌రెడీ వుంది. ఎమెండుమెంటు వల్ల రైతు యిష్టంతో పనిలేకుండా ప్రతి రైతు తీసుకోవాలంటున్నారు. అది యాక్టులోనే వుంది. రైతు భూమి కొనాలన్నా, అమ్మాలన్నా పాస్‌బుక్ విధిగా వుండాలని, లేకపోతే శిక్షకు అర్హుడని వుంది. ఎమెండుమెంటు అనేది సింపుల్‌గా సేల్ డీడ్సు లీగలైజు చేయడానికి ఎమ్మర్వో ఆఫీసు నుంచి రిజిస్ట్రేషను ఆఫీసుకు పోయి డ్యూటీ స్టాంపుడు చేయాలని దానిలో వుంది. దానిని ఎగ్జంప్టు చేయుమని సమరసింహారెడ్డి గారిని రిక్వెస్టు చేశాం. ఆలోచిస్తామన్నారు. ఇలా సజెషనును బట్టి 9.10 ఎమెండు చేస్తే రైతు స్టాంపు డూటీల వల్ల లక్షలాది రూపాయలు బెనెఫిట్ వస్తుంది. ఈ ఈజీగా పాస్‌బుక్ యిచ్చే అవకాశం వుంటుంది. వాళ్ళకు రిజిస్ట్రేషనుకు ఎగ్జంప్షను యివ్వడానికి రిజిస్ట్రేషను యాక్టుచేయడానికి కేంద్రానికి పంపారు. మీ ఉద్దేశం ఏమిటి?

శ్రీ కె. రాంరెడ్డి:– విద్యాసాగరరావు గారు అడ్వకేటు. అధ్యక్షా, 'రికార్డు ఆఫ్ రైట్ టు ద ల్యాండు' అనే దాని మీద రిజర్వుబ్యాంకు వాళ్ళు అబ్జక్షను చేశారు. రికార్డు అనేది ఉండవద్దు. రికార్డు అంటేరికార్డు చేయడం కాదు. టోటల్ రైట్ ఎస్టాబ్లిష్డ్ అని మాకు అనుమానం వుంది కాబట్టి Right to the land not record..... అని చేయాలన్నారు. దానికొరకు మేము ఎమండుమెంటు ప్రపోజ్ చేయాల్సి వచ్చింది. ఆల్‌రెడీ స్టాంపు డ్యూటీ ఎగ్జంప్షను గురించి విద్యాసాగరరావు గారు చెప్పారు. If you create equitable mortgage, then you will get.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– 20 సంవత్సరాలకు ముందేకొన్నా రిజిస్ట్రేషను కాలేదు. మా పట్టాదారు పాస్‌బుక్స్ మారుస్తారా? ఇప్పుడు మధ్య దళారీలు పీక్కు తింటున్నారు. 20 సంవత్సరాలకు పూర్వం కొన్ని మర్చిపోయి వ్యవసాయం చేసుకుంటున్న వాళ్లకు గుర్తు చేసి కమీషనువాడు పైసలు వసూలుచేస్తున్నాడు. దీనిని ఎగ్జంప్టు చేయడానికి మీరు ఎమెండు చేస్తున్నారా? రిజిస్ట్రేషను ఆఫీసుకు పోయి డ్యూటీ స్టాంప్డు కాకుండా రైతును ఆ విధంగా ఆదుకోబోతున్నారా?

Sri K. Ram Reddy:- Exemption was already given. ఎమెండుమెంటు దానికి అభ్యంతరం లేదు.

శ్రీ డి. రాజగోపాల్:– ఇవన్నీ డిస్కస్ చేయడానికి మీటింగు పెట్టండి.

మిస్టర్ స్పీకర్:– వారిచ్చే సజెషన్సు మీరు తీసుకుంటామంటే, ఒక మీటింగు పెడతారా అని వారు అడుగుతున్నారు రాంరెడ్డి గారూ.

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం):– పాస్ బుక్కు దాదాపు 20 సంవత్సరాల నుంచి...అందరం రైతు బిడ్డలమే. అయినా..

మిస్టర్ స్పీకర్:–మినిష్టర్‌గారూ, సజెషన్సుకు ఒక మీటింగు పిలవండి.

శ్రీ జె. రత్నాకరరావు:– మంత్రిగారిని కనీసం వచ్చే సంవత్సరం లోపులో నైనా ఈ పాస్ బుక్కు అందేటట్లు రిలీజు చేయాలని, సన్న, చిన్నకారు రైతులకు స్టాంపుడ్యూటీ ప్రస్తుతం వసూలు చేసే 4 శాతం ఎగ్జంప్షను యివ్వాలనీ, యిస్తే మొత్తం 2–3 కోట్లకన్నా ఎక్కువ కాదని కోరుతున్నాను. 30 సంవత్సరాల నుంచి కొన్నవాళ్లకు ఆర్.ఓ. ఆర్. లెక్కలు అమలుచేస్తున్నారు. పాస్‌బుక్కు కూడా యిస్తున్నారు. మరి వాటి సంగతేమిటో గౌరవ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

Sri K. Ram Reddy:- If necessary I will call a meeting and discuss.

Sri N.T. Rama Rao:- When rights of the property have been clearly dealt by the State Government, why should there be a doub at all. Registration department knew it. ప్రభుత్వమే రైతు యొక్క హక్కులు పరిమితంగా యింత అని పాస్‌బుక్ యిచ్చినప్పుడు మళ్లీ రిజర్వు బ్యాంకు ఎందుకు? Why can't they answer the objection?

Mr. Speaker:- It can be suggested in the meeting in a day or two.

Sri K. Ram Reddy:- I have already told. I will call for a meeting and let us discuss there.

Mr. Speaker:- There will be a meeting.

లాలాపేటలో కల్తీ వంటసారాను పట్టుకొనుట

201-

*8347- సర్వశ్రీ జి. ముకుందరెడ్డి (పెద్దపెల్లి) కె. రామచంద్రరావు (కొల్హాపూర్), జె. రత్నాకరరావు, కె. సాయిరెడ్డి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1993, జనవరి 2వ తేదీన సికిందరాబాదు,లాలాపేటలో 2,124 సీసాల కల్తీ వంట సారాను నగర పోలీసులు పట్టుకొన్న విషయం,ఈ సందర్భంలో శ్రీ పి. శ్రీనివాస్ అను నతనిని అరెస్టు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అతనిపై తీసికొన్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున పంచాయత్‌రాజ్ శాఖా మంత్రి (శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి):- (అ) లేదండీ. అయితే, 13-1-1993న లాలాపేట పోలీసులు నిందితులైన వ్యక్తులను, హైదరాబాదు, హబ్సిగూడా నివాసి శ్రీ వెంకట సుబ్బయ్యగారి కుమారుడు అయిన శ్రీ పి. శ్రీనివాస్ అనే వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. ఇతని వయస్సు 27 సంవత్సరాలు. ఆపరేటరుగా పనిచేస్తున్నాడు. అంతేకాకుండా, పోలీసులు పంచనామా జరిపి 96 క్రేట్ల సోడా సీసాలను కూడా స్వాధీనపరచుకోవడం జరిగింది.

(ఆ) మాదక ద్రవ్యాలు, మానసిక రుగ్మతలు పదార్థాల చట్టంలోని 22వ విభాగంలో కలిపి చదివే 8(సి) విభాగం క్రింద నెం. 5/93 నేరంలో నిందితుణ్ని అరెస్టు చేసి జుడీషియల్ కస్టడీకి పంపడం జరిగింది.

శ్రీ జి. ముకుందరెడ్డి:- అధ్యక్షా, స్వాధీనం చేసుకున్న బాటిల్సు బులెట్ అనే బ్రాండు పేరుతో పట్టుబడ్డ మాట వాస్తవమేనా? మత్తుపదార్థాలు కలిగిన మాట వాస్తవమా? ఈ మధ్య మార్చినెల 3వ తేదీ బుధవారం రోజు 'ఈనాడు' పత్రికలో తిరుపతిలో 5 లక్షల రూపాయల మద్యం పట్టుబడినట్లు వార్త వచ్చింది. ఎక్సైజు శాఖ

అసిస్టెంటు సూపరింటెండెంటు గారు చెప్పినట్లు వచ్చింది. దీని ప్రకారం 5 లక్షల విలువ గల మద్యం సీసాలు రాజస్థాన్‌లో అక్రమంగా అమ్మడానికి ఉద్దేశించినవి లభించాయి. దీని వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమేకాకుండా చాలా నష్టం వస్తున్నది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆదాయానికి గండి పడకుండా చూసే చర్యలు ఏవిధంగా ప్రభుత్వం తీసుకుంటోంది.

20 శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, తిరుపతి విషయం అయితేనాకు తెలియదు కానీ, ఎందుకంటే ఈ ప్రశ్నతో దానికి సంబంధం లేదు. వేరే ప్రత్యేకమయిన ప్రశ్న వేస్తే జవాబు చెబుతాను. ఇక్కడ ఆ ఫ్యాక్టరి పేరేబుల్లెట్ ఫ్యాక్టరీ అని పేరుపెట్టుకున్నారు. ఈ సాఫ్ట్ 'డ్రింక్సు అంటే -అండ్ బ్రెవరీస్ ఏదయితే నేను మనవిచేశానో అది 96 క్రేట్స్ అంటే 2, 124 బాటిల్స్ అవుతుంది. ఇవి బుల్లెట్‌కోలా, బుల్లెట్ సోడా, బుల్లెట్ ఆరంజ్, బుల్లెట్ లెమన్, బుల్లెట్ జింజర్, బుల్లెట్ న్యాబ్ అనే పేరుతో తయారు చేశారు. మాదకద్రవ్యాలకు దీనితో సంబంధం ఉందనే అనుమానంతో పోలీసు డిపార్టుమెంటుకు చెందిన టాస్క్‌ఫోర్స్ వారు రెయిడ్ చేసి బాటిల్స్‌ను కెమికల్ ఎగ్జామినేషన్‌కు పంపారు. వీటి వద్ద దొరికిన ఆపరేటర్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. మిగిలిన వ్యక్తుల గురించి పోలీసులు గాలింపు చేస్తున్నారు. కమికల్ రిపోర్టు వచ్చిన తరువాత మాత్రమే చర్య తీసుకోడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను.

202– నీరా సంఘములు

*8240–శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో నీరాసంఘములను (సంద్రిచెట్ల నుండి తీసిన) ప్రారంభించుటకు ఏదేని ప్రతిపాదనకలదా;

(ఆ) అయినచో, వాటి సంఖ్య ఎంత మరియు వాటిని ప్రారంభింపదలచిన ప్రాంతముల వివరములేవి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు సమాధానంలో లేదన్నారు. మేము వార్తలలో చూశాము. ఈతచెట్లు, తాడిచెట్ల నుండి తీసిన నీరానుగురించి ప్రభుత్వం షాపులు ఓపెన్ చేసినట్లు కార్పొరేషన్ ఛైర్మన్‌గారు, మిగిలినిమంత్రులు పాల్గొన్నట్లు వార్తలలో చూశాము. నీరా సొసైటీ అని దీనిమీద పాయింటు చెప్పి తప్పించుకోవాలని చూస్తున్నట్లు కనిపిస్తుంది. నో అని చెప్పారు గానీ, మంత్రిగారిని అడిగేది ఏమంటే, నీరా

షాపులు ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించిన మాట వాస్తవమేనా? రెండవది ఇప్పుడు తాటిచెట్ల దగ్గర, ఈతచెట్ల దగ్గర పెద్ద మారుతి 1000 కార్లు, స్కూటర్లు ఆగివుంటున్నాయి. ఈ పట్టణాలలో కల్తీ కల్లు, కల్తీ ఐ.ఎఫ్.ఎల్. దొరుకుతుందికాబట్టి కల్లువైపు పోతున్నారు. కాబట్టి దీనిని కుటీర పరిశ్రమగా చేసి రాష్ట్రంలో వున్న గీతకార్మికుల జీవితాలు ఈ పరిశ్రమలో పంచుకునే విధంగా, ఈ పరిశ్రమను కుటీర పరిశ్రమగా గుర్తిస్తారా? ఇందులో కెంపొనెట్స్ ఏమిటి? ఆల్కహాల్ పర్సంటేజ్ ఎంత? మూడవది అధ్యక్షా, గతంలో స్వాతంత్ర్య సమరయోధులు శాసన సభ్యులుగావున్నప్పుడు వారు శాసనసభలోకి వచ్చేముందు ఒక గ్లాసు నీరా త్రాగి వచ్చేవారు. శాసనసభలోనే ఒక కౌంటర్ ఉండేది. దానిని తిరిగి ఓపెన్ చేసే అవకాశం ఉందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, విద్యాసాగరరావుగారు మొదటినుండి ప్రెస్టీజ్‌గా సప్లిమెంటరీ వేసేవారని నాకున్న అభిప్రాయం. కొంత సహవాస దోషం వచ్చినట్లుంది. నేను ఎవరెని గురించి అంటున్నానో ఆయనకు తెలుసు. నాకు తెలుసు. ఎటుప్రక్కనుండి వచ్చిందో ఆయనకు తెలుసు. ఉపోద్ఘాతం, ఉపన్యాసం చెప్పే కొత్త పద్ధతి అలవాటు చేసుకున్నారు. నేను అర్థం చేసుకుంది ఏమిటంటే, నీరా అమ్మడానికి ప్రభుత్వం పర్మిషన్ యిస్తూ దానిని ఇండస్ట్రీగా గుర్తించిందా అన్నదిప్రధానంగా అర్థం చేసుకొన్నది. నేను చెప్పేది ఏమిటంటే, నీరా, సేంధీ మధ్యవున్నడిఫరెన్స్ వారికి Neera before fermentation, Sendhi after fermentation .......... ఫర్మెంటేషన్ కాకమునుపు నీరా అమ్మడానికి ప్రత్యేకంగా ట్యాడీ ట్యాపర్స్ కమ్యూనిటీకి చెందినవారు చూసేవారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గీత పారిశ్రామిక సహకార ఆర్థిక సంక్షేమ సంస్థ అనిఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసిన విషయం మీదృష్టికి తెస్తున్నాను. దీనితోపాటు సహకారఆర్థిక సంక్షేమ సంస్థవారు భాగ్యనగర్‌నీరా ప్రాసెసింగ్‌ఇండస్ట్రియల్ కోపరేటివ్ సొస్ైటీ, ఈ రెండు రిజిస్టర్ అయినవి. ఇవి 6 సెంటర్లను ప్రారంభించాయి. నీరా ఫర్మెంటేషన్ కాకమునుపు వీటిని అమ్మాలని అనుమతించిన మాట వాస్తవం. ఇందులో ఒకటి నాంపల్లిరైల్వే స్టేషన్, రెండవది అసెంబ్లీ, మూడవది సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, నాలుగవది సెక్రటేరియట్, ఐదవది ట్యాంక్‌బండ్, ఆరవది రేస్‌కోర్స్, మలక్‌పేట్. దీనిలో ప్రధాన ఉద్దేశ్యం గీతకార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ సంస్థను ఏర్పాటుచేసి గీత పారిశ్రామిక సహకార ఆర్థిక సంక్షేమ సంస్థ, మరియు భాగ్యనగర్ నీరా ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ కో ఆపరేటివ్ సొసైటీ ఈ రెండూ అనుమతి పొందాయని గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇందులో కాంపొనెంట్స్ ఏమిటి? ఆల్కహాల్ పర్సంటేజ్ ఎంత. దీనికి సంబంధించి సబ్ కమిటీ ఉంది. బహుశా రోశయ్యగారు, మీరు సేవించారనుకుంటాను. ఆల్కహాల్ పర్సంటేజ్ ఎంత?

Sri D.K. Samarasimha Reddy:- After fermentation before fermentation there is no alcohal.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, నీరాలో ఆల్కహాల్ పర్సంటేజ్ ఉండదు. ఈ నీరా తీసే ప్రాంతాలు గ్రామీణ ప్రాంతాలు. గ్రామీణ ప్రాంతాల నుండి తీసిన నీరా సిటీకి వచ్చేవరకు దాని ప్రాముఖ్యత తగ్గుతుంది కాబట్టి, గ్రామీణ ప్రాంతాలలో నీరా తీసేచోట నీరా విక్రయకేంద్రాలు ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మొదటి ట్రియల్‌గా ఈ సెంటర్సులో పెట్టాము. గ్రామీణ వాతావరణంలో ఉన్న పరిస్థితి చినమల్లయ్యగారికి తెలుసు, నాకూ తెలుసు. నీరా అవసరమా, సేంధీ అవసరమా అనే విషయంలోఎక్సయిజ్ శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్న తరువాతనే ప్రభుత్వం దీనిపై నిర్ణయించుతుంది అని మనవిచేస్తున్నాను.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక కార్పొరేషనుచే వడ్డీ రేట్ల పెంపుదల

203-

*8059-సర్వశ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) ఎ. మాధవరెడ్డి (భోన్గిర్) ఎ. సుదర్శన్ (సూర్యపేట):- భారీ పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర ఆర్థిక కార్పొరేషను వడ్డీ రేట్లనుపెంచి, ఋణ నిబంధనలను మార్పు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) పారిశ్రామిక సంస్థల నుండి పెద్ద మొత్తాలలో ఋణాలను తిరిగి రాబట్టవలసి యున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

(శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి):- భారీపరిశ్రమల శాఖ మంత్రి:- (అ) (ఆ) (ఇ) అవునండీ. అమలులో ఉన్న వడ్డీ రేట్లు, నిబంధనలు, నిలిచివున్న బకాయిలను సూచించు వివరణలను సభా సమక్షంలో ఉంచడమైనది;

శాసనసభ్యులు సర్వశ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, ఎ. మాధవరెడ్డి, ఎ. సుదర్శన్ గారూ అడిగిన నెం. 8059
ప్రశ్నకు సమాధానంగా అందజేసే అనుబంధ వివరణ.

అనుబంధం - ఎ

వడ్డీ రేట్లు

| గత సంవత్సరాలు (1981 నుండి 1991 సెప్టెంబరు/అక్టోబరు వరకు) | | మొత్తం రేటు) | | ఇటీవలి సంవత్సరాలు (1991 సెప్టెంబరు/(అక్టోబరు లగాయతు) | | |
|---|---|---|---|---|---|---|
| వివరాలు | | 31-7-90 వరకు | ఎస్.ఎస్.ఐ. విషయంలో 1-8-90 నుండి 8-10-91 వరకు, ఎం.ఎస్.ఐ. యూనిట్ల విషయంలో 2-9-91 వరకు<br>మొదటి అంచె రెండవ అంచె | వివరాలు 9-10-91 | ఎస్.ఎస్.ఎస్.ఐ. 9-10-91 నుండి. 30-4-92 వరకు | 1-5-92 నుండి |
| (1) | (2) | (3) | (4) (5) | | (6) | (7) |

(ఎ) టర్మ్ రుణాలు

(1) అభివృద్ధి చెందిన ప్రాంతం

(ఎ) టర్మ్ రుణాలు

(1) చిన్న తరహా పరిశ్రమలు

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
|---|---|---|---|---|---|---|
| (ఎప్/డబ్ల్యు) చిన్నపరిశ్రమలు (ఎస్.ఎస్.ఐ) | | | | (ఎస్.ఎస్.ఐ) సాంప్రదాయకమైనవి/ సాంప్రదాయేతర కార్యకలాపాలు. | | |
| I. రూ. 25 లక్షల వరకు | 16.50 | 16.50 | 17.50 | రూ. 7,500 వరకు | 11.90 | 11.90 |
| II. రూ. 25 లక్షల పైబడి | 17.00 | 17.00 | 18.00 | 7501 నుండి 15000 వరకు | 13.40 | 14.20 |
| | | | | 15001 నుండి 25000 వరకు | 14.20 | 14.20 |
| III. అభివృద్ధి చెందిన ప్రాంతం మధ్యతరహా పరిశ్రమలు (ఎం.ఎస్. ) | | | | 25001 నుండి 50000 వరకు | 14.70 | 15.70 |
| | 17.00 | 17.00 | 18.00 | 50001 నుండి 200000 వరకు | 15.70 | 17.70 |
| | | | | 200001 నుండి 750000 వరకు | 18.70 | 19.70 |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
|---|---|---|---|---|---|---|
| (2) వెనుకబడిన ప్రాంతాలు (బీ/డబ్ల్యూ) | | | | సాంప్రదాయకమైనవి | | |
| I. ఎస్.ఎస్.ఐ. రూ. 1 లక్ష వరకు | 15.00 | 15.50 | 16.50 | రూ. 7.5 లక్షలకు పైబడి | 20.70 | 19.70 |
| II. రూ. 1 లక్షకు పైబడి | 15.50 | 15.50 | 16.50 | సాంప్రదాయేతరమైనవి రూ. 7.5 లక్షలకు పైబడి | 18.70 | 19.70 |
| (3) మధ్యతరహా పరిశ్రమలు (ఎం.ఎస్.ఐ) | 15.50 | 15.50 | 16.50 | (2) ఎక్విప్‌మెంటు రీఫైనాన్సు పథకం | మామూలు రేటుపై 1 శాతం అదనం | |
| | | | | (3) రవాణా | 20.70 | 20.70 |
| (4) వివిధ పథకాల క్రింద ఎస్.ఎస్.ఐ. ఎం.ఎస్.ఐ. యూనిట్లకు టర్మ్ రుణాలు. | | | | | | |
| I. పునరావాస పథకం | 14.50 | 14.50 | 14.50 | | | |
| II. ఎక్విప్‌మెంటు పథకం | 17.00 | 19.00 | 19.00 | (బి) సింగిల్‌విండో పథకం క్రింద | | |
| | 17.00 | 19.00 | 19.00 | వినిమయ పెట్టుబడి | | |
| III. డి.జి. సెట్సు | | 18.00 | 18.00 | | | |

| | (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
|---|---|---|---|---|---|---|---|
| IV. | ఆధునీకరణ | 14.50 | 17.00 | 18.00 | రూ. 7500 వరకు | 11.90 | 11.90 |
| V. | మహిళ పారిశ్రామిక | | | | | | |
| | ఔత్సాహికుల పథకం | | | | 7501 నుండి 15000 వరకు | 13.40 | 14.20 |
| | | | | | 15000 నుండి 25000 వరకు | 14.20 | 14.20 |
| | | | | | 50001 నుండి 50000 వరకు | 16.20 | 17.20 |
| | (ఎ) ఎనుకబడిన ప్రాంతాలు | | | | 25001 నుండి 50000 వరకు | 16.20 | 17.20 |
| | రూ. 1 లక్ష వరకు | 15.00 | 15.50 | 16.50 | 50001 నుండి 200000వరకు | 17.20 | 17.20 |
| | రూ. 1 లక్షపైబడి | 15.50 | 15.50 | 16.50 | 2 లక్షల పైబడి | 22.70 | 22.70 |
| | (బి) అభివృద్ధి చెందిన ప్రాంతాలు | 15.50 | 15.50 | 16.50 | (సి) మధ్యతరహా పరిశ్రమలు | 3-3-91నుండి | 1-4-92 |
| VI. | నాన్యత నియంత్రణ సదుపాయం | 14.50 | 16.50 | 16.50 | | 31-3-92 వరకు | నుండి |
| VII. | స్వయం ఉపాధి పథకం | | | | ఎ. సాంప్రదాయకమైనది | 20.00 | 20.00 |
| | (నికరరేటు మాత్రమే) | | | | బి. సాంప్రదాయేతరమైనవి | 19.50 | 20.00 |
| | (ఎ) వెనుకబడిన | 12.00 | 12.50 | 13.50 | | | |
| | (బి) అభివృద్ధిపొందిన | 13.00 | 13.50 | 14.50 | | | |

| | (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
|---|---|---|---|---|---|---|---|
| VIII. | సింగిల్‌విండో పథకం (టర్మ్‌రుణాలు) | | | | | | |
| | (ఎ) వెనుకబడిన ప్రాంతం | | | | | | |
| | రూ. 1 లక్ష లోపు | 15·00 | 15·50 | 16·50 | | | |
| | (బి) రూ. 1 లక్షకు పైబడి | 15·50 | 15·50 | 16·50 | | | |
| | (సి) అభివృద్ధి పొందిన ప్రాంతం | 16·50 | 16·50 | 17·00 | | | |
| IX. | ఉమ్మడి రుణాలు (నికరరేటు మాత్రమే) | | | | | | |
| | (ఎ) వెనుకబడిన ప్రాంతం | 9·00 | 10·00 | 11·00 | | | |
| | (బి) అభివృద్ధి పొందిన ప్రాంతం | 11·00 | 12·00 | 13·00 | | | |
| X. | రవాణా రుణాలు: | | | | | | |
| | (ఎ) 2 వాహనాల వరకు | 15·50 | 18·00 | 18·00 | | | |
| | (బి) 2 వాహనాలకు పైబడి | 18·00 | 18·00 | 18·00 | | | |
| (బి) | వెనుకబడిన, అభివృద్ధి చెందిన ప్రాంతాలలోని ఎస్.ఎస్.ఐ. లకు వినిమయ పెట్టుబడి రుణాలు: | | | | | | |
| I. | 2 లక్షల వరకు | 17·00 | 18·00 | 18·00 | | | |
| II. | 2 లక్షల పైబడి | 12·50 | 19·50 | 19·50 | | | |

ఆటోమెటిక్ రిఫైనాన్స్ పథకం (ఎ.ఆర్.ఎస్.) విషయంలో, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు రుణ ఒప్పందం అమలు తేది నుండి ఒక సంవత్సర కాలానికి మొదటి అంచె రేట్లను చార్జి చేయడమయింది. మామూలు రిఫైనాన్సు పథకం (ఎన్.ఆర్.ఎస్.) విషయంలో, అఫ్రియిసల్ మెమొరాండంలో నిర్ణయించిన విధంగా అమలు కాలంలో గాని, రుణ ఒప్పందం అమలు తేది నుండి రెండు సంవత్సరాలలో గాని ఏది తక్కువ కాలమో అప్పటి వరకు అంచె రేట్లను చార్జి చేయడమవుతుంది. మొదటి అంచె రేట్లు వర్తించు కాలం ముగిసిన తర్వాత రెండవ అంచెలోని వడ్డీ రేట్లు వర్తిస్తాయి.

## అనుబంధం - బి
## రుణాలు ఇవ్వడంపై గల నిబంధనావళి

సంస్థయొక్క రణాలు ఇచ్చేందుకు సంబంధించిన సూత్రాలను ప్రోత్సాహకుల విరాళం అదనపు పూచీ వంటి అంశాలను పొందుపరచి స్థూలంగా వ్యక్తపరచడమయింది. వాటి వివరాలను ఈ క్రింద ఇవ్వడమయింది:

| | ఇప్పటి వరకు | |
|---|---|---|
| | చిన్నతరహా పరిశ్రమలు శాతం | మధ్యతరహా పరిశ్రమలు శాతం |
| 1. ప్రోత్సాహకుల విరాళం: (ప్రాజెక్టు వ్యయంలో శాతంగా) | | |
| (ఎ) సాంప్రదాయకమైన/పునరావృత మైన/కార్యకలాపాల తక్కువ ప్రాధాన్యత విధానాలు | 35 | 40 |
| (బి) రవాణా రుణాలు | 35 | - |
| (సి) కార్యకలాపాల ఇతర విధానాలు | 30 | 33 |
| (డి) సాంప్రదాయేతర కార్యకలాపాలలో మొదటి తడవ ప్రోత్సాహక పారిశ్రామిక వేత్తలు ప్రతిపాదించిన ప్రతిపాదనలు | 22.5 | 25 |
| (ఇ) పునరావాస పథకం క్రింద ప్రతిపాదనలు | 25 | 25 |

గమనిక:- బియ్యం మిల్లుల ఐస్‌ప్లాంట్లు విషయానికి సంబంధించి మాత్రమే, రుణ అర్హాతలోని 50 శాతానికి, కోల్డ్ స్టోరేజి, నూనె మిల్లుల విషయానికి సంబంధించి, ప్రాజెక్టు వ్యయంలో 50 శాతానికి ప్రోత్సాహకుల విరాళం తప్పనిసరిగా చెల్లించమని వత్తిడి చేయడమవుతుంది;

| <u>ఇవ్వవలసిన అదనపు పూచీ:</u> (రుణం మొత్తంలో శతం ప్రకారం) | 31–12–92 వరకు | 1–1–93 నుండి |
|---|---|---|
| 1. రవాణా రుణాలు | | |
| (ఎ) షెడ్యూలు కులాలు/ షెడ్యూలు తెగలు | 50 శాతం | 40 శాతం |
| (బి) ఇతరులు | 100 శాతం | 75 శాతం |
| 2. సింగిల్‌విండో పథకం: (వినియోగ పెట్టుబడి రుణాలు) | 100 శాతం | 100 శాతం |
| 3. (ఎ) అద్దెదారు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్, అనుబంధ యూనిట్లు. | 100 శాతం | 100 శాతం |
| (బి) సొంతభూమి, భవనాలలో ఏర్పాటు చేసిన పైనపేర్కొన్న యూనిట్లు. | 100 శాతం | 50 శాతం అదనపు పూచీ, యూనిటు సొంత భవనం |
| 4. అద్దెదారు ప్రాంగణాలలో ఏర్పాటుచేసిన తదితర పరిశ్రమలు: | | |
| (i) రూ. 50,000/– వరకు రుణాల కోసం | పూర్తి రుణం మొత్తానికి అప్పుతీర్చు శక్తి గల అన్య వ్యక్తి హామీ | పూర్తి రుణం మొత్తానికి అప్పుతీర్చు శక్తి గల అన్య వక్తి హామీ |
| (ii) రూ. 50,000 పైబడిన రుణాల కోసం | 75 శాతం | 50 శాతం |
| 5. ఈ క్రింది చోట్ల ఏర్పాటుచేసిన రెస్టారెంట్లు: | | |
| (i) సొంత ప్రాంగణం | వరాస్తుల ఖరీదులో 50 శాతం | వరాస్తుల ఖరీదులో 50 శాతం |
| (ii) అద్దెదారు ప్రాంగణం | 50 శాతం | 50 శాతం |
| 6. బియ్యం మిల్లులు | ఏమిలేవు | 50 శాతం |

## 31-3-1992 తేదీనాటికి గల బకాయిల వివరాలు
## అనుబంధం - సి

(రూపాయలు వేలలో)

| వరుస సంఖ్య | మంజూరు చేసిన స్కేలు | ప్రాజెక్కుల సంఖ్య | అసలు | వడ్డీ | మొత్తం బకాయిలు |
|---|---|---|---|---|---|
| 1. | రూ. 1 లక్షకు లోపు | 10434 | 77572 | 74767 | 152339 |
| 2. | రూ. లక్ష నుండి 2.00 లక్షలవరకు | 4153 | 153454 | 165232 | 318686 |
| 3. | రూ. 2.00 లక్షల నుండి 5.00 లక్షల వరకు | 1215 | 368511 | 102297 | 1[illegible]0808 |
| 4. | రూ. 5.00 లక్షల నుండి 10.00 లక్షల వరకు | 1429 | 1[illegible]208 | 166178 | 331386 |
| 5. | రూ. 10.00 లక్షల నుండి 20.00 లక్షల వరకు | 926 | 252451 | 292951 | 545402 |
| 6. | రూ. 20.00 లక్షల నుండి 30.00 | 560 | 341374 | 486863 | 828237 |
| 7. | రూ. 30 లక్షల పైబడి | 677 | 473842 | 773687 | 1247529 |
| | మొత్తం: | 19394 | 1532412 | 2061975 | 3594387 |

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్సులో ఇంటరెస్ట్ రేట్లు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఉండాలి. అట్లా కాకుండా ఇంటరెస్ట్ రేట్లు పెంచి చిన్న చిన్న ఫ్యాక్టర్లు పట్టుకుంటే తీర్చలేని విధంగా ఉండడం విచారకరం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, ఈ స్టేట్‌మెంటు చూస్తే, 25 లక్షల వరకు ఇదివరకు 16.5 శాతం ఉంటే ఇప్పుడు 17 శాతం చేశారు. 25 లక్షలకు పైన తీసుకుంటే 18 శాతంకు పెంచారు. 1 లక్ష ఎస్.ఎస్.ఐ. క్రింద తీసుకునే వారికి 15 నుండి ఇంకా ఒకటిన్నర శాతం పెంచారు. 25 లక్షల పైన తీసుకున్న వారికి 1 శాతం పెంచి, ఎస్.ఎస్.ఐలో లక్ష లోపల తీసుకున్న వాళ్ళకు ఒకటిన్నర శాతం పెంచడం ఏవిధంగా భావ్యమో ఆలోచించాలి. దేశంలో అన్నింటి ధరలు దిగుతుంటే ఫైనాన్సు కార్పొరేషన్ ఇండస్ట్రియలిస్టులకు గానీ, చిన్న చిన్న కుటీర పరిశ్రమలకు గానీ, అనెంప్లాయిడ్ యూత్‌కు గానీ పనికి వచ్చే ఈ స్కీమ్‌లో ఈ విధంగా పెంచడం న్యాయమా? ఈ విధంగా పెంచినదానిని తగ్గించడానికి ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకుంటుందా? ఇప్పుడు ఉన్న పరిస్థితులలో పెంచాల్సిన అవసరం లేదని నా ఉద్దేశ్యం. 5 లక్షల లోపల తీసుకునే వాళ్ళకు ఇంటరెస్టు రేటు పెంచే ప్రపోజల్ ప్రభుత్వం వద్ద ఏమయినా ఉందా? కన్సిడర్ చేయాలని మినిస్టరుగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి:- అధ్యక్షా, ఈ రేటాఫ్ ఇంటరెస్టు విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వానికి గాని, ఎస్.ఎఫ్.సి.కి గాని సంబంధం లేదు. ఇది కేవలం రేటాఫ్ ఇంటరెస్టు ఫిక్సెడ్ బేస్డ్ ఆన్ ది డైరెక్షన్స్ ఆఫ్ ది ఐ.డి.బి.ఐ. అండ్ ఆర్.బి.ఐ. కాబట్టి దీంట్లో మనం మార్పు చేయడానికి వీలు పడదు.

శ్రీ కె. సాయిరెడ్డి:- స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ మన రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించడానికి, ముఖ్యంగా న్యూ ఎంటర్‌ప్రైజెస్‌ను ప్రోత్సహించడానికి సహాయం చేయడానికి పెట్టబడిన సంస్థ. ఈ మధ్య నాకు తెలిసింది బార్సు పెట్టుకోవడానికి, చికెన్ సెంటర్స్ పెట్టుకోడానికి ఎస్.ఎఫ్.సి. వారు లోన్సు ఇస్తున్నారు. అవి ఇండస్ట్రీసా? మీరు ఒక మంచి కమిటీ దానికి వేశారు. మీరు మంచి సూచనలు తీసుకోవాలి. 5, 10 సంవత్సరాల క్రితం రైస్ మిల్సుకు కూడా ఎక్కువ లోన్స్ ఇచ్చారు. రైస్ మిల్స్ ఇండస్ట్రీస్ కాదని నా అభిప్రాయం మా జిల్లాల్లో కొంతమందికి రూ.15 లక్షలు, రు.20 లక్షలు ఇచ్చి, 10 సంవత్సరాలు అయింది. మిల్లులు నడవడం లేదు. ఒక్క పైసా కూడా వసూలు కాలేదు. కోర్టు ప్రొసీడింగ్సులో ఉన్నాయి. మన స్టాండింగు కౌన్సిల్ సరిగా పనిచేయడం లేదు. ఆ డబ్బు వ వసూలు చేయలేదు. ఎవరైనా ఒక చిన్న పరిశ్రమో, క్యాష్‌స్టారో పెట్టుకుందామంటే, వారికి ఇవ్వరు 15, 20 లక్షల రూ. లు వసూలు చేయడం వదిలి పెట్టండి, నేను ఒక ఉదాహరణ చెబుతాను. వరంగల్లు జిల్లాలో ఒక హరిజన బాలుడు క్యాష్‌స్టార్ కోసమై తీసుకున్న మూడు లక్షల రూపాయల్లో రెండు లక్షలు పేమెంటు చేసేశాడు. ఒక ఇన్‌స్టాల్‌మెంటు లేట్ అయిందని, ఎటాచ్‌మెంట్సు చేశారు. నేను కోరేదేమిటంటే, 10 లక్షలు; 15 లక్షలు పైన ఉన్న వారిని, 5 యియర్సు, 10 యియర్సు పైన అయినా

కూడా ఖచ్చితమైన చర్యలు తీసుకుని అప్పు మొత్తాలను వసూలు చేయాలి. నిరుద్యోగ యువకులు మన జిల్లాలో ఇబ్బంది పడుతున్నారు. వారికి అప్పులు ఇచ్చి సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి:– అధ్యక్షా, సాయి రెడ్డి గారు చెప్పిన దాంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. మన ఎ.పి.ఎస్.ఎఫ్.సి. దేశంలోనే అగ్ర స్థానంలో ఉన్న విషయం కూడా ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. అయితే, ఈ లోన్సు వసూలు చేయడంలో పకడ్బందీగా, ఖచ్చితంగా వసూలు చేయకపోతే అనతికాలంలోనే ఎస్.ఎఫ్.సి. మూత పడే పరిస్థితికి వస్తుంది. కాబట్టి ఆ రకంగా గట్టి చర్యలు తీసుకోవడానికి మేము కృతనిశ్చయంతో ఉన్నామని, వారు చెప్పిన సూచనలన్నీ కూడా పాటిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:– అధ్యక్షా, ఎ.పి.ఎస్.ఎస్.ఐ. యూనిట్స్ విషయంలో నేను చెప్పేది మంత్రిగారిని ఆలోచించమని కోరుతున్నాను. రు. 25 లక్షల పైనా ఇంకా కోట్ల రూపాయలు తీసుకునే వారికి, పెద్ద యూనిట్లకు వన్ పర్సెంటు పెంచి, టిలో 5 లాక్స్ టిలో 1 లాక్ తీసుకునే వారికి 1.5 పర్సెంట్ పెంచారు. ఈ వషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్రప్రభుత్వం తీసుకుపోయి, చిన్నవారికి ఇంటరెస్టు రేటు పెంచడం అన్యాయమని చెప్పి, సరియైన చర్యలు తీసుకుంటారా అని మనవి చేస్తున్నాను. ఇంకా ఎస్. ఎస్. ఐ. యూనిట్లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అన్ – ఎంప్లాయిడ్ యూత్ చాలా మంది ఉన్నారు. కేవలం లబ్ధిదారులను ఎంపిక చేసి ఇచ్చేదానికి ఎస్.ఎస్.ఐ. ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి:– మేము ప్రయత్నం చేస్తాము.

(శ్రీ టి. పురుషోత్తమరావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

**చిన్నతరహా యూనిట్ల నుండి పర్నిచరు కొనుగోలు**

204 –

*7078 – శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) చిన్నతరహా పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వ కార్యాలయాలకు ఫర్నీచరును ప్రభుత్వం ఆమోదించిన చిన్నతరహా పారిశ్రామిక యూనిట్ల నుండి కొనుగోలు చేయవలెనని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) వారిచే సరఫరా చేయబడిన సామాగ్రి నాసిరకంగానున్న విషయం. రెండు సంవత్సరములలోగానే వాటిని మార్చవలసి వస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఎప్పుడైనా మన్నికైన సామాగ్రిని కొనుగోలు చేయవలసి వచ్చినపుడల్లా ఆ షరతును ప్రభుత్వము సడలించునా?

గనులు, చిన్నతరహా పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ సిహెచ్. వెంకటహరిరామ జోగయ్య):- (అ) అవునండీ.

(ఆ) లేదండీ.
(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

PURCHASE OF BUFFALOES BY I.T.D.A. KOTA RAMACHANDRA PURAM

205 -

*5775-Q.-Sarvasri P. Bal Raju (Chintapalli), D.S. Redya Naik(Dornakal):-Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) Whether it is a fact that the I.T.D.A. of Kota Ramachandrapuram in West Godavari District has purchased milch buffaloes spending lakhs of rupees in the name of benami beneficiaries; and

(b) if so, the action taken by the Government thereon?

Minister for Tribal Welfare (Sri K. Bheem Rao:- (a) Yes, Sir. Details are furnished in the annexure.

(b) (i) The then Project Officer, Integrated Tribal Development Agency Sri V. Ashirvadam was Placed under suspension vide G.O.Ms.No. 800, Revenue (Ser. I) Department, dated 29-7-1992 and he is still under suspension.

(ii) Joint Collector, West Godavari was appointed as Enquiry Officer by Government vide G.O.Rt.No. 651, Social Welfare (A2) Department, dated 4-8-1992 and the enquiry report is to be submitted by him.

## ANNEXURE

The Collector, West Godavari District has reported that according to the progress report of the the year 1990-91, 1200 Murrah Calves were supplied at a cost of Rs. 21.84 lakhs. Out of this 1200 calves, 600 calves were reported to be supplied in Jeelugumilli Mandal and 300 calves each in polavaram and Buttaigudem Mandals. The Collector ordered for a detailed verification by Joint Director (A.H.) Eluru, West Godavari District. The detailed verification revealed the following irregularities (Mandal Wise).

(1) **Buttaigudem Mandal:-** Only 245 calves were actually supplied against 308 mentioned in the records. Of this, 60 died as on date of verification. Of the 245 supplied 114 are graded Murrah breed and not pure Murrah breed. Besides 18 calves are non-descriptve breed.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, యిది ఎలక్ట్రిసిటి బోర్డుకు సంబంధించిన విషయం ఈ బోర్డు అవలంబిస్తున్న విధానాలనుబట్టి చేస్తే ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీస్ అన్నీ కూడా మూత పడే అవకాశం ఏర్పడిందనిపిస్తుంది. ఎలక్ట్రిసిటీ మంత్రిగారు ఈ విషయం గమనించాలని కోరుతున్నాను. గతంలో ఈ ఇండస్ట్రీస్‌కు సరఫరా చేసే పవర్ కన్‌సప్షన్ కొరకు ఒక నెలరోజులో లేక ఒక మోతాదులో డిపాజిట్ ఇండస్ట్రీస్‌నుండి తీసుకుని పవర్ సప్లయ్ చేసేవారు. కానీ ఈ మధ్య ఎలక్ట్రిసిటీ బోర్డు ఒక ఆర్డరు వేశారు. దాన్ని బట్టి చూస్తే, యిప్పుడు మూడు నెలలకు అవసరమైన కరెంటును అయ్యే అమౌంటును ఇండస్ట్రీస్‌వారు ఎలక్ట్రిసిటీ బోర్డుకు డిపాజిట్ చేయాలనే నిర్ణయం చేశారు. అయితే ఈ పవర్‌తో నడిచే ఇండస్ట్రీస్ మన రాష్ట్రంలో చాలావున్నాయి. అవి కూడా నెలకు. 2, 3 కోట్ల రూపాయల ఎలక్ట్రిసిటీ ఉపయోగించే ఇండస్ట్రీస్. అంటే ఎలక్ట్రిసిటీ బోర్డుకు 3 నెలల పవర్ కన్‌జమ్‌క్షన్ వీరు డిపాజిట్ చేయడం అంటే దాదాపు 10, 12 కోట్ల రూపాయలు డిపాజిట్ చేయవలసి వస్తుంది. వాళ్ల మొత్తం యూనిట్ కాస్ట్ 10 కోట్లు. ఎలక్ట్రిసిటీ బోర్డుకు డిపాజిట్ చేయవలసింది, 10, 12 కోట్ల రుపాయలు అంటే యిక ఏవిధంగా ఈ పరిశ్రమలు నడుపుతారు. కనుక ఈ విషయాన్ని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటు వారు గమనించి, తగు విధమైన మోతాదులో వారు డిపాజిట్ చెల్లించే విధంగా చర్యలు తీసుకుని ఇండస్ట్రీస్‌కు పవర్ సప్లయ్ చేయడానికి ప్రయత్నిస్తారని, మంత్రిగారు ఈ విషయంలో స్పందించి తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. అధ్యక్షా, మనం కోట్లాదిరూపాయలు కోల్పోతున్నాము. మమ్ములందరిని పిలిచి ఇండస్ట్రియలిస్టులను పిలిచి ఒక మీటింగు పెట్టమనండి. ముఖ్యంగా మీరు ఆలోచించండి ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీస్ ఫెయిల్ అయిపోతే మన రాష్ట్రానికి నష్టం వస్తుంది.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా ఆలోచిస్తాను.

شری محمد امان اللہ خان :- آپ کے ذریعہ سیکنڈری ایجوکیشن منسٹر مسٹر پی وی رنگا راؤ صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ آجکل ایس ایس سی کے امتحانات ہو رہے ہیں حیدرآباد اور سکندرآباد میں ۵ لاکھ لڑکے اور لڑکیاں امتحان دے رہے ہیں۔ خانگی اور گورنمنٹ اسکولس میں امتحانات ہو رہے ہیں۔ گورنمنٹ اسکولس کے اندر لڑکے اور لڑکیوں کو بیٹھ کر امتحان دینے کیلئے کوئی کرسی نہیں ہے کوئی ٹیبل نہیں ہے۔ پھر کس طریقہ سے یہ لڑکے اور

لڑکیاں امتحان دے سکتے ہیں۔ ان طلباء اور طالبات کو زمین پر بیٹھ کر امتحان لکھنا پڑ رہا ہے۔ لڑکیوں کے پاس پیاڈ بھی نہیں ہے۔ آپ دوبارہ امتحان لینے کے تعلق سے غور کرینگے کیا؟ کیونکہ لڑکوں لڑکوں اور لڑکیوں کو زمین پر بیٹھ کر امتحان لکھنا پڑ رہا ہے۔ اسپیشل اسکواڈ حیدرآباد اور سکندرآباد کے اسکولس جاکر چیک کرتا ہے۔ لیکن حیدرآباد کی ڈی ای او مخصوص طور پر پرانا شہر میں مغل پورہ کے اندر بچوں اور بچیوں کے اسکولس میں دن تمام بیٹھ کر چیک کر رہی ہے۔ لڑکیوں کو بلاوز میں ہاتھ ڈالکر دیکھ رہی ہے۔ بچیاں کنفیوز ہو رہی ہیں۔ ڈی ای او سکندرآباد اور حیدرآباد کیلئے ہوتی ہے لیکن یہ ڈی ای او صرف پرانا شہر مغل پورہ میں دن تمام بیٹھ رہی ہے۔ اسپیکر صاحب آپ ان کو اجازت دیں تو منسٹر صاحب جواب دینے کے عادی ہیں وہ جواب دینگے۔

شری پی وی رنگاراؤ:۔ امان اللہ خان صاحب آپ نے جو مسائل ہمارے سامنے رکھے ہیں میں آپ کو جواب دینے کیلئے تیار ہوں۔ آپ جو کہہ رہے ہیں کہ طلباء زمین پر بیٹھ کر امتحان لکھ رہے ہیں۔ ہمارے سے جو کچھ ہو سکتا ہے وہ کر رہے ہیں۔ آئندہ سال فرنیچر وغیرہ کا کوئی مسئلہ نہیں رہیگا۔ آئندہ لڑکے اور لڑکیاں زمین پر بیٹھ کر امتحان نہیں دینگے۔ دوسری بات یہ ہے کہ مغلپورہ بچے اور بچیوں کے اسکولس کو ڈی ای او جا رہی ہے انکو نہیں جانے کیلئے کہہ رہے ہیں۔ کیا چیٹنگ ہونے کیلئے کھلی چھوٹ دینا چاہیئے۔

شری محمد امان اللہ خان:۔ دونوں شہروں کے اسکولس کو جاکر چیک کرنا چاہیئے کیونکہ ڈی ای او دونوں شہروں کیلئے ہوتا ہے۔ لیکن یہ صرف پرانا شہر مغلپورہ کے اسکولس میں بیٹھ کر بچیوں کے بلاوز میں ہاتھ ڈال رہی ہے۔

شری پی وی رنگاراؤ:۔ ہماری ڈی ای او ایک عورت ہے۔

Dr. P.V. Ranga Rao:- I would like to bring to your notice one important point. Every time, in the name of Zero Hour, Hon. Members are raising some points and we are not being given any opportunity to explain. Your say that we mut make a note of it and that is all. The moment we keep quiet, that problem is highlighten by the press and the Government is asked to be silent. My submission is, wherever it is possible, we must be given an opportunity to explain our point of view.

ఛైర్మన్:- జీరో అవర్‌లో మంత్రిగారి దృష్టికి తీసుకురమ్మని దాని అర్థం. దాని అటెన్షన్ దాని చర్చను......

శ్రీ కె. సాయిరెడ్డి:- అధ్యక్షా, నిన్న క్లియర్‌గా అడిగాను యూనిఫాం లేకుండా వస్తే 10వ తరగతి పిల్లలను పరీక్ష రాయనీయకుండా అంటే మళ్ళీ పరిక్ష నిర్వహిస్తారా? లేదా? అని అడిగితే, ఇంకా ఏమి అడుగుతాము?

ఛైర్మన్:- విద్యాసాగరరావుగారు స్పీకర్ మీద పాయింట్ ఆఫ్ ఆర్డరు రైజ్ చేయవచ్చా? మీరు మాట్లాడే దాని మీద పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేయవచ్చా? ఆ విధంగా అంటే మీరు అన్నట్లు.

(ఇంటరప్షన్)

మీరు కూర్చోండి నేను చెబుతాను. మీ సందేహాన్ని నివృత్తిచేస్తాను కూర్చోండి. ప్లీజ్

Take your seat. Once I asked you to take your seat. దయ చేసి కూర్చోండి మీరు ఏది అయితే అడుగుతున్నారో, నేను చెబుతాను. రంగారావుగారు అన్న మాట ఏమిటంటే మీరు ప్రతిసారి జీరో అవర్‌లో మెన్షన్ చేసి నోటుచేసుకోమని అంటే నోటు చేసుకొని తరువాత మేము చెప్పకపోతే—నేను అన్నాను ప్రతిసారి మీరు పూర్తిగా వినండి పూర్తి చేయకపోతే ఎట్లా మీరు కూర్చొండి ఎవరు అన్నా దాని మీద. "We are asked to keep quiet". అన్న పదం మీదనే మంత్రిగారి దృష్టికి తీసుకురావడానికి సభ దృష్టికి తీసుకువచ్చిన తరువాత మీ అటెన్షన్‌కు వచ్చిన తరువాత ఏమి జరిగింది ఏమి చేసినారు సాధ్యాసాధ్యాలు రేయిజ్ చేసింది సభ్యునికి తెలియవలసిన అవసరం ఉన్నది అన్నాను.

شری محمد امان اللہ خان :۔ منسٹر صاحب یہ کہہ رہے ہیں کہ ڈی ای او لیڈی ہے ۔ وہ لڑکیوں کے بلاوز میں ہاتھ ڈالکر چیک کر رہی ہے ۔ اسمیں سب ہی مذہب کے لڑکیوں کے ساتھ ہو رہا ہے اور منسٹر صاحب اسکو تسلیم بھی کر رہے ہیں ۔ بچیوں کے ساتھ زیادتی ہو رہی ہے ۔

డా. పి.వి. రంగారావు:– అధ్యక్షా, నేను మీ దృష్టికి తెచ్చేది ఏమిటంటే ఇంతకు ముందు ఒక ఎం.ఐ.ఎం. సభ్యుడు విద్యాశాఖా మంత్రిగారు ఓల్డు సిటీకి రావడంలేదు. రోడ్లు బాగాలేక రావడంలేదు అన్నారు. అప్పుడు అధ్యక్షుల వారు ఏమి చేశారు అంటే నోట్ చేసుకోమన్నరు. నేను నోట్ చేసుకొన్నాను. మరుసటి రోజు పేపర్లో ఏమి వచ్చింది అంటే విద్యాశాఖా మంత్రిగారు రోడ్లుబాగాలేవని ఓల్డు సిటీకి రావడం లేదు అన్నారు. అసలు మూసినది దాటి కనీసం 200 సార్లు మీటింగుకు వెళ్లింది నేను ఒక్కడినే. ఇలా జీరో అవర్లో వాళ్లు ఇష్టం వచ్చినట్లు, రెయిజ్ చేయవచ్చు మేము సైలెంటుగా ఉంటే రేపు ప్రొద్దున పేపర్లో వాళ్లు చెప్పింది వస్తుంది తప్ప మా నిశ్శబ్దం క్రింద శబ్దాల క్రిందనో పేపర్లో రాదు. నిన్న రాజేశ్వరరావుగారు రెయిజ్ చేశారు స్కూల్లో గరల్సు ప్లాస్టిక్ యూనిఫారం లేకుండా పోతే పరీక్ష రాయడానికి వీలులేదని వారు మా దృష్టికి తీసుకొచ్చినారు. ఇవాళ ఎంక్వైరీ చేస్తే అటువంటి ఇన్సిడెంటు లేదని, కనుక జీరో అవరలో రయిజ్ చేసే హక్కు వారికి ఎంత ఉన్నదో అది తప్పు అని చెప్పే హక్కు కూడా మాకు వుంది మా హక్కులను రక్షించాల్సిన బాధ్యత మీ మీద ఉంది.

مسٹر چیرمن :۔ منسٹر صاحب آپ نوٹ کر لیئے ہیں کیا؟

شری محمد امان اللہ خان :۔ منسٹر صاحب کہہ رہے ہیں کہ ڈی ای او بھی ایک لیڈی ہے ۔ اگر وہ لیڈی ہے تو جو چاہے کر سکتی ہے کیا؟

శ్రీ కె. సాయిరెడ్డి:– అధ్యక్షా, నేను కరీంనగర్ జిల్లాలో హుజూరాబాదు నియోజకవర్గ శాసన సభ్యుడ్ని. నా నియోజకవర్గంలో వంగర అన్ని గ్రామం ఉంది. నేను సభలో లేనివారి పేరు తీయను. కాంట్రవర్సీకి రాను. సభలో ఉన్న వారి పేరే తీస్తాను. డాక్టరు రంగారావుగారు, విద్యాశాఖ మంత్రి నా నియోజకవర్గానికి చెందిన వంగర

గ్రామానికి చెందినవారు. అక్కడ బాలికల గురుకుల పాఠశాల పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం అక్కడ పాత పి.ఎస్.సి బిల్డింగ్ ఐడిల్‌గా ఉందని దాంట్లో పెట్టినారు. వారు యీ మధ్యన ఎంతో సహృదయముతో 27 ఎకరాల స్వంత భూమిని పాఠశాల కొరకు
0.20 ధారాదత్తం చేసినట్లు ప్రకటించారు. ఇవాళ పేపరులో వారి కుటుంబానికి సంబంధించిన భూముల విషయములో కరీంనగర్‌లోని ల్యాండు రిఫార్మ్స్ ట్రిబ్యునల్ ఒక జడ్జిమెంటు యిచ్చింది. గౌరవనీయులు సమరసింహారెడ్డిగారు అది ఖాజీ జ్యుడిషియల్ అన్నారు. ఖాజీ జ్యుడిషియల్ కాదు - తీర్పు వచ్చిన తరువాత - సుప్రీం కోర్టు ఒక డైరెక్షను యిచ్చి కేసును రిమాండు చేసి కరీంనగరములో వున్న లోయర్ కోర్టు ద్వారా చేయమంటే మళ్ళీ ఆ ట్రిబ్యునల్ ఫైండింగ్ యిచ్చిన తరువాత అయిపోయింది. నేను కోరేది - రంగారావుగారు యిస్తున్న భూమి సరప్లస్ భూముల నుండి వస్తుందా లేకపోతే వారికి కేటాయించిన హోల్డింగ్ నుండి వస్తుందా? దేని నుండి యిస్తున్నారు?

డాక్టరు పి.వి. రంగారావు:- అధ్యక్షా, 27.1/2 ఎకరాల భూమిని నా హోల్డింగ్‌లో నుండి యిచ్చాను గనుక ఆ తీర్పు వర్తించదు. ఏదైనా, నాకు నా భూమి అవసరం లేదని అనుకున్నాను నేను యిచ్చాను. ఈ తీర్పు వర్తించదు.

శ్రీ కె. సాయిరెడ్డి:-(ఉందా లేదా) ఏ సర్వే నెంబరు?

డాక్టరు పి.వి. రంగారావు:- నా హోల్డింగ్‌లో నుండి యిచ్చాను అని చెప్పాను. గౌరవ సభ్యులు సాయిరెడ్డి గారు అందులో వుందో లేదో తెలియదు అని ధర్మ సందేహాన్ని వెలిబుచ్చారు, అట్లా వెలిబుచ్చినందుకు అభినందిస్తున్నాను. వారికి ఏ ధర్మ సందేహం అక్కర లేదు. 27.1/2 ఎకరాల భూమిని నా హోల్డింగు నుండి దానం చేయడం జరిగింది. నా నివాస గ్రామంలో రెసిడెన్షియల్ స్కూల్ సాంక్షను చేశాను. ముఖ్యమంత్రి గారి అనుమతితో అక్కడ ఆ రెసిడెన్షియల్ స్కూల్ నిమిత్తం నా భూమిలో నుండి 27.1/2 ఎకరాలు దానం చేశాను. నాహోల్డింగు నుండి దానం చేశాను. దానికి దీనికి పెద్దగా వర్తించదు.

డాక్టరు టి. రాజేశ్వరరావు(వర్ధన్నపేట):- గౌరవనీయ విద్యాశాఖ మంత్రిగారు, నేను, నిన్న మెన్షన్ చేసిన దానికి యివాళ వివరణ యిచ్చారు. ధన్యవాదాలు. కీ.శే. మాడపాటి హన్మంత రావ్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులను పరీక్ష వ్రాయడానికి స్టాన్లీ స్కూల్‌లో వేశారు. స్టాన్లీ స్కూల్ విద్యార్థుల యూనిఫార్మ్‌లో వేరు రాలేదని ఎగ్జామినేషన్‌లో కూర్చోనివ్వకపోతే, దానికి రిటాలియేషన్‌గా మాడపాటి హన్మంతరావు మెమోరియల్ స్కూల్‌వారు స్టాన్లీ విద్యార్థులను రానివ్వమన్నారు, అంటే యి రెండు స్కూల్ మేనేజ్‌మెంట్స్ ఒకరి మీద ఒకరికి కక్షతో విద్యార్థులను బలి చేస్తున్నారు. నిన్న పేరెంట్స్ వచ్చారు, ఇవాళ కూడ వస్తారు, వారిని విద్యాశాఖ మంత్రిగారి వద్దకు తీసుకుపోతాను. దీని మీద విచారణ చేయాలని మనవి చేస్తున్నాను.

డాక్టరు పి.వి. రంగారావు:- అధ్యక్షా, నా వద్ద పూర్తి వివరాలు వున్నవి. వారికి అందిస్తాను, నాకు అభ్యంతరం లేదు. కాని యూనిఫార్మ్ లేనంత మాత్రాన విద్యార్థులను పరీక్షలలో కూర్చోనివ్వడం లేదని నిరాధారమైనటువంటి ఆరోపణలు చేయడం రాజేశ్వర రావు గారు లాంటి మంచి వారికి న్యాయముకాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- నిరాధారమని మంత్రిగారు ఎట్లా చెబుతున్నారు? డా।। పి.వి. రంగారావు నావద్ద రిపోర్టు వుంది. బాధ్యతతో చెబుతున్నాను. కమీషనర్ యిచ్చారు. రిపోర్టు - కావాలంటే వారికి అందజేస్తాను. ఇంకా ఏమైనా వివరాలు కావాలంటే కూడ చెబుతాను.

శ్రీ జి. చిన్నారెడ్డి(వనపర్తి):- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే విషయము ఏ మంత్రిగారికి వస్తుందో తెలియదు. కాని సభా సాంప్రదాయాన్ని, సభా గౌరవాన్ని, సభా మర్యాదను కాపాడాలనే దృష్టితో మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. విన్న తరువాత తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ప్రజాస్వామ్యములో ఎన్నికలు ప్రధాన ఘట్టం. ఎన్నికల్లో పోటీచేసిన పార్టీలలో ప్రజల నుండి ఏ పార్టీకి అయితే ఎక్కువ మద్దతు లభించి అత్యధిక సీట్లు వస్తాయో అది అధికార పార్టీ అనబడుతుంది, అదే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ఎక్కువ సీట్లు లభించిన రెండవ పార్టీ ప్రధాన ప్రతి పక్షముగా వ్యవహరిస్తుంది. ఆ పక్షము యొక్క నాయకుడిని ప్రతిపక్ష నాయకులు అనే హోదా యిచ్చి దానితో పాటు కేబినెట్ మినిస్టరు హోదా కల్పించడం చాలా కాలముగా వస్తున్న విషయముగా మనం చూస్తున్నాము. అధికారములో వుండే కేబినెట్ మంత్రికి ఎన్ని సౌకర్యాలు అయితే కల్పిస్తున్నారో, అన్ని సౌకర్యాలు ఆ ప్రతిపక్ష నాయకుడికి కల్పిస్తున్నారు. అయితే యీ పరిస్థితులలో, ఎవరైనా కేబినెట్ మంత్రి శాసన సభ సమావేశాలు జరుగుతున్నప్పుడు అత్యవసర పరిస్థితులలో ఏదైనా అవసరం వచ్చి సభ నుండి గైరాజరు కాదలచుకుంటే తమరి పర్మిషను తీసుకొని పోతున్నారు. కొన్ని సార్లు మరీ అత్యవసర పరిస్థితులలో తమరి పర్మిషను తీసుకోకుండానే వెడుతున్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు(పుత్తూరు):- ఇప్పుడు మీ ముఖ్యమంత్రిగారు లేరు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, జీరో అవర్‌లో వారు తప్ప ఎవరు మాట్లాడకూడదా? ఇది ఎక్కడి సాంప్రదాయం? ఏమి పద్ధతి? ఆయన రేజ్ చేసిన తరువాత, మీరు అనుమతి యిస్తే, ప్రభుత్వం నుండి ఏమి చెబుతారో అనే ఓపిక వారికి వుండాలి...

శ్రీ కె. విద్యాధర రావు:- సాంప్రదాయం అనేది రెండు వైపుల వుండాలి, నిన్న జనార్ధన రెడ్డిగారు చెప్పినప్పుడు ఏమి సమాధానం చెప్పారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, నేను ఎవరి పేరు తీసుకోలేదు. సభా సాంప్రదాయం యీ విధంగా వుంటుందని చెబుతున్నాను. దానికి వారు గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నారు.

(ఇంటరప్షన్స్)

Chairman:- Now, Zero Hour is over.

శ్రీ జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, ***

శ్రీ కె. విద్యాధరరావు:- ***

(ఇంటరప్షన్స్)

Chairman:- Zero Hour is over. I am not allowing. I am expunging that.

(Interruptions)

Now that matter is over. Please take your seat. Nothing will go on record as to what has happenppended now.

శ్రీ కె. రోషయ్య:- అధ్యక్షా, ఇప్పుడు గౌరవనీయులైన మిత్రులు, *** అన్నట్లు వినబడింది...

Chairman:- Nothing will go on record.

శ్రీ కె. రోషయ్య:- ఆ రెండు తీసివేయండి, మాకు అభ్యంతరం లేదు.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, తమ ద్వారా పిటీషను కమిటీకి ఒక పిటీషనును పంపిస్తున్నాను.

ఇది ప్రధానంగా కరీంనగర్ జిల్లాలోని కోరుట్ల పట్టణం, పెద్దపల్లి పట్టణం, కరీంనగరం పట్టణం యిలాంటి మునిసిపల్ పట్టణాలలో త్రాగడానికి నీరు కష్టంగా వుంది. ఎందుకంటే ఒకటిన్నర నిలువు లోతు గొయ్యి త్రవ్వుకొని వాటరు పట్టుకోవలసివస్తుంది. ఇలాంటి పరిస్థితులలో, 12 రూపాయలు వున్న పన్నును 30 రూపాయలకు పెంచారు. వారందరు పిటీషను పంపించారు. తెలుగు దేశము కార్యకర్తలు, కమ్యూనిస్టు పార్టీ కార్య

*** Expunged as ordered by the Chair.

కర్నూలు దర్నాలు చేశారు. ఈ పిటిషనును పిటిషను కమిటీకి పంపించి యీ రాష్ట్రములోని మున్సిపల్ పట్టణాలలో పెంచిన పన్నును తగ్గించే విధంగా చూడాలని కోరుతూ దీనిని తమకు పంపిస్తున్నాను.

(పిటిషనును అధ్యక్షుల వారికి అందజేశారు.)

శ్రీమతి ఇ. సీతారమమ్మ(కూచినపూడి):- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో 3,4, 10.30 మాసాల నుంచి అతిసార వ్యాధి అధికంగా ఉంది. మంత్రిగారు ఇదివరకు స్టేట్‌మెంటు ఉ. ఇచ్చారని చెబుతున్నారు. కాని ఇప్పుడు ఈ వ్యాధి ప్రబలమైంది. అక్కడ మందులు కూడా లేవు. అధ్యక్షా, నేను నా నియోజక వర్గం విషయం చెబుతున్నాను. నిజాంపట్నం, నగరం, భట్టిప్రోలు మండలాలలోని కొన్ని గ్రామాలలో 7,8 మంది చనిపోయారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళితే అక్కడ మందులు లేవు. గవర్నమెంటు మందులు సప్లయి చేస్తున్నదా అని మేము అడిగితే లేదని చెబుతున్నారు. మాకే ఏమీ లేవు మీకు ఏమి ఇస్తామని మండల కేంద్రాలలో చెబుతున్నారు. మందులు అన్నీ ఇచ్చామని శ్రీ రోశయ్యగారు చెబుతున్నారు. నా నియోజక వర్గంలో 7,8 మంది చనిపోయారు ఇప్పటికి. ప్రభుత్వం మందులు సప్లయి చేయడంలో జాప్యం చేసింది కనుక చనిపోయినవారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ పిటిషనును తమకు పంపిస్తున్నాను.

(అధ్యక్షులకు పిటిషను అందజేశారు.)

శ్రీ కె. ఎర్రంనాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, ఇది స్పెషల్ మెన్షనుగా మీ పర్మిషను తీసుకున్నాను. ఇది గౌరవనీయులు శ్రీ పి.వి. రంగారావుగారికి సంబంధించిన పిటిషను. ఇది చాలా ముఖ్యమైన పిటిషను. ఇది ఒరిస్సా రాష్ట్రానికి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి లింగ్విస్టిక్ మైనారిటీస్‌కు సంబంధించింది. రెండు రాష్ట్రాల విద్యాశాఖమాత్యులు 21-6-1986వ తేదీన విశాఖపట్టణంలో సమావేశమై కొన్ని నిర్ణయాలు చేసారు. ఆ నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూటికి నూరు శాతం అమలు చేసింది. కాని ఒరిస్సా ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయనందున అక్కడ మన తాలూకు తెలుగు లింగ్విస్టిక్ మైనారిటీస్ చాలా సఫర్ అవుతున్నారు. వారికి కావలసిన టెస్టు బుక్సు ప్రింటు కావడం లేదు. ఎడ్యుకేషనల్ ఆఫీసర్లుగా తెలుగు వారిని వేయనీయడం లేదు. యు.జి.సి. రికగ్నయిజు చేసినటువంటి - ఆంధ్రా యూనివర్శిటీ ఇచ్చిన సర్టిఫికేట్లును వారు యాక్సెప్టు చేయడం లేదు. మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఒరియా మైనారిటీ పీపుల్ కన్నా ఆంధ్ర ప్రదేశ్ తాలూకు తెలుగు ప్రజలు ఒరిస్సాలో ఎక్కువ ఉన్నారు. వారి బాధ చెప్పనలవి కాని. మనం ఆ లింగ్విస్టిక్ మైనారిటీస్‌కు అన్ని సహకారాలు చేస్తున్నాము. కాని ఆ ప్రభుత్వం అమలు చేయడం లేదు. It is an agreement between two States. తప్ప కుండా ఒరిస్సా రాష్ట్రంలో ఉన్నటువంటి లింగ్విస్టిక్ మైనారిటీస్ అయిన మన తెలుగు వారికి సరైన న్యాయం కలుగజేసేట్లు చూడండి. ఆ మంత్రి గారిని పిలిపించి సమావేశం ఏర్పా

చేయండని మనవి చేస్తున్నాను. మంత్రిగారు దానికి రెస్పాండు కావాలి. అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతారు. ఎందుకంటే అది ప్రెస్‌లో కూడా రావాలి. ఇది మీ పర్మిషను తీసుకున్నాను. ఇది స్పెషల్ మెన్షను. అధ్యక్షా, ఈ పిటిషను తమకు పంపిస్తున్నాను.

(అధ్యక్షులకు పిటిషను అందజేశారు.)

శ్రీ టి. సీతారాం(ఆమదాలవలస) :- అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ ఎర్రంనాయుడు గారు ఏదైతే ప్రస్తావించారో అది వాస్తవం. ఒరిస్సా రాష్ట్రంలో తెలుగు లింగ్విస్టిక్ మైనారిటీగా ఉన్నటువంటి వారికి ఒక ఎసోసియేషను ఉంది. దానిమీద వారు రెయిజ్ చేసారు. వారు ఆందోళన చేస్తున్నారు. మన ప్రభుత్వానికి ఒరిస్సా ప్రభుత్వానికి గౌరవ ప్రదమైన అగ్రిమెంటు జరిగింది. దాని ప్రకారం మనం ఇంప్లిమెంటు చేస్తున్నాము కాని వారు ఇంప్లిమెంటు చేయడం లేదు. ప్రధానంగా శ్రీకాకుళం ఓల్డు గంజాం డిస్ట్రిక్టులో పూర్తిగా తెలుగు వారు ఉన్నారు. వారంతా యాజిటేషను చేస్తున్నారు. వారికి ప్రభుత్వం సహకరించి ఒక డైరెక్షనుద్వారానో లేక పోతే ఒక ప్రతినిధి వర్గం అక్కడికి వెళ్ళి అది ఇంప్లిమెంటు అయ్యేటట్లు చూడాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా॥ పి.వి. రంగారావు:- అధ్యక్షా, జీరో అవర్ ఎట్లాగ నడుపుకోవాలో తమరు నిర్దిష్టమైన ఆదేశాలు ఇవ్వడం చాలా అవసరం.

ఛైర్మన్:- ఇది జీరో అవర్ కాదు. ఇప్పుడు పిటిషన్లు ఇవ్వడం. వారు స్పెషల్ మెన్షను అని అన్నారు. మీరు లేచారు. మీరు సమాధానం చెబితే చెప్పండి.

డా॥ పి.వి. రంగారావు:- అధ్యక్షా, 6 మాసాల క్రిందట ఒరిస్సా విద్యాశాఖ మంత్రిగారు వచ్చారు. వారితో డిస్కస్ చేసాము. వారి తరపున ఇంకా కొన్ని అమలు పరచడం లేదని ఇప్పుడు శ్రీ ఎర్రంనాయుడుగారు మా దృష్టికి తీసుకొని వచ్చారు. చాలా చక్కని ప్రజా సమస్యలను మా దృష్టికి తీసికొని వచ్చారు. దీని మీద విచారణ జరిపి వారు కూడా అగ్రిమెంటు ప్రకారం అమలు చేసేటట్లు ఏర్పాటు చేస్తాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి(కార్వాన్) :- అధ్యక్షా, అది మార్కెటింగు శాఖమాత్యులకు సంబంధించిన పిటిషను. ఈ పిటిషను గుడిమల్కాపురంలోని వెజిటబుల్సు కమిషను ఏజంట్సు వేల్ఫేరు ఎసోసియేషనువారు ఇచ్చారు. వెజిటబుల్సు కమీషను ఏజంట్సు ఎవరైతే ఉన్నారో వారు 50 వేల రూపాయలు డిపాజిట్ కట్టాలని మార్కెటింగు డైరెక్టరుగారు ప్రభుత్వం ఇచ్చినటువంటి జి.ఓ ద్వారా ఒత్తిడి చేస్తున్నారు. జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 1178, తేది 14-9-1992 ద్వారా ఒత్తిడి చెస్తున్నారు.. ఈ రకంగా చిన్న చిన్న వ్యాపారస్థులమీద, కమీషను ఏజంట్సుపైనా ఈ ప్రభుత్వం ఒత్తిడి తీసుకొని వస్తున్నది. నేను మార్కెటింగు శాఖమాత్యులకు మొదటే విజ్ఞప్తి చేసాను. మార్చి లోపున కట్టకపోతే వారి లైసెన్సు క్యాన్సిలు చేస్తామని అంటున్నారు. కనుక మంత్రిగారిని కోరుతున్నాను. వారు 50 వేల రూపాయలు డిపాజిట్ కట్టమని ఒత్తిడి చెయకుండా ఉండాలని, వారికి ఈ జి.ఓ.ను వర్తింపజేయకుండా చేయాలని కోరుతున్నాను. పెద్దపెద్ద వ్యాపారస్థులు ఉన్నారు. కోట్లాది రూపాయల వ్యాపారం చేసేవారు ఉన్నారు. పొగాకు కాని మిర్చి కాని ప్రత్తి

కాని, వారికి డిపాజిట్ లేదు. చిన్న చిన్న వ్యాపారస్థులకు డిపాజిట్ పెట్టడం చాలా అన్యాయమైన విషయం. ఇది మార్కెటింగు డైరెక్టరుగారు కావాలని చేస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి చెక్ పోస్టులు మార్కెటింగు వారిమీద చాలా అక్రమాలు, అన్యాయాలతో కూడిన జి.ఓ.తీసి చాలా అన్యాయం చేస్తున్నారు. కనుక దీనిమీద మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ పిటిషనును తమకు పంపిస్తున్నాను.

(పిటిషనును అధ్యక్షులకు అందజేశారు.)

Chairman:- Petitions are over. Now, 304.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు. ఈ వేళ అనధికార తీర్మానం ఉంది. ఈ శాసనసభలో ఇప్పుడు కాని 10 సంవత్సరాల క్రితం కాని 20 సంవత్సరాల క్రితం కాని ఒక చట్టాన్ని ప్రవేశపెట్టి పాస్ చేసిన తరువాత ఆ చట్టం అమలు కాకుండా ఉంటే ఆ చట్టానికి కర్త అయినవాడు స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. మేము 304 నోటీసులు ఇచ్చాము. అవి ప్రభుత్వానికి ఇచ్చింది అని ఎలౌ కాలేదు. 26వ తేదీతో శాసనసభ సమావేశాలు ముగుస్తున్నాయి. ఈవేళ భూసంస్కరణల గురించి అనధికార తీర్మానం ఉంది. దానితోబాటు ఈ నాడు భూసంస్కరణల చట్టానికి భిన్నంగా ఉన్నటువంటి భూమిని సరెండర్ చేయమని ఒక తీర్పు వచ్చింది. దీనిని మనం దాచిపెట్టలేము. రికార్డులోకి పోయినంత మాత్రాన ఇది దాచి పెట్టె విషయం కాదు. ***

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- పాయింటు ఆఫ్ ఆర్డరు పేరు చెప్పి ఇంత సేపు చెబితే ఎట్లాగ?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- ఇప్పుడు దీనిమీద అనధికార తీర్మానం ఉంది. భూసంస్కరణల పేరుమీద పేపర్లలో కూడ వచ్చింది. ఈవేళ 11 గంటలకు ఈ అనధికార తీర్మాణం మనం ప్రారంభించాలి.

(ఇంటరప్షన్స్)

Chairman:- No. This is not fair on your part. పాయింటు ఆఫ్ ఆర్డరు రెయిజుచేసి ***

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు.

*** Expunged as ordered by the Chair.

Chairman:- What is your Point of Order?

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- గౌరవనీయులైన శ్రీ విద్యాసాగరరావుగారు....

Chairman:- Is there any point of order?

Sri T. Jivan Reddy:- I have got my point of order. He has mentioned ***. That should not go into the record.

Chairman:- The matter relating to *** will not go into record.

### శ్రీ పి. శివారెడ్డి ప్రకటన : వ్యక్తిగత వివరణ

Sri P. Siva Reddy, Sir, I have to make a personal statement under rule 284, I want to offer my personal explanation.

ఛైర్మన్:- శివారెడ్డిగారూ - మీరు స్టేట్‌మెంటు వేయండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు: అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు. ***

ఛైర్మన్:- మీరు పాయింటు ఆఫ్ ఆర్డరు రెయిజ్‌చేసి *** చెప్పడం ఏమిటి? No. It is not fair. మీరు స్టేట్‌మెంట్ ఇస్తున్నారా లేకపోతే 304 తీసుకోవాలా?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:-అధ్యక్షా, సభలో జరుగుతున్నటువంటి రిజల్యూషనుకు ఇది భిన్నంగా ఉంది.

శ్రీ పి. శివారెడ్డి. (జమ్మల మడుగు):-అధ్యక్షా, 17-2-1993న నేను ఈ సభలో లేనప్పుడు బ్రెవరెజెస్, డిస్టిలరీస్ మీద చర్చ జరిగిన సందర్భంలో గౌరవసభ్యులు శ్రీ కోదండ రెడ్డిగారు నామీద కొన్ని అనుచితమైన ఆరోపణలు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. శ్రీ కోదండ రెడ్డిగారు ఆ ఆరోపణలలోని వాస్తవాలు తెలుసుకోకుండా కొంతమంది చెప్పిన దానిని దృష్టిలో ఉంచుకొని ఆరోపణలు చెసారు. నేను దానికి చింతించడం లేదని కూడా మనవిచేస్తున్నాను. ఆరోపణలు చేసిన తరువాత ప్రత్యారోపణలు సభలో ప్రస్తుతం లెనటు
40 వంటి వారు కాని ఉన్నవారు కాని *** లేనటువంటి వారు కాని తెలుసుకుని ప్రత్యారోపణలు హృదయపూర్వకంగా స్వీకరించి వాటిపై వివరణ యివ్వవలసిందిగా కోరుతున్నాను. వారు చేసిన ఆరోపణలు ఆ రోజున రాష్ట్ర హోం మినిష్టరు గారి ఇనిస్టిగేషను పైన నా పైన వారు ఆరోపణలు చేసినారని నేను స్పష్టముగా తెలియచేస్తున్నాను. వారు చేసినటువంటి ఆరోపణలు చూస్తే - నాపై వ్యక్తిగతముగా బురద చల్లాలనే దృక్పధంతో చేసినవని నేను సవివరంగా మనవి చేస్తున్నాను. నేను గౌరవనీయులైన హోం మినిష్టరు గారి మీద

---

*** Expunged as ordered by the Chair.

నిర్దుష్టమైన ఆరోపణలు చేస్తున్నాను. 28-7-1992 వ తేదీ జమ్మలమడుగు నియోజక వర్గములో.

ఛైర్మను:- కోదండ రెడ్డి గారు మీ మీద చెప్పినటువంటి దానికి సంబంధించి చెప్పడము న్యాయం. అంతే గాని పూర్వాపరాలలోనికి పోవద్దు......

శ్రీ పి. శివారెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయులైన హోం మినిష్టరు గారు కోదండరెడ్డి గారి సీటు ప్రక్కకు వెళ్ళి కూర్చుని నామీద ఆయన చేత ఆరోపణలు చేయించినారు. గౌరవసభ్యులువారు యిప్పుడు లేరు. వారు ఏవైతే ఆరోపణలు చేసినారో- వాటి వాస్తవాలు తెలుసుకుని నిష్పాక్షికంగా వివరణ యివ్వవలసిందిగా కోరుతున్నాను. **** నేను నిర్దుష్టంగా వాస్తవాలు మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. అధ్యక్షా, 28-7-1992వ తేదీన జమ్మలమడుగు నియోజకవర్గములో కొండాపూరు మండలం, పొట్టిపాడు గ్రామంలో***

డాక్టరు యం. వి. మైసూరా రెడ్డి:- ఆన్ పాయింట ఆఫ్ ఆర్డరు అధ్యక్షా- తమరు ఏరూలు క్రింద పర్మిషను ఆయనకు యిచ్చినారో నాకైతే తెలియదు గాని

ఛైర్మను:- రూలు 284 క్రింద.....

Dr.M.V. Mysoora Reddy: It cannot be debatable. రూలు 284 చూడండి. It cannot be debatable. సబ్జెక్టు మీద ఎలిగేషను చేయడానికి వీలులేదు అట్లాగ ఉందేమో తమరే చూడాలి. గౌరవ సభ్యులు పర్సనల్ ఎలిగేషన్సు చేస్తూ ఉంటే- దానికి నేను కూడా దాని మీద రిప్లయి యివ్వాలి. హోం మినిష్టరు విషయంలోకి పోవడం భావ్యం కాదు. మీరు నాకు రిప్లయి యిచ్చే దానికి ఎలా చేయండి. But not under Rule 284. If he has personal allegations .... ఎలా చేసేది ఉంటే వేరే ఫారమ్‌లో ఎలా చేయండి. నేను డెఫినెట్‌గా రిప్లయి యిస్తాను. Under Rule 284 it is not debatable.

ఛైర్మను:- రూలు 284 లో 'A member may with the permission of the Speaker make a personal explanation although there is no question before the House but in this case no debatable matter may be brought forward and no debate shall arise.' 284 రూలు క్రింద స్పీకరు గారు పర్మిషను యిచ్చారు. ఆ పర్మిషను యిచ్చిన దాంట్లో ఎంత వరకు అయితే ఉందో అంతవరకు ఎక్స్‌ప్లనేషను చెప్పుకోవడానికి అవకాశం ఉంది. లేకపోతే మరల యిట్లాంటి-

శ్రీ పి. శివారెడ్డి:- అందుకు సంబంధించినదే చెబుతున్నాను సంబంధము లేంది నేను చెప్పడం లేదు. I am throughly aware of the rules and regulations though I do not possess degrees.

*** Expunged as ordered by the Chair.

ఛైర్మను:- కోదండ రెడ్డి గారు మిమ్ములను గురించి అన్న మాటలు ఈ సందర్భంలో ఏమిటంటే -

(ఇంటరప్షన్స్)

కడప జిల్లా శివారెడ్డి గారు తెలుగుదేశం పార్టీ పాలిట్ బ్యూరో సభ్యుడుగా ఉన్న కడప జిల్లా జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో/దొంగ సారా పట్టుకున్నారని. నా దగ్గర డాక్యుమెంట్సు ఉన్నాయన్నారు. మీరు అంతవరకే చెప్పండి. కోదండరెడ్డి గారు చెప్పిన మాటల వరకు మీ క్లారిఫికేషను యివ్వండి.

శ్రీ పి. శివారెడ్డి:- తమ ద్వారా గౌరవనీయులైన హోం మినిష్టరు గారిని సభాముఖంగా అడుగుతున్నాను ***

ఛైర్మన్:- ఆయన చెప్పిన మాటలకు మీరు క్లారిఫికేషను యివ్వండి, స్టేటుమెంటు యివ్వండి. అంతేగాని హోం మినిష్టరు గారి మీద నేను అనుమతించను. మీరు ఆ సందర్భాన్ని బట్టి యిచ్చిన స్టేటుమెంటు మినహా యిక ఏమీ చెప్పినా రికార్డులోకి పోదు ***

శ్రీ పి. శివారెడ్డి:- నేను సందర్భము లేకుండా చెప్పడం లేదు. ఆయన కడప జిల్లా శాసనసభ్యులు కారు. కోదండరెడ్డి నల్లగొండ జిల్లా వారు. వారు ముషీరాబాదు వచ్చి యిక్కడ నుంచి శాసనసభ్యునిగా ఎలక్టు అయినారు. ఆయన వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తే ఎట్లాగు? ఆయన ఆరోపణలు చేసినప్పుడు *** అవసరం లేదని నేను కూర్చుంటాను. తమరు గమనించే ఉంటారు. గత మూడు సంవత్సరాలుగా నేను ఏనాడూ ఏ శాసనసభ్యుని మీద ఆరోపణలు చేసిన సందర్భములు లేవు. ***

శ్రీ కె. రోశయ్య:- గౌరవనీయులైన శివారెడ్డి గారికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషను కొరకు రూలు 284 క్రింద తమరు అనుమతి యిచ్చారు. He is absolutely right in obtaining your permission. ఇస్యూ అంటే ఆరోపణ ఏదైతే మెన్షను అయినదో దాని మీద ఎంతవరకు సబబు, ఎంతవరకు సబబు కాదో అంతవరకు ఆ యాంగిల్స్‌లో ఎక్స్‌ప్లనేషను యివ్వవచ్చును. నిబంధనలకు వ్యతిరేకంగా అనవసరంగా స్పీచ్ చేసి మరొక ఎలిగేషను మరొక సందర్భం గాని యిక్కడ ఉదహరించకుండా ఉంటే బాగుంటుంది. లేదు- ఉదహరణకు రూలు 281 చూడండి. ఏదైతే మాట్లాడాలో తమరు అనుమతిచ్చిన ప్రకారం ఎక్స్‌ప్లనేషను చెప్పుకోవడానికి నిబంధనల ప్రకారం అనుమతిచ్చారో అంతవరకు ఫరావాలేదు. అది సబబు. కాని ఆ పేరుతో స్పీచ్ చేసి మరొకరి మీద మరొకటి మెన్షను చేయడం సబబు కాదు. వారికి సంబంధించి ఏదైతే దాని మీద వారి పర్సనల్ ఎక్స్‌ప్లనేషను వచ్చినటువంటి ఆరోపణ మీద యిచ్చుకోవచ్చు, మిగతాది రికార్డులోకి పోకూడదు. we all will hear him.

శ్రీ పి. శివారెడ్డి:- నాపై ఆరోపణలు చేశారు. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడిని జమ్మలమడుగులో దొంగసారా పెట్టుకుని - అది వాస్తవం అవునో కాదో -Law will take its own course. నామీద ఏదైతే ఆరోపణ చేసినారో అది వాస్తవం కాదని తెలియచేస్తున్నాను. ఎందుకు చేయబడిందో *** Actually, I was not present in the House. I am not innocent. ఆయన మాట్లాడేది మాట్లాడేసి - తిట్టేది

*** Expunged as ordered by the chair.

తిట్టేసి పోతే – ఎవరికి సంబంధం లేదు అని అంటే ఎట్లాగు? ఆ రోజున గౌరవనీయులైన రోశయ్య గారు సభలోనే ఉన్నారు. కోదండరెడ్డి గారు మాట్లాడుతూ ఉంటే – సభ్యులు రాజేశ్వరరావు గారు లేచి సభ్యులు లేనప్పుడు లేవనెత్తడం ఎంతవరకు సమంజసం అని అడిగితే ఆనాడు సభానాయకులు ఏమి మాట్లాడకుండా ఏమీ సమాధానం యివ్వకుండా మిన్న కున్నారు. ఆయన లేచి సమాధానం చెబితే నేను ఊరుకునేవాడిని. నా మీద దొంగ సారా గురించి వస్తే – నేను ఏమీ చెప్పుకోకపోతే – రాష్ట్ర ప్రజలు నా మీద ఏమను కుంటారు. నేను సభలో నోరు మెదపని పరిస్థితి వస్తే రాష్ట్ర ప్రజలు అపహాస్యము అప్రతిష్టపాలు చేసే అవకాశం ఉంది. ఆనాడు గౌరవ సభ్యులు పెద్దలు రోశయ్య గారు కోదండరెడ్డి గారిని నివారించి ఉంటే నేను చాలా సంతోషించేవాడిని. నేను ఈ ప్రస్తావన తెచ్చేవాడిని కాను. తమరి దగ్గరకు వచ్చేటప్పటికి ఒక నీతి – మా దగ్గరికి వచ్చేటప్పటికి ఒక నీతి చెప్పే అలవాటు నాకు లేదు. Again, I am repeating and I am requesting the Members to receive it with sportive spirit, with cheer, with patience and give proper explanation. I am taking opportunity under this occasionఅంటే ఉలికిపడతారెందుకు? చేయించినారా లేదా చెప్పమనండి. ఆయన కోదండరెడ్డి గారి సీటు ప్రక్కకు వెళ్ళి కూర్చుని చేయించినారా? లేదా చెప్పమనండి రాష్ట్ర ప్రజలు ఏమి భావించినా నాకు అవసరం లేదు. అధ్యక్షా, 28-7-1992 వ తేదిన జమ్మలమడుగు నియోజకవర్గములో కొండాపూరు మండలంలో పొటిపాగు గ్రామంలో ఎక్సైజు డిపార్టుమెంటుకు సంబంధించిన ఎక్సైజు అసిస్టెంట్ కమీషనరు, కడప ఎక్సైజు సూపరింటెండెంట్, వారు అందరు కలసి కొండాపూరు మండలం పొట్టిపాడు గ్రామంలో అక్కడ సారాయి ప్యాకెట్ తయారు చేసే శాచెట్ మెషిన్ పెట్టుగుర్తుగల పౌడ్‌తో వారుణివాహిని–

(డాక్టరు యం.వి.మైసూరా రెడ్డి గారు లేచారు).

శ్రీ కె. విద్యాధరరావు:– సభ్యులను పూర్తిగా మాట్లాడనివ్వకుండా హోం మినిష్టరు గారు లేచి అభ్యంతరం లేవదీయడం ఏమిటి అధ్యక్షా? The Member wanted to give his personal explanation. Let him give his explanation. Let the Home Minister offer his counter explanation under Rule 284 Under Rule 284 he can make his counter explanation. He has made clear cut allegation. Let him deny *if he did not* say it. If he does not deny it, it clearly shows that he has said it.

**Dr. M.V. Mysoora Reddy:-Point of clarification.**ఆ విషయానికే వస్తున్నాను. కోదండరెడ్డి గారు శివారెడ్డి గారు ఇరుకున్నారని నేను చెబితే చెప్పారని తెలుసా? లేక వారు సోమోటివ్‌గా చెప్పారో తెలుసా ...

శ్రీ పి. శివారెడ్డి:– కోదండరెడ్డి గారికి ప్రత్యక్షంగా చెప్పవలసిన అవసరం వారికి లేదు ....

డాక్టరు యం.వి.మైసూరారెడ్డి:– రూలు 284 ప్రకారం అనుమతిచ్చిన ప్రకారం వారు కోదండరెడ్డి గారు రైజ్ చేసిన విషయంలో ఆయన క్లారిఫికేషను యిచ్చుకుంటే నాకెలాంటి అభ్యంతరం లేదు.

10.50 ఉ. సిద్ధార్థనరావుగారు అన్నారు కదా సార్, *** కోదండరెడ్డిగారు సభలో ఉన్నారు. కోదండరెడ్డిగారిని అడగండి. ఆయన దేనిని ఆధారం చేసుకొని, ఏ సత్యాన్ని ఆధారంగా చేసుకొని వారు రెయిజ్ చేసినారో. అందుకని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఒకటే ఒక క్లారిఫికేషన్. అండర్ రూల్ 284 క్రింద కోదండరెడ్డిగారు ఏ విషయాన్ని రెయిజ్ చేశారో మీరు చదివి వినిపించారు. మీరు, ఈ శాసనసభలో స్పీకరుగారు చదివి వినిపించారు. కోదండరెడ్డిగారు మాట్లాడితే రికార్డులలోంచి మీరు ఉటంకించారు. ఆ విషయం మీద వారి ఎక్స్‌ప్లనేషన్ చెప్పమనండి, సంతోషం, లేదా ఇంకా ఏమైన ఎవరిమీదైనా ఎలిగేషన్స్ చేయదలచుకుంటే కనుక ప్రాపర్ ప్రొసీజర్ ఉంది. ఆ ప్రొసీజర్ ప్రకారంగా చేయమనండి నోటీసు ఇచ్చి. దానికి తప్పకుండా సమాధానం చెప్పడం, సమాధానాలు నా దగ్గర ఉన్నాయి కాని వెనక్కుపోయే మైసూరారెడ్డిని కాదని మాత్రం మీకు చెపుతున్నాను. కేవలం నాకు సమాధానం ఇచ్చే దానికి హక్కు లేకుండా నా నోరు నొక్కి మాత్రం మీరు రిప్లయి ఇప్పిస్తే కనుక అది మాత్రం సభా సాంప్రదాయాలకు విరుద్ధమని చెప్పి మీ దృష్టికి తెస్తున్నాను. మీరు మాత్రం ఏమైనా కాని ఉంటే ఎలిగేషన్స్ రికార్డులలోంచి తొలగించవలసిందిగా మరి మరి మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. శివారెడ్డి:- బెదిరిస్తారా? ఏమి బెదిరించదలచుకొన్నారా? నేను సభానాయకుంగా ...

డాక్టర్ ఎమ్.వి.మైసూరారెడ్డి:- నేను ఎవరిని బెదిరించ లేదు. వారికి వారే ఊహించుకుంటున్నారు. నేను ఎవరిని బెదిరించలేదు. నిష్పక్షపాతముగా నేను చెపుతున్నాను. మీరు కోదండరెడ్డిగారిని దయచేసి అడగండి.

Sri P. Siva Reddy:-The Hon'ble Minister should Know ...

(Interruption)

డాక్టర్ ఎమ్.వి.మైసూరారెడ్డి:- ఇది *** అంత మంచిది కాదు. నేను మీకు మనవిచేశాను. మీరు రూల్ 284 క్రింద ఏదయితే సభా సాంప్రదాయాల క్రింద ఎలా చేయగలుగుతారో అది చేయండి, నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కాని కోదండరెడ్డిగారిని ఒక విషయం అడగండి. ఒక సభ్యుడు ఆరోపణ చేశాడు, ఒక డెప్యూటీ లీడర్ ఆఫ్ ది ఫ్లోర్ నేను ప్రక్కన కూర్చొని వారితో ప్రామ్ప్ట్ చేయించాను అని. మీరు కోదండరెడ్డిగారిని అడిగిన తరువాతనే ప్రొసీడ్ చేస్తే కనుక మంచిది ఈ ప్రొసీడింగ్స్ అని చెప్పి కూడా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- శివారెడ్డి గారు ఈ ప్రక్కనుండిగాని, ఆ ప్రక్కనుండిగాని మీరు 284 సందర్భముగా చేస్తున్నా స్టేట్‌మెంటులో ఏమైనా దీనికి సంబంధించిన పరిధి దాటిపోతే రెండు దిక్కులా కూడా రికార్డుల నుంచి తొలగించడం జరుగుతుంది. చెప్పండి - పరిధి దాటి

*** Expunged as ordered by the Chair.

ఎవరు మాట్లాడినా రికార్డులకు రాదు. You please proceed ... I am clear about it.

Sri P. Siva Reddy:-A specific allegation has been made against me ... I am specifically giving reply ... ఈనాడు మనవి చేశాను. గౌరవసభ్యులకు మనవిచేశాను. నా మ్మీన కానీ నా కుటుంబసభ్యులమ్మీన గాని ఎలాంటి ఆరోపణలు చేసినా నాకు అభ్యంతరం లేదు. డెమాక్రసీలో I feel it to be a healthy symptom. I too welcome it. ఏమీ అభ్యంతరం లేదు. గౌరవసభ్యులకు తెలుసు. ఏనాడు, ఎందుకంటే మేము అసెంబ్లీలో నోరు మెదపలేమని, మాకు ఏదో భాషా పరిజ్ఞానం లేదనే దృక్పథము అసెంబ్లీలో ఒక రకంగా రికార్డులలోకి వెళ్ళిపోతే శాశ్వతంగా ఉంటుంది అభాసుపాలు చేసే దృక్పథముతో తప్ప వేరే లేదు. అందుకని నేను ఒకటి మనవి చేస్తున్నాను. కోదండరెడ్డిగారు చెప్పవలసిన అవసరం లేదు. నేను కోదండరెడ్డిగారి దగ్గరకు వెళ్ళలేదు. చెప్పమనండి - చెప్పాలంటే బోలెడు ఉన్నాయి. అందుకని చెప్తున్నాను. కాబట్టి చెప్పలేదని చెప్పమనండి Why should he deem it to be irrelevant? I am of the opinion that it is relevant. The issue is specifically on illicit act. నేను ఒక్కడినే చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. కేసు నమోదు చేయబడిందని చెప్పించారు. ఎందుకు చేయబడింది.

డాక్టరు ఎమ్.వి.మైసూరారెడ్డి:- మీరు కోదండరెడ్డిగారిని అడగండి కోదండరెడ్డి గారు చెప్పిన దాని మీద సమాధానం చెప్పమనండి. మీరు ఊరికే కూర్చుంటే నేను ఏమీ చెప్పలేను అధ్యక్షా?

చైర్మన్:- నేను మొదలే చెప్పాను. రికార్డులో 284 క్రింద కోదండరెడ్డిగారు చెప్పిన స్టేట్‌మెంటు మీద మినహాయించి ఏది మాట్లాడినా అది రికార్డులోకి పోదని చెప్పాను.

డాక్టరు ఎమ్.వి.మైసూరారెడ్డి:- కోదండరెడ్డిగారు చెప్పిన దాని మీద ఆయన రిప్లయి చేయవచ్చు. ఆయన రిప్లయి చేస్తే జరిగింది జరిగింది ఇన్‌వెస్టిగేషన్ జరగవచ్చును అని చెప్పినారు. What is the personal explanation in this matter, Sir.

చైర్మన్:- దానికి సంబంధించి ఏమి చెపుతాడో అది చెపుతాడు.

డాక్టరు ఎమ్.వి.మైసూరారెడ్డి:- ఇది బాగాలేదు సార్.

శ్రీ పి.శివారెడ్డి:- అనమనలేదు అంటే ఒక మాటతో పోతుంది. నేను చెప్పలేదని చెప్పమనండి.

డాక్టరు ఎమ్.వి.మైసూరారెడ్డి:- నేను చెప్పడం ఎందుకు మీరు కోదండరెడ్డి గారిని అడగండి, పిలిపించి అడగండి ...

శ్రీ పి.శివారెడ్డి:- నా నియోజకవర్గములో ఈయనకు, ఈయన బంధువులకు సంబంధించి ....

(Interruption)

డాక్టరు ఎమ్.వి.మైసూరారెడ్డి:- నాకు ఉందో, నా బంధువులకు ఉందో మా తాతకు ఉందో, మా అబ్బకు ఉందో, నాకు సమాధానం చెప్పే దానికి అవకాశం ఇప్పించండి. అంతేకాని నేను వేరే ఏమీ అడగడం లేదు.

శ్రీ పి.శివారెడ్డి:- ఈవిధంగా కేసు నమోదు చేయబడి ఛార్జిషీట్ కూడా ఫైల్ అయింది. రెండోది, అధ్యక్షా ...

డాక్టరు ఎమ్.వి.మైసూరారెడ్డి:- అది ఛార్జిషీట్ ఫైల్ అవనివ్వండి, ఇంకోటి అవనివ్వండి నాకు సంబంధము లేదు. అది ఏమైనా కాని దాని కోర్స్ అఫ్ ఏక్షన్ అది తీసుకుంటుంది. నాకు దానికి, అతను పెరసనల్ ఎక్స్ప్లనేషన్ ఇవ్వవచ్చు. అది ఎక్సయిజ్ డిపార్ట్మెంటుకి సంబంధించినది. కోదండరెడ్డిగారు రెయిజ్ చేశారు. దానికి ఎక్స్ప్లనేషన్ ఇమ్మనండి. సభను ఈ మాదిరి మిస్‌యూజ్ చేసుకుంటాము. మంత్రుల మీద బురద చల్లినా సరిపోతుంది అనుకుంటే కనుక మీ ఇష్టం అధ్యక్షా. ఈ శాసనసభలో *** మాకు మాత్రం హక్కులు లేవా, మాకు మాత్రం న్యాయం జరగదా ఈ శాసన సభలో ...

(ఇంటరప్షన్స్)

ఏది జరిగినా కాని మంత్రుల మీద బురద చల్లుదామని. ఇది న్యాయమా చెప్పండి? మీరు కూడా మా హక్కులను పరిరక్షించవలసిన అవసరం ఉంది. ఒక్క సభ్యులకే కాదు, మంత్రుల హక్కులు కూడా పరిరక్షించవలసిన అవసరం మీకు ఉంది. మంత్రులు అయినంత మాత్రాన మా మీద బురద చల్లడమేనా? మీరు కనుక ఎలా చేస్తే ఇంత కంటె ఈ శాసనసభలో న్యాయం అనేది జరగదని ప్రజలకు తెలిసిపోతుంది.

శ్రీ పి. శివారెడ్డి:- మైసూరారెడ్డిగారు *** ఈనాడు నాకు సెక్యూరిటీ-సెక్యూరిటీ కానిస్టేబుల్ ఉండగా When the Security Constable was accompanying me, just adjacent to the Police Station, homb hurling was going on. ఏ ధైర్యముతో - ఈనాడు చట్టం ఉంది Just adjacent to the Police Station-మిట్టమధ్యాహ్నం ఒక తూరి జరిగితే నాకు గాయాలు అయినాయి. కానిస్టేబుల్‌కి ఇంజరీ జరిగింది. తప్పించుకున్నారు. తరువాత నో ఏక్షన్. 21-10-92 తేదీ నాడు డి.ఎస్.పి బంగళా నుంచి నేను వస్తూ ఉండగా ...

శ్రీ కె.రోశయ్య:- అధ్యక్షా ...

శ్రీ పి.శివారెడ్డి:- మేము మాట్లాడిన మాటలకే ...

*** Expunged as ordered by the chair.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- నేను మరొకసారి కూడా తమకు మనవి చేసేది ఏమిటంటే 284 క్రింద వారు పెరసనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి తమరు అనుమతించారు. సభకు ఎలాంటి అభ్యంతరం లేదు. మా వైపు నుంచి కూడా అభ్యంతరం లేదు. బహుశా మైసూరారెడ్డి గారు గానీ, ఎవరు అభ్యంతరం పెట్టే దానికి అవకాశం లేదు. కాని దయచేసి 284 క్రింద వారు పర్మిషన్‌ను పరిమితముగా వారి మీద వచ్చినటువంటి ఎలిగేషన్ అనండి. లేకపోతే వారి మెన్షన్ అనండి దాని మీద ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడం ప్రాపర్‌గా ఉంటుంది. తమరు ఆలోచించండి. 284లో కోదండరెడ్డిగారు వారి గురించి ఏదో మెన్షన్ చేశారు అన్నారు. దాని గురించి ఎక్స్‌ప్లెయిన్ చేయవచ్చు. కాని అది స్ప్రెడ్ చేసి మైసూరారెడ్డిగారి గురించి కాని మరొకరి గురించి కాని మెన్షన్ చేస్తున్నారు. నేను ఏమంటున్నాను అంటే వారు మరొక సందర్భములో మరొక అవకాశం తీసుకొని రూల్స్‌కి అనుగుణ్యంగా వారు ఎవరిని గురించి ఆరోపణ చేయదలచుకొన్నారో, సపోజ్ మైసూరారెడ్డిగారి గురించి ఆరోపణ చేయదలచుకున్నారు. కమాన్. మీకు వారు 281 క్రింద నోటీసు ఇచ్చి చేయమనండి ఆరోపణ He will have an opportunity to reply. అలా కాకుండా 284 పెరసనల్ ఎక్స్‌ప్లనేషన్ అనే పేరుతో వారు పెరసనల్ ఎక్స్‌ప్లనేషన్ చెప్పేదానికి తోడుగా మరి కొన్ని ఆరోపణలు కూడా సందర్భం లేకుండా మైసూరారెడ్డిగారి గురించి కాని, మరొకరి గురించి కాని చేస్తే అది పద్ధతి కాదు. నేను మనవి చేసేది ఒక్కటే. మీరు 281 క్రింద ఏమైనా అభియోగం ఉంటే, మాట్లాడదలచుకున్నది ఉంటే Take the permission of the Chair. మీరు మైసూరారెడ్డిగారికి నోటీసు ఇవ్వండి, లేకపోతే రోశయ్యకి ఇవ్వండి, పుల్లయ్యకి ఇవ్వండి, మల్లయ్యకి ఇవ్వండి – మీరు ఎవరి మీదయితే ఆరోపణలు చేయదలచుకొన్నారో, ఎవరిని మెన్షన్ చేయదలచుకొన్నారో మీకు తెలుసునండి, 281 క్రింద నోటీసు ఇవ్వండి Then you can have an opportunity. Equal opportunity will be given to the other Member also. అలా కాకుండా 284 క్రింద మీ ఎక్స్‌ప్లనేషన్‌లో మీరు ఇది సాకుగా తీసుకొని మిగిలిన వారి మీద మీరు ఆరోపణలు చేయడం ప్రారంభిస్తే తమరు ఎలా అనుమతిస్తారు? ఇప్పుడు మైసూరారెడ్డి గారి గురించి వారు ఏదో మెన్షన్ చేశారు. మైసూరారెడ్డిగారికి అపర్ట్యూనిటీ ఏమిటి? లేకపోతే మరొకరు – కనుక నేను మనవి చేస్తున్నాను. 284 స్పిరిట్ కాని 284లో ఉన్నటు వంటి ఏ మేరకు అయితే అవకాశం ఉందో ఆ మేరకు వారిని ఎక్స్‌ప్లనేషన్ చెప్పమనండి. ఎట్ ది సేమ్ టైమ్ వారికి ఇంకా ఏదైనా మాట్లాడవలసింది ఉంటే We do not object to it. మీరు నోటీసు ఇవ్వండి. You make a speech. You can mention What-ever you want to mention.

చైర్మన్:- శివారెడ్డిగారూ, ఒక్క మాట. నేను ఇదివరకు కూడా చెప్పాను. మీరు రూల్ 284 క్రింద మాట్లాడుతున్నారు. అలాంటప్పుడు కోదండరెడ్డిగారు మీమీద చేసిన ఎలిగేషన్స్‌వరకే పరిమితమై మాట్లాడండి. కాని మీరు బేక్‌గ్రవుండ్‌లోకి పోయి మీ మనసులో ఏదైనా అంతర్గతంగా వున్నవాటి గురించి మాత్రం మాట్లాడితే అది రికార్డులోకి పోదు, నేను రికార్డులోంచి తొలగిస్తాను.

(అంతరాయము)

అందుకే చెపుతున్నా, మైసూరారెడ్డిగారు మాట్లాడినాసరే, ఇంకెవరు మాట్లాడినాసరే, నేను చెప్పేది కోదండరెడ్డిగారు మీపై చేసిన ఎలిగేషన్స్‌కు పరిమితమై ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వండి తప్ప మిగతా ఏ ఒక్క ముక్కవచ్చినా దానిని రికార్డులోంచి తొలగిస్తాను ...

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి, పాయింట్ ఆఫ్ ఆర్డర్. రోశయ్యగారు ఏమన్నారంటే రూల్ 284 క్రింద ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చే అధికారం ఉంది కాని కొత్తగా ఎలిగేషన్స్ చేయాలంటే రూల్ 281 క్రింద నోటీసు ఇవ్వాలన్నారు. ఆరోజున కోదండరెడ్డిగారు ముందు మీకు నోటీసు ఇచ్చిఉన్నారా? 281 రూల్ క్రింద నోటీసు ఇచ్చారా? నోటీసు ఇవ్వలేదు. నోటీసు ఇవ్వకుండానే ఎలిగేషన్స్ చేస్తే మీరు ఎలా చేశారు. అలాంటప్పుడు ఈ రోజు ఎందుకు ఎలా చేయరు?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారితో నూటికి నూరుపాళ్లు నేను ఏకీభవిస్తున్నాను. కోదండరెడ్డిలేదు, రోశయ్యలేదు, పుల్లయ్య, మల్లయ్య లేదు, అందరికీ ఒకటే నిబంధన. ఇప్పుడు ఒక ఎగ్రిమెంట్‌కు వద్దాం. ఈ క్షణంనుంచి ఎవరిగురించి అయినాసరే మెన్షన్ చేస్తే అంగీకరిస్తారా? తెల్లవారి లేస్తే మీకు ఇష్టం వచ్చినట్లల్లా పుంఖాను పుంఖాలుగా ఆరోపణలు చేయడం, తిరిగి ఎవరైనా కాంగ్రెస్ సభ్యుడు మీగురించి మెన్షన్ చేస్తే మీరు ఈ రకంగా మాట్లాడతారా? మీరు ఎన్ని ఆరోపణలు చేయలేదు? కమాన్, గతంలో జరిగిందేదో జరిగిపోయింది. ఈ క్షణంనుంచి పెద్దమనుషులుగా ఒప్పందంచేసుకొందాం రండి. నిబంధనల ప్రకారం మాట్లాడుకొందాం. ఏ ఒక్క మనిషికూడా నోటీసు ఇవ్వకుండా ఆరోపణలు చేయవద్దని చెప్పండి ...

(అంతరాయము)

ఛైర్మన్:- ఐయామ్ ఆన్ మై లెగ్స్. ముద్దుకృష్ణమనాయుడుగారు, మీరు లేవదీసిన పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీదే చెపుతున్నాను. కోదండరెడ్డిగారు జనరల్ డిస్కషన్ సందర్భంలో మాట్లాడుతూ శివారెడ్డిగారిపై ఆరోపణచేయబట్టే రూల్ 281 క్రింద ఎక్స్‌ప్లయిన్ చేయడానికి వారికి ఛాన్స్ వచ్చింది. ఆయన అని వుండకపోతే వీరికి ఛాన్స్ రానేరాకపోయేది. 281 రూల్ క్రింద ఎక్స్‌ప్లెయిన్ చేసుకొనే అవకాశం వచ్చింది కాబట్టి అంతవరకు చేయమని చెపుతున్నా. ఇప్పుడు మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అయిపోయింది ...

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:-అధ్యక్షా ...

ఛైర్మన్:- ఐయామ్ నాట్ గోయింగ్ టు హియర్ యు ...

శ్రీ పి. శివారెడ్డి:- క్రైండ్లీ బేర్ విత్ మి. ఎప్పుడు నాకు అవకాశం ఇచ్చినా నేను తీసుకోవడం లేదు. కాని వారు నన్ను ప్రొవోక్ చేసినందువల్ల ఇప్పుడు చెప్పవలసినవొచ్చింది.

రోశయ్యగారు ఇప్పుడేదో చెప్పారు. సభ్యులు మాట్లాడవలసింది •ంతా మాట్లాడి తిట్టిపోసి. ఇప్పుడు నావరకు వచ్చేసరికి రూల్స్ అంటే ఎట్లా? let me allow under rule 284.. వారిని కూడా నోటీసు ఇచ్చి మాట్లాడమనండి ...

చైర్మన్:- ప్రత్యామ్నాయమైన ఏ ఆరోపణచేసినా రికార్డులోకి పోదు. అందువల్ల రూల్ 284 కు పరిమితమై మాట్లాడండి ....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఎందుకు పోదు, మాకు అవకాశం ఇవ్వండి.

చైర్మన్:- ఎందుకుపోదు అంటే పోదు. మీరు వేరే నోటీసు ఇవ్వండి. Let him complete *** (To Sri P.Shiva Reddy) you restrict your explanation *** please complete.

శ్రీ పి. శివారెడ్డి:- రూల్ 284 క్రింద మాట్లాడడానికి మీ అనుమతి తీసుకొని పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చే సందర్భంలో కొన్ని ఆరోపణలు చేస్తున్నాను. వారికి కూడా అవకాశం ఇచ్చి చెప్పమనండి ...

చైర్మన్:- నో, ఈ విధంగా వాదప్రతివాదనలు జరగనివ్వను, మీ ఎక్స్‌ప్లనేషన్ వరకు పరిమితమై పూర్తిచేయండి ...

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, క్లారిఫికేషన్, ఈ సభలో మేము మాట్లాడేది మీరుగాని, అధ్యక్ష స్థానంలో వున్న ఇంకెవ్వరైనాగాని రికార్డులోంచి తొలగిస్తున్నారమాకు మాకు అభ్యంతరం లేదు. లీడర్ ఆఫ్ ది హౌస్ ఏమన్నారంటే మీరు పేర్లు చెపుతున్నారు, ఎలిగేషన్స్ చేస్తున్నారు, ఇష్టం వచ్చినట్టు చేసుకోండి అన్నారు. మేము ఎలిగేషన్స్ చేస్తే మీరు రికార్డులోంచి తొలగిస్తున్నారు. కాని ఆరోజు కోదండరెడ్డిగారు ఎలిగేషన్స్ చేస్తే మీరు రికార్డులోకి పోనిచ్చారు, వాటిని మీరు రికార్డులోంచి తొలగించినట్లయితే ఏ గొడవా లేకపోయేది, కాని అలా చేశారు. Thanks for allowing the Member to make allegations ** when he is explaining, he is narrating certain circumstances. జమ్మలమడుగులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దొంగసారా పెట్టుకొన్నారని అన్నారు. అలా పెట్టుకొంటే చర్య తీసుకోవచ్చు. కేసులు పెట్టవచ్చు. అది పట్టుకోలేదని చెపితే సరిపోతుంది. When some Member has incited another Member to make allegations, the background has to be explained. అది ఎక్స్‌ప్లెయిన్ చేసేందుకు అవకాశం ఇవ్వకంటే ఎట్లా? ఇది సమంజసం కాదు, న్యాయం కాదు. దయచేసి తమరు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నాను ...

చైర్మన్:- వీరిని గురించి చెప్పినదానికి ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వమనండి. కాని ఇతర విషయాలు చెప్పదలచుకొంటే వేరే నోటీసు ఇవ్వాలి ...

శ్రీ కె. విద్యాధరరావు:- అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ. ఏదైనా కేసు పెట్టినట్లయితే ఆకేసు నెంబర్‌తో సహా చెప్పివుండవలసింది. ప్రభుత్వం తరఫునే ఆరోపణ చేసినప్పుడు కేసు నెంబరు, ఆ కేసులో తీసుకొన్న చర్య ఏమిటో ఏమీ మెన్షన్ చేయకుండా తెలుగుదేశం పార్టీ ఆఫీసులో దొంగసారా ఉందని ఒక బ్లాంకెట్ ఆరోపణ చేస్తే దానిని మీరు అలా చేశారు. అలాంటప్పుడు దాని బేక్‌గ్రౌండ్ ఏమిటో చెప్పడానికి మాకు అవకాశం ఇవ్వకపోతే ఏట్లా? పాలకపక్షానికి చెందిన ఒక సభ్యుడు ఆరోపణ చేసినప్పుడు కేసు నెంబరుతో సహా చెప్పివుండవలసింది. అది ఏమీ చెప్పకుండానే మీరు రికార్డులోకి పోనిచ్చారు .... The Leader of the House was also there.

శ్రీ కె. రోశయ్య:- విద్యాధరరావుగారు చేసిన సూచన మంచి సూచనే. నేను ఆమోదిస్తున్నాను. కేసు నెంబర్, డిటెయిల్స్ లేకుండా ఆరోపణ చేయడం మంచిది కాదన్నారు. ఇప్పటినుంచైనా దానిని అమలుచేద్దాం. ఇక రెండవది ఏమిటంటే కోదండరెడ్డి గారు ఆరోపణ చేసినప్పుడు అభ్యంతరపెట్టి ఉండవలసింది అన్నారు. ఆరోపణలు వచ్చినప్పుడు కొన్ని సందర్భాలలో వారు అభ్యంతరం చెపుతున్నారు, కొన్ని సందర్భాలలో మేము అభ్యంతరం చెపుతున్నాం. అలాగే కోదండరెడ్డిగారు మాట్లాడినప్పుడు రికార్డులోకి పోనివ్వకండి అని వారు అని ఉంటే మేము ఏమీ చేసేవారం కాదు. సభను ఒక పద్ధతి ప్రకారంగా నడుపుకొందామని 284 క్రింద మాట్లాడుతున్నాం, అలాంటప్పుడు ఆరోపణలు చేసే అవకాశంలేదు. కావాలంటే 281 రూల్ క్రింద మాట్లాడడానికి నోటీసు ఇవ్వండి. మీరు 284 రూల్ క్రింద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తానని వేరే సభ్యుడిపై ఆరోపణచేస్తే దానిగురించి చెప్పుకొనడానికి అవతలి సభ్యుడికి అవకాశం రాదు. అందువల్ల దీనిని అర్థం చేసుకొని ఆ రకంగా నడిచేందుకు ప్రయత్నం చేద్దామని మనవిచేస్తున్నాను ...

శ్రీ పి. శివారెడ్డి:- నేను ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి అవకాశంకోసం రూల్ 284 క్రింద నోటీసు ఇస్తే దానిని రాకుండా చేయడానికి మూడు రోజులుగా ప్రయత్నం చేస్తున్నారు. నేను వాస్తవాలే మాట్లాడుతున్నాను. వాస్తవాలను ఒప్పుకొమ్మనండి. స్పీకర్ గారికి ఎక్స్‌ప్లనేషన్ ఇస్తుంటే Why should they object? కావాలంటే మీరు కోదండరెడ్డిగారికి పర్మిషన్ ఇవ్వండి. నేను స్పెసిఫిక్‌గా ఎలిగేషన్స్ చేస్తే రిప్లయి ఇవ్వమనండి. నేను వాస్తవాలే చెపుతున్నాను తప్ప అవాస్తవాలు చెప్పడంలేదు. అవాస్తవాలు చెప్పవలసిన ఖర్మ నాకు పట్టలేదు. నేను పత్రికా ప్రచారంకోసం ప్రజా ప్రతినిధిగా కొనసాగడంలేదు. ఎవరు ఆరోపణలు చేయించారన్నది స్పెసిఫిక్‌గా చెపుతాను. దానిమీద నేను ఎక్స్‌ప్లనేషన్ ఇస్తున్నాను. అదేవిధంగా కొండాపురం మండలంలో 1991 నవంబర్ 27వ తేదీన నకిలీ మద్యాన్ని సేవించి 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది చాలా బాధాకరమైన విషయం. ఆ ప్రాంత ప్రజా ప్రతినిధిగా వుండి వాస్తవ అవాస్తవాలను తెలుసుకోకుండా ఏమీ ప్రస్తావించకూడదనే ఉద్దేశంతో నేను ఏమీ ప్రస్తావించలేదు. As a responsible sitting Legislator I have got every right .... ఈ సభలో

పత్రికలద్వారా కూడా నాకు యిష్టంలేదు. ఆరోపణలు చేసినప్పుడు, ప్రత్యామ్నాయ ఆరోపణలు చేయడానికి సమయంకావాలి. 10 మంది చనిపోయారు. చనిపోతే ఆ విషయం పైన చెప్పుదామని వేలు కాక ఉరుకున్నాను. One man Commission with Sri B.V. Ranga Reddy అనే ఆయనతో కమీషన్ ఏర్పాటు చేశారు. సెప్టెంబరు 2న తేదీన ఆయన రిపోర్టు సమర్పించారు. ఇంతవరకు, దీంట్లో సంబంధం వున్నవారు, మరి మైసూరారెడ్డిగారికి, అటు రాజశేఖరరెడ్డిగారికి అత్యంత సన్నిహితుడైన రవి రెడ్డి గారు, కడప జిల్లాలో సెంట్రల్ బ్యాంకు - డిసిసిబి అధ్యక్షుడు, నారాయణరెడ్డిగారు, జ్యోతిరెడ్డి గారు వున్నారు. దీంట్లో వాస్తవాలు బయటకు వస్తాయని ఈనాటికి యీరిపోర్టు బయటకు రాకుండా సబ్స్కెడ్ చేశారని సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఇది వాస్తవము కాదా? The Commission has submitted its report, to the Government but the report is suppressed. What is the reason?

డా. ఎం.వి.మైసూరారెడ్డి:- ఆయనకు ఎన్ని సాక్ష్యాధారాలు వున్నాయో, కడప జిల్లాలో ఎన్నికేసులు వున్నాయో, సమస్త లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి ఎక్స్పెజుకు సంబంధించి, ఇంకా ఏమీ వున్నాయో ఆజిల్లాలో వుండేవారు నాకు తెలుసు, తెలియకో బందువుల్లో శివారెడ్డిగారు కూడా బంధువు అవుతాడు - అవి అన్ని ఆయనకు సంబంధాలు వుండి జరుగుతావుంటె, నాకు ఏమి అభ్యంతరంలేదు. ఆయన ఏ సాక్ష్యాధారాలతో, ఏ కేసులు వున్నాయో 281 క్రింద ఇంకొక దానిక్రిందఇంకోదానిక్రింద ఇంకొకదానిక్రింద మీరు ఎలా చేస్తే ఎలా చేయండి? దానికి నేను సమాధానం చెప్పుతాను. మీరు ఎలా చేయకుండా మాట్లాడుతుంటె, 284 క్రింద కోదండరెడ్డి క్లారిఫికేషన్ యిస్తే కోదండరెడ్డి గారిని పిలిచి అడగండి కోదండరెడ్డిగారు, ఆయనకు ఎవరు ఆ ఇన్ఫర్మేషన్ యిచ్చారో అడగండి కోదండారెడ్డి గారిని ఎవరు ఇన్ఫర్మేషన్ యిచ్చారని అడగండి? కోదండారెడ్డి గారికి నేను యిచ్చాను అని చెప్పితే వాస్తవంగా ఆయనను నామీద రేజ్ చేయమనండి. మళ్లీ 284 కు అక్కడికి సమాధానం యిస్తాను. *** కాని, నేను నీమీద ఏమీ ఆస్పర్షన్స్ చేయటం లేదు. ఆయన పేరు పేరు తీసి అమ్మను తిట్టనురా అని ఏదో తిడుతున్నారు. మేము ...ంత్రులం అయినా మాకు వాక్కు లేదు. కాబట్టి, యీ చట్టప్రకారం ఏదైనాగాని, డిపార్ట్మెంటల్ ఎక్షన్ తీసుకుంటె కనక వారు మంత్రులకు అట్రిబ్యూట్ చేసి, ఆస్పర్షన్స్ చే.. మేము ప్రభుత్వాన్ని నడపలేము - మా వల్ల కాదు. కాని పొరపాటున ఎలా చేస్తే దయ .. మీకు నమస్కారం చేసి In prote... of it, I am sitting - Whate..r he speaks, whether it is expunged or not.

శ్రీ పి. శివారెడ్డి:- గౌరవ హోం మంత్రి గారే కాదు, యీసభలో .. 294 మంది గౌరవసభ్యులకు హృదయపూర్వకంగా, మనసావాచా అవకాశం ... I .. prepared to reply. There is no need to hide anything. If at all I comitted any mistake that I have committed that Mist..e.

*** Expunged as ordered by the chair.

కాకపోతే చేయలేదు అని చెప్పుతాను. నాకుటుంబసభ్యుల మీద నా బంధవుల మీద ఎవరు ఏమి ఆరోపణలు చేయదలచుకున్నా యీ గౌరవసభ్యుల 294 మందికి సదవకాశం....

(ఇంటరప్షన్)

ఛైర్మన్:- గౌరవ హోం మినిష్టరుగారు - వారు మాట్లాడుతూ ఛైర్మన్ పైన ఇద్దరిమధ్య *** అనే మాటగా మాటల సందర్భంలో అన్నమాట సర్యైంది కాదు. దాన్ని నేను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. తరువాత, రెండవది, మరొక్కసారి చెప్పుతున్నాను -

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- మీరు స్పీకర్ - మీకు ఎక్స్‌పంజ్ చేసే అధికారం వున్నది. కాని కేవలం ఎక్స్‌పంజ్ చేసి వురుకుంటె కాదు. What is the action you are taking? Can a Minister give a direction to the Chair? I have been hearing continuously. What is the patience? *** అనే దాన్ని బయట రూమ్‌లో కూర్చుని మూడుసార్లు విన్నాను. విని, సభలోకి వచ్చాను. వాట్ యీజ్ ద పేషెన్సు? మీరు నిస్సహాయంగా వుండడానికి వీలు లేదు. నీకు వున్న సర్వాధికారాలను ఉపయోగించుకొవాలి. మీరు ప్రభుత్వాన్ని మందలించాలని మనవి చేస్తున్నాను.

ఛైర్మన్:- థాంక్యూ - నేను మరొక్క మాట చెప్పుతున్నాను. 284కి సంబంధించని మాట, ఏ ఒక్క మాట వున్నా దాన్ని ఎగ్జామిన్ చేసి, దానికి సంబంధించిన మాట కాకుంటే రికార్డులో నుంచి తొలగిస్తున్నాను అని రెండవ సారి చెప్పుతున్నాను. 11.20 నిమిషాలకు స్టేట్‌మెంట్ కంప్లీట్ చేసినా చేయకపోయినా నేను హౌసును ఎడ్జరన్ చేస్తాను టీ బ్రేక్ గురించి - చెప్పండి.

శ్రీ పి. శివారెడ్డి:- అంతేకాదు అధ్యక్షా, నేను ఎక్స్‌ప్లానేషన్ యిచ్చేటప్పుడు ఆయన ఏమన్నారు ......

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, వివాంట్ ఎ స్పెసిఫిక్ రూలింగు ఫ్రంది ఛైర్ మినిస్టర్లమధ్య, గౌరవసభ్యుల మధ్య *** మీ యిష్టం వుంటే, మీ యిష్టం వచ్చినట్లు చేయండని హోం మినిష్టరుగారు వ్యక్తం చేస్తే మీరు నిస్సహాయంగా వుండడానికి వీలు లేదని మనవి చేస్తున్నాను. వాట్ యీజ్ యువర్ రియాక్షన్? వాట్‌యీజ్ ది రియాక్షన్ ఆఫ్‌ది ఛైర్? ....

ఛైర్మన్:- విద్యాసాగరరావు గారూ నేను మీరు అనుకున్నంత నిస్సహాయ పరిస్థితిలో లేను. లేకపోతే, మీ దయనో, వారి దయనో కోరడంలేదు. నేను ఆల్‌రెడి చెప్పాను. ఇది మంచి పద్ధతి కాదని చెప్పాను - కూర్చొండి.

*** Expunged as ordered by the chair.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరు, హోం మినిష్టరుగారు మాట్లాడుతూ అమాట అని దాని వెంటనే ఒక మాట కూడా అన్నారు. "నేను ఛైర్మెన ఎలాంటి ఆస్పర్షన్స్ వ్యక్తం చేయడం లేదని" - అయినప్పటికీ కూడా తమరు దాన్ని రికార్డు లోకి పోకూడదు అన్నారు. యువర్ జడ్జిమెంటు యీజ్ ఫైనల్. అయిపోయింది. విద్యాసాగరరావుగారు ....

ఛైర్మన్:- అది కాదు; రోశయ్యగారూ, ఇప్పటికి మళ్ళీ చెప్పుతున్నాను - 284కు సంబంధించినంతవరకు కోదండరెడ్డిగారు ఏ అలిగేషన్ తప్పు ఏదీ రికార్డులోకి పోదు. మాట్లాడినా రికార్డులోకి పోదు. అటు అయినా, యిటు అయినా.

శ్రీ కె. రోశయ్య:- విద్యాసాగరరావుగారు ఛైర్‌ను నిస్సహాయ స్థితిలో వుంది, మీరు యిట్లా వుండకూడదు అంటే దాని పరమార్థం ఏమిటో - మీరు ఛైర్‌ను పట్టుకుని (శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు నుద్దేశించి) ఎన్నిసార్లు ఏమి మాట్లాడుతున్నారో దయచేసి ఒకసారి రికలెక్టు చేసుకొండి. డిఫైచేస్తూనే, ఛైర్ ప్రెస్టీజ్ పెంచుతున్నామా? ఏమిటి మీరు ఆలోచించండి.

ఛైర్మన్:- ఛైర్ నిస్సహాయ స్థితిలో లేదు. నేను నిస్సహాయున్ని కాదు. కూర్చోండి ....ఎప్పుడు ఏది అయినా అవసరం వుంటే, మీ అడ్వయిజ్ తీసుకుంటాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ధన్యవాదాలు.

శ్రీ పి. శివారెడ్డి:- అధ్యక్షా, ఈ సందర్భంగా మాట్లాడుతూ హోం మినిష్టరు గారు కొన్ని వ్యాఖ్యలు చేశారు *** అన్నారు .....

ఛైర్మన్:- అది రికార్డులోకి రాదు.

శ్రీ పి. శివారెడ్డి:- *** అన్నారు ఆయన హోం మినిష్టరుగారు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో మేము ప్రజాప్రజాప్రతినిధిగా ...

Chairman:- I am also concerned about your justifying your statement.

Sri P. Shiva Reddy:- I will come out with a specific notice on the allegations I would like to make on the Home Minister. ప్రస్తుతం కోదండరెడ్డిగారి గురించి మాట్లాడమంటున్నారు నాకు తెలుసు. ఈనాడు అదేవిధంగా చేస్తే అభ్యంతరంలేదు. ఎందుకంటే యీనాడు పోలీసు స్టేషన్ ప్రక్కన కానిస్టేబుల్ ముందు బాంబులు వేస్తుంటే, ఏ ధైర్యంతో చేస్తారు? రేపు పొద్దున ఆయనకు కూడా చెప్పమనండి - నాకు అభ్యంతరంలేదు. కోదండ రెడ్డిగారు ఆయన,

*** Expunged as ordered by the chair.

యీ ప్రాంతవాసి కాదు. యాచారం గ్రామ వాసి. బిఎన్‌రెడ్డి అనే వ్యక్తి రైసు మిల్లులో డ్రైవరుగా పనిచేస్తూ ఈనాడు ఏదో పొరపాటున తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలకు వున్న అసంతృప్తితో, అసమ్మతితో శాసనసభ్యుడై కోట్లాది రూపాయలు ఆస్థులు గడించిన విషయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- పాయింటు ఆఫ్ ఆర్డర్ - కోదండరెడ్డిగారు ఏదో సందర్భంగా శ్రీ పి. శివారెడ్డిగారిపై ఆరోపణలు చేయడం జరిగిందని. ఆ ఆరోపణలకు జవాబు చెప్పడానికి వారికి అవకాశం యిచ్చారు. అంతేగాని, మీరు ప్రత్యామ్నాయం మళ్లీ కోదండరెడ్డిపై ఆరోపణలు చేసే అవకాశాన్ని మాత్రం ఆయనకు యివ్వడం జరగలేదు. ఏ పరిస్థితుల్లో ఏమిటి వుండె, ఏ పరిస్థితుల్లో శాసనసభ్యుడుగా ఎన్నిక అయ్యాడు - వాట్ యీజ్ దిస్.

చైర్మన్:- ఐ ఎగ్రి విత్ యు.

శ్రీ పి. శివారెడ్డి:- అంతేకాదు, యీనాడు జీవన్‌రెడ్డి గారు పాపం నేను మాట్లాడితే మాట్లాడుతూ అన్నారు. అందరూ వారికి 100 సంవత్సరాల చరిత్ర వున్నది. మేము ప్రభుత్వ పరంగా నిష్పక్షపాతంగా వుంటామన్నారు. నేను 11 సంవత్సరాలుగా శాసనసభ్యునిగా వుంటూ యీ ప్రభుత్వ పరంగా ఒక్క నయాపైస కూడా మెడికల్ బిల్లు డ్రాచేయలేదు. జీవన్‌రెడ్డిగారు 6,400 రూపాయలు....

(ఇంటరప్షన్)

చైర్మన్:- ది హౌస్ యీజ్ అడ్జరన్ ఫర్ 15 మినిట్స్

(సభ ఉదయం 11-20 గం"లకు వాయిదా పడినది)

సభతిరిగి ఉదయం 11-38 గం. లకు సమావేశమైనది

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభాకార్యక్రమము

శ్రీ పి. శివారెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా, నాకు అవకాశం కావాలి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా,

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మిష్టర్ స్పీకర్:– 25 నిముషాల టైమ్ తీసుకొని మరలా గొడవ చేస్తున్నారు ఇంక ఎవరూ లేరనుకున్నారా? ఇప్పుడు అవన్నీ తీసుకుంటే, నాన్ అఫిషియల్ రిజొల్యూషన్ సంగతి ఏమిటి? 25 నిముషాలు ఆల్‌రెడీ అయిపోయింది. ఇప్పుడు ఆ సబ్జెక్ట్ తీసుకునేది లేదు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఐ బెగ టు మూవ్....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

శ్రీ పి. శివారెడ్డి:– అధ్యక్షా, అధ్యక్షా, నాకు ఎక్స్‌ప్లనేషన్ చెప్పే అవకాశం కావాలి.

మిష్టర్ స్పీకర్:– మీది అయిపోయింది. ఐ యాం అస్కింగ్ టు మూవ్ ది డిమాండ్స్.

శ్రీ పి. శివారెడ్డి:– కంప్లీట్ కాలేదు. తమరు యిచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోలేను.

మిష్టరు స్పీకరు:– అరగంట అయిపోయింది. ఇప్పటికే అంటున్నారు"వారిద్దరిదేనా మరొకటి పట్టించుకోరా"అని.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– అధ్యక్షా, మాకు అవకాశం కావాలి. Do you want to run the మిష్టర్ స్పీకర్: దయచేసి వినండి. non-official business or not .... If you demand like this, again I will adjourn.

## 1993–94 సంవత్సరానికి బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన

### అభ్యర్థన నెం. XX –వైద్య, ఆరోగ్య సర్వీసులు.

Sri K. Rosaiah(Minister for Finance): Sir, on behalf of Chief Minister, I move:

That the Government be granted a sum not exceeding రూ.491,48,63,000/- under Demand No. XX - Medical and Health Services.

Mr. Speaker: Demand moved.

(Pause)

All the cut motions are deemed to have been moved.

Mr. Speaker All the cut motions are deemed to have been

DEMAND No. XX - MEDICAL AND HEALTH SERVICES - Rs.491,48,63,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

ఉస్మానియా హాస్పిటల్‌లో అల్ట్రా సౌండ్ మిషను చెడిపోయి రెండు సంవత్సరాలు దాటినా బాగు చేయని దానికి, మిగతా పరికరాలు చెడిపోగానే బాగుచేయించని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

నల్లగొండ జిల్లా నకిరేకల్ పి.హెచ్.సి. అప్ గ్రేడ్ చేయమని ఎన్నిసార్లు చెప్పినా, విజ్ఞప్తులు యిచ్చినా చర్య తీసుకొని దానికి.

Sri N. Chandra Babu Naidu:- Sir, I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For not maintaining X Ray and other esential equipment in proper working condition in the State of Andhra Pradesh.

Sri N. Yethiraja Rao:- Sir, I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

In protest of the tardy implementation of the school health programme in the State of Andhra Pradesh.

Sri L.B. Dukku:- Sir, I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For failure to implement low cost sanitation in small and medium towns in the State of Andhra Pradesh.

Sri K. Appala Naidu:- Sir, I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For not able to provide industrial labour proper and adequate medical fecilities in the State of Andhra Pradesh.

Sri M.V. Krishna Rao:- Sir, I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

In protest of making ineffective the Andhra Pradesh Vaidya Vidhana parishad in the State.

Sri K. Subbarayudu:- Sir I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For not banning the evil of private practise among the Government doctors in the state forcing the people to pay twice for the service he is receiving.

Sri P. Indra Reddy:- Sir I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For not effectively attempting to arrest the spread of Acquired Immuno-Deficiency Syndrome in the State of Andhra Pradesh.

Sri M.B. Chowhan:- Sir, I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

రాష్ట్రంలోని హాస్పిటల్స్‌లో పి.హెచ్. సి.లలో ఖాళీగావున్న డాక్టర్ పోస్టుల్ని భర్తీచేయడానికి, క్రొత్తప్రాంతాలకు హాస్పిటల్స్ మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri P. Narayanaswamy Naidu:- Sir, I move..

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For not gearing up the Medical services in the State and making it responsible peoples needs.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

In protest of bringing back the decease of Malaria in the State of Andhra Pradesh with a vengence.

Sri D. China Mallaiah:- Sir, I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

బొమ్మనపల్లిలో పి.హెచ్.సి. సెంటర్‌ను మంజూరు యివ్వమంటే యివ్వబడనందుకు, బోయినిపల్లి, సర్సిల్ల, మండలాలలాంటిచోట మండలానికి 3 పి.హెచ్.సి. సెంటర్లు యిచ్చి వేరొకచోట యివ్వబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

రాష్ట్రంలో అనేక హాస్పటల్స్‌లలో వున్న అనేక డాక్టర్ల ఖాళీలు, అదేవిధంగా మహిళా డాక్టర్ల నియామకం కూడ చేయబడనందుకు నిరసనగా.

Sri A. Sudershan:- Sir, I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For not providing even a reasonable medical facility in the rural areas of the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For taking a lienient attitude and not effectivity and speedily bringing to book offenders under the Narcotic Drugs and psychotropic Substances Act in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిపై ఎంక్వైరీ చేసి కొంతమంది సిబ్బందిని వెంటనే బదిలీ చేయమని, చర్యతీసికోమని కోరినను [illegible] ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం భీమలాపురం గ్రామములో ఆసుపత్రి ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

భద్రాచలం నియోజకవర్గములోని ఆరోగ్య కేంద్రాలుగా ఉన్న చింతూర్, [illegible] పల్లి, వెదిరె, పెరూర్. చర్ల మండలములో డాక్టర్లు లేరని ఫిర్యాదు చేసినప్పటికి చర్య తీసికొన నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గములోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రులలో డాక్టర్లు పనివిధానం మార్పు లేక, ప్రజలు యిబ్బందులకు గురి అవుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గములోని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగావున్న ఫార్మసిస్టు, స్టాఫ్‌నర్సుల ఖాళీలు భర్తీ చేయునందుకు, మందులు సరిగా సప్లయి చేయునందుకు నిరసనగా.

Sri M. Raghuma Reddy:- Sir, I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For failing to provide proper post operative care to people who offer themselves for family planning operations.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For not preventing the spread of Malaria in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For failing in the eradication of the dreaded lepresy disease for the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For failing to prevent death to children from Japaness Encephalites in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For failing to provide the poor people of the State with an health insurance scheme.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For not properly attending to the health hazard caused due to the excess of dead bodies, claimed and unclaimed in the mortury of the Osmania General Hospital.

Sri D. Rajagopal:- Sir, I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్‌నర్సుగా పనిచేస్తున్న జాన్సీరాణి ఆచంట ఎం.యల్.ఎ. అవమానించి, దుర్భాషలాడినందుకు ఫిర్యాదు చేస్తే యింతవరకు వైద్యవిధాన పరిషత్ కమీషనరు అమెపై ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

కళ్ల ఆపరేషనుకు ఉపయోగపడే ఆపరేటింగ్ మైక్రో స్కోప్ నల్లగొండ జిల్లా ఆసుపత్రికి అమర్చని దానికి.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో సరయిన మందులు. కనీస సౌకర్యాలు, వసతులు సరఫరా చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

ఎర్రుపాలెం మండలము, బనిగెండ్లపాడు గ్రామంలో 30 పడకల హాస్పిటలును నిర్మించి 5 సం.లు పైగా అయినా అవసరమైన డాక్టర్లను, సిబ్బంది, మందులు, యితర పరికరాలు సమకూర్చి ప్రారంభించనందుకు నిరసనగా.

319 Sri P. Ashok Gajapathi Raju:- Sir I move.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For not preventing animals like dogs, pigs and snakes, etc., from being regular visitors to our Government Hospitals in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For not preventing the sale of spurious drugs in the State of Andhra Pradesh despite the fact that this unscrupulous activity has claimed inocent lives.

To reduce the allotment of Rs. 491,48,63,000/- for Medical and Health Services by Rs.100/-

For neglecting health and sanitation resulting in a breakout of gastre entrities in the State of Andhra Pradesh.

సభాకార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- ఈ రీతిగా గొడవ చేస్తే మీకు అవకాశం రాదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఈ విధంగా చేస్తే నేను మీ రెస్క్యూకి రాను. నేను యివ్వను. ఇచ్చినంతమటుకు యిచ్చాను. ఒక్క నిముషం కూర్చోండి. మీ అలవాటు నాని ఒక్క నిముషం కూర్చోండి. డిప్యూటీ లీడర్‌గారూ, మీకే చెబుతున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా.

శ్రీ పి. శివారెడ్డి:- అధ్యక్షా, మమ్మల్ని తిట్టారు.

మిస్టర్ స్పీకర్:- మీరు ముందు కూర్చోండి. You should not demand like this. లోపల ఒకమాట బయట ఒకమాట మాట్లాడవద్దు.

శ్రీ పి. శివారెడ్డి:- అధ్యక్షా.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:- నామాట విని కూర్చోండి. మీ అలవాటు మానుకోండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఒక సభ్యుని పైన చేసిన ఆరోపణల విషయంలో రూల్ 284 క్రింద మాట్లాడడానికి అవకాశం యిచ్చారు. బిజినెస్ కూడా కొనసాగాలి. ప్రతిపక్షం వారు యింతటితో ఆపవలసిందిగా కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, మైక్ యివ్వండి.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా.

మిష్టర్ స్పీకర్:- ఐ కెనాట్ హెల్ప్. రిక్వెస్టు చేసి చెబుతున్నాను. ఎవరినీ ఎవరూ భయపెట్టే అవసరం లేదు. నేను మరలా చెబుతున్నాను. I have to name if nobody sits. 304 లు కూడా పోస్టుపోన్ అవుతున్నాయి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మైక్ యివ్వండి.

Mr. Speaker:- Mr. Speaker:- I am not going to give you mike

శ్రీ పి. శివారెడ్డి:- అధ్యక్షా, ఎక్స్‌ప్లనేషన్‌కు అవకాశం కావాలి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మైక్ కావాలి.

మిష్టర్ స్పీకర్:- ఐ కె నాట్ హెల్ప్. కూర్చోండి. మరలా 20 నిముషాల టైమ్ వేస్టు చేసేలా వున్నారు. మీకు మైక్ ఎందుకు? మీకు మంచిపేరు వుంది. కూర్చోండి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- సర్, సర్, మాది మేజర్ ప్రతిపక్షం.

మిస్టర్ స్పీకర్:- మీరు డెప్యూటీ లీడర్ అయివుండి మాట వినడం లేదు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- మైకు కావాలి.

మిష్టర్ స్పీకర్:- నలుగురు ఒకేసారి లేస్తే మైక్ రాదు. అందరూ కూర్చోండి. మైక్ యిస్తాను. మీరు బిజినెస్ నడవనివ్వడం లేదు. ఈ అలవాటు మానుకోవాలి. 304 లు ప్రతిరోజు పోస్టుపోన్ అవుతున్నాయి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- మీరు కోపంగా వుంటే ఎలా అధ్యక్షా. మీరు మమ్మల్ని కోపగించకండి. ఒక సభ్యుని మీద ఆరోపణ వచ్చినప్పుడు. ఎక్స్‌ప్లనేషన్ యిచ్చుకోవాలి కదా. రూల్ 284 క్రింద వారు మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్:- మరి అలాయితే పాడు అలవాటు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఆ సభ్యుడు తన రిప్లయ్ పూర్తి చేయలేదు. అతను ఎక్స్‌ప్లనేషన్ యిచ్చుకోవడానికి 5 నిముషాలు టైమ్ యివ్వండి. అతను పూర్తి చేస్తాడు. అతని మీద ఆరోపణలు చేసినప్పుడు.....

మిస్టర్ స్పీకర్:- ఒక్క మాట చెబుతాను. 25 నిముషాలు టైమ్ యిచ్చిన తరువాత, మరలా అడగడం బాగాలేదు. ఇతర బిజినెస్‌కు ఛాన్స్ యివ్వాలి. వారు చెప్పినంత వరకు చెప్పారు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- 5 నిముషాల్లో ఖచ్చితంగా ముగిస్తారు. అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- ఒకరి మీద ఒకరు ప్రత్యారోపణలు చేస్తూ ఎంత సమయం తీసుకుంటారు?

శ్రీ యం. రఘుమారెడ్డి:- 5 నిముషాలు.

శ్రీ ఏ. శివారెడ్డి:- తమరు అవకాశం యివ్వాలి....

మిస్టర్ స్పీకర్:- శివారెడ్డికి పర్మిషన్ యిచ్చాము, వారు మాట్లాడారు. నాన్ అఫిషియల్ బిజినెస్ తీసుకోవాలా, వద్దా?

శ్రీ యం. రఘుమారెడ్డి:- 5 నిముషాలు చాలు.

మిస్టరు స్పీకర్:- నేను యివ్వడం లేదు. స్టేట్ మెంట్ చదవడానికి 25 నిముషాల టైమ్ ఎవరూ యివ్వరు. నేను యిచ్చాను. I cannot help, if you demand like this, again I will adjourn.

శ్రీ టి. సీతారాం: వారిని కంప్లీట్ చేయనీయండి.

మిస్టర్ స్పీకర్:- మీరు మాటిమాటికీ ఈ విధంగా చేస్తే నేను సభను ఎడ్జర్న్ చేసి వెడతాను. డిమాండ్స్ కూడా మూవ్ అయినాయి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, 5 నిముషాలు చాలు.

మిస్టర్ స్పీకర్:- నేను ఎలా చేయను.

శ్రీ యం. రఘుమారెడ్డి:- 5 నిముషాల లోపే ముగిస్తారు.

శ్రీ పి. శివారెడ్డి:- నా స్టేట్ మెంట్ పూర్తి కాకుండా మధ్యలో యింటరప్ట్ చేశారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ప్రధాన ప్రతి పక్షానికి ఒక విజ్ఞప్తి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- 5 నిముషాలు చాలు.

శ్రీ జె. కె. రెడ్డి:- అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- వాట్ కెన్ ఐ డు? 50 నిముషాలపాటు జరిగాయి. సిద్ధాంతం తప్పకూడదు. సిద్ధాంతానికి వ్యతిరేకంగా పోవడం బాగాలేదు. ఇప్పుడు నాన్ అఫిషియల్ రిజొల్యూషన్‌కు పోతున్నాను. 304 లు పోస్ట్‌పోన్ అయినాయి. 11.20 తరువాత ఎవరికీ యిచ్చేది లేదు. మీరు డిమాండ్ చేయకూడదు. 304 లు రేపటికి పోస్ట్‌పోన్ అవుతున్నాయి.

డాక్టర్ పి. శివరామకృష్ణారావు:- అధ్యక్షా, 304 తీసుకోవాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- 5 నిముషాలు యివ్వండి. ఎలిగేషన్స్‌కు సభ్యుడు ఎక్స్‌ప్లనేషన్ యిస్తారు. డిస్కషన్ వద్దు.

మిస్టర్ స్పీకర్:- నేను యివ్వడంలేదు, నేను యివ్వను. 304 కూడా యివ్వడం లేదు. నేను నాన్ అఫిషియల్ రిజొల్యూషన్ తీసుకోబోతున్నాను.

(ఇంటరప్షన్స్)

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:- అధ్యక్షా, 304 తీసుకోవాలి.

మిస్టర్‌స్పీకర్:- యు షుడ్ నాట్ డిమాండ్. నో. నేను మైక్ యివ్వను.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, మైక్.

మిస్టర్ స్పీకర్:- నో మైక్.

శ్రీ పి. శివారెడ్డి:- అధ్యక్షా, సాంప్రదాయాలు వున్నాయి.

మిస్టర్ స్పీకర్:- 304 కూడా తీసుకోవడం లేదు. 11.20 అయినాక యింకొక నోటీసు యిస్తే తప్ప ఎలా చేయను. నేను డెప్యూటీ లీడర్ రఘుమారెడ్డి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. 304 కూడా తీసుకోవడం లేదు. అర్థం చేసుకోండి. మీరందరినీ నాతో సహకరించవలసిందిగా కోరుతున్నాను. నాన్ అఫిషియల్ రిజొల్యూషన్ ఎవరు మొదలుపెడతారు?

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:- అధ్యక్షా, ఈ 304 తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఇది చాలా ముఖ్యమైనది.

(శ్రీ పి. శివారెడ్డి తమకు అనుమతి యివ్వవలసిందిగా కోరుతూ తమ సీటును వదలి ముందుకు వచ్చి నిలబడ్డారు)

అధ్యక్షా, నా మీద ఆరోపణలు చేసినప్పుడు, ఎక్స్‌ప్లనేషన్ యిచ్చుకునేందుకు తమరు అవకాశం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:- ఐ హావ్ టు నేమ్ యిఫ్ నోబడీ సిట్స్. మీ యిష్టం వచ్చినట్లు చేస్తున్నారు. నేను డెప్యూటీ లీడర్‌ను కూడా రిక్వెస్ట్ చేశాను. ఇది మంచి పద్ధతి కాదు.

శ్రీ పి. శివారెడ్డి:- నన్ను యింటరప్ట్ చేశారు. 11 సంవత్సరాల చరిత్రలో నేను ఎప్పుడూ అడగలేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగినా, అడగకపోయినా రూల్స్ తప్పకూడదు. మీకు ప్యానల్ స్పీకర్ పురుషోత్తంరావుగారు సమయం యిచ్చినా ఉపయోగించుకోలేదు. 11.20 దాటి పోయింది. మరలా నోటీసు యిచ్చి రండి. యిప్పుడు నేను ఎలా చేయడం లేదు.

శ్రీ పి. శివారెడ్డి:- అధ్యక్షా, ఇది అన్యాయం.

మిస్టర్ స్పీకర్:- నేను డెప్యూటీ లీడర్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను. నేను ఇది యివ్వడం లేదు, 304 కూడా యివ్వడం లేదు. శివరామకృష్ణారావు గారికి కూడా చెబుతున్నాను. నేను ఎవరికి యివ్వడం లేదు.

శ్రీ పి. శివారెడ్డి:- అధ్యక్షా, నేను చెప్పేది వినండి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మేము వాకౌట్ చేయబోతున్నాము. ఇప్పుడయినా చెప్పుకోవడానికి మైక్ యివ్వండి.

శ్రీ పి. శివారెడ్డి:- ***

మిస్టర్ స్పీకర్:- ఇట్ విల్ నాట్ గో ఆన్ రికార్డ్.

శ్రీ పి. శివారెడ్డి:- అధ్యక్షా, కొంచెం పేషెన్స్‌తో వినండి. ఎస్కార్డ్ కూడా యిప్పించరా?

మిస్టర్ స్పీకర్:- నాకు పేషెన్స్ వుంది.

శ్రీ పి. శివారెడ్డి:- హోం మినిష్టర్ తమ్ముడికి, బంధువులకు కూడా ఎస్కార్ట్ పెట్టారు. నాకు ఎస్కార్ట్ యివ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్:- 304 కూడా పోస్ట్‌పోన్ అయింది. ఇలా గొడవచేస్తే హౌస్ ఎలా నడవాలి? డెప్యూటీ లీడర్‌కు దయతలచి మైక్ యిస్తున్నాను.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఒక గౌరవసభ్యుని మీద, అతడు హౌస్‌లో లేనప్పుడు మరొక గౌరవసభ్యుడు విమర్శలు చేసినందుకు, వ్యక్తిగతంగా అతని క్యారక్టర్‌ను ఎస్సాసినేషన్ చేసినందుకు, రూల్ 284 క్రింద ఎక్స్‌ప్లనేషన్ చెప్పడానికి అనుమతిని యిచ్చినా, రూలింగ్ పార్టీ వారు, ముఖ్యంగా హోం మినిష్టర్ గారు అడ్డు తగిలి

*** Expunged as ordered by the chair.

ఎక్స్‌ప్లనేషన్‌ను పూర్తిగా చెప్పనివ్వలేదు. ప్యానల్ స్పీకర్‌గారు సభను ఎడ్జర్న్ చేసిన తరువాత మరలా ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి 5 నిముషాలు సమయం కావాలని అడిగాము. వ్యక్తిగతంగా ఛార్జెస్ చేసినప్పుడు. ఎక్స్‌ప్లనేషన్ యివ్వడానికి అవకాశం యివ్వనందుకు *** మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

మిష్టర్ స్పీకర్:- ఇప్పుడు నాన్ అఫిషియల్ రిజొల్యూషన్.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:- అధ్యక్షా, రిజొల్యూషన్ కంటే ముందు 304 తీసుకోవాలి.

శ్రీ కె. మదన్ మోహన్ రెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశం.

మిష్టర్ స్పీకర్:- అటు, ఇటు ఎవరికి యివ్వను. ప్లీజ్. నాన్ అఫిషియల్ రిజొల్యూషన్ తీసుకుంటాము.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:- నో సర్.

మిష్టరు స్పీకర్:- ఐ యాం నాట్ గోయింగ్ టు గివ్ ఎనీబడి. నేను ఆల్‌రెడి సెషన్ తీసుకున్నాను. వారికి 5 నిముషాలు కూడా యివ్వలేదు. ఐ యాం నాట్ గోయింగ్ టు రిపీట్.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:- 5 రోజుల నుండి అవకాశం యివ్వడం లేదు.

మిష్టర్ స్పీకర్:- రేపు తప్పకుండా తీసుకుంటాను. వారికి యివ్వలేదు, మీకు యివ్వను.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:- ప్రజాస్వామ్యంలో మాకు మాట్లాడే హక్కులేదా? మేము మాట్లాడవద్దా?

Mr. Speaker:- If I give you (Congress Benches), an opportunity, then I am doing wrong to Opposition. రఘుమారెడ్డి గారికి యిటు, అటు ఎవరికీ యివ్వడం లేదని చెప్పాను. వారు ఒప్పుకున్నారు. మీరు ఒప్పుకోకపోవడం బాగా లేదు.

(ఇంటరప్షన్స్)

రేపు తీసుకుంటాను. మీకు విప్ ఎవరూ లేరా? ఎవరికి చెప్పాలో తెలియడం లేదు. వారికి పేషెన్స్ వుంది. మీకు పేషెన్స్ లేకపోతే ఎలా? ఐ మె పాస్ ఎ రిమార్క్. నేను వియర్

*** Expunged as ordered by the chair.

అనధికార తీర్మానము:
భూముల బినామీ లావాదేవీలన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశపెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

డెసిషన్ తీసుకోవలసి వుంటుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు: అధ్యక్షా, నాన్ అఫిషియల్ రిజొల్యూషన్ తీసుకు( బాగుంటుంది.

(డాక్టర్ పి. శివరామకృష్ణారావు పోడియం ముందుకు వచ్చారు)

డాక్టర్ పి. శివరామకృష్ణారావు:- అధ్యక్షా, 3 రోజులుగా రావడం లేదు.

(శ్రీ మహమ్మద్ జానీ, శ్రీ సి. వి. శేషారెడ్డి కలిసి/ డాక్టర్ పి. శివరామ కృష్ణారావు గారిని వారి సీటు దగ్గరకు తీసుకువెళ్ళి కూర్చోపెట్టారు.)

మిష్టర్ స్పీకర్:- అటు యివ్వకుండా, మీకు యివ్వాలా? 11.20 దాటి పోయింది. నేను మరొకసారి చెబుతున్నాను. 11.30 తరువాత రెగ్యులర్ బిజినెస్ కు రావాలని బిజినెస్ ఎడ్వైజరీ కమిటీలో డెసిషన్ తీసుకున్న తరువాత *** అని రఘుమారెడ్డి గారు చెప్పిన పదం రికార్డులోకి పోదు. 5 నిముషాలు సమయం కోరినా స్పీకర్ గారు సమయం ...నందుకు ** అనేది రికార్డులోకి పోదు. స్పీకర్ మీద *** అనేది వుండదు. *** ... రికార్డులోక పోదు.

## అనధికార తీర్మానము

భూముల బినామీ లావాదేవీలన్నింటిని అరికట్టుటకు లొసుగు లన్నింటిని సరిదిద్దుతూ భూ గరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభా ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

11.50 ఉ. శ్రీ కె. వి. నర్సిరెడ్డి:- (గురజాల) అధ్యక్షా, ల్యాండ్ సీలింగ్ యాక్టును సమర్థవంతంగా అమలు పరచేదానికి ఈనాడు ఉన్నటువంటి లోపాలను సవరణ చేసి ప్రభుత్వం తగినటువంటి సవరణలద్వారా ల్యాండ్ సీలింగ్ యాక్టుద్వారా పేదలకు మిగులు భూములను పంపిణీ చేసేదానికి ఈ హౌసు రికమెండు చేసేదానిని నేను సమర్థిస్తున్నాను. భూ సంస్కరణలు మొట్టమొదటగా భారత దేశంలో ఆనాడు ప్రియతమ నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధి తీసుకు వచ్చి దేశంలో తర తరాలుగా ఉన్న పేదలకు భూమి పంపిణీ చేసిన ఘనత కాంగ్రెసు పార్టీ ప్రధానిగా ఉన్న శ్రీమతి ఇందిరాగాంధికే దక్కింది. ఆనాడు మన రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రిగా ఉన్న పి. వి. నరసింహారావు గారు ఈ ల్యాండ్ సీలింగ్ యాక్టుని రిఫారమ్స్‌ను మొట్టమొదట మన రాష్ట్రంలో అమలు చేసి సమర్థవంతంగా చట్టాన్ని చేయడం ద్వారా అనేకమంది పేదలకు మిగులు భూములుగా ఉన్న భూమిని పంపిణీ చేసింది కూడా కాంగ్రెసు పార్టీ అని మనవి చేస్తున్నాను. ఈ రకంగా భారత దేశంలో ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. అలాంటి పరిస్థితులలో ఎక్కువ మంది రైతుకూలీలు జమీందారి విధానాన్ని రద్దు చేసి వారి దగ్గర

*** Expunged as ordered by the chair.

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

ఉన్న భూమి ప్రభుత్వం తీసుకుని ల్యాండ్ సీలింగ్ ద్వారా లభించిన భూమి పేదవారికి పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పేదవారిని ఆదుకుందని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా భూ సంస్కరణ అమలుపరచడం ద్వారా వారికి ఇచ్చిన భూములను అభివృద్ధి చేసుకునే దానికి లెవల్ చేయడానికి, భూమి కోతపడకుండా ఉండే దానికి భూమికి కావలసిన నీటి సదుపాయాలు కల్పించేదానికి కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం అనేక రకాలయిన ఋణాలను పేదలకు అందించి వారికి ఇచ్చిన భూమిని సద్వినియోగం చేసుకుని తద్వారా మనకు అవసరమయిన ఆహార ధాన్యాలను, ఇతర పంటలను కూడా పండించి మన దేశాన్ని స్వయం సంపృద్ధి దిశగా ఉత్పత్తి చేసేదానికి సహాకారం చేశారని మనవి చేస్తున్నాను. ఈ రకంగా భూసంస్కరణలలో ఏవయినా లోపాలు ఉన్నట్లయితే మా ప్రభుత్వం దానికి కావలసిన ఎమెండుమెంట్లు చేసి దానిని పకడ్బందీగా సమర్థవంతంగా అమలు పరచి ఇంకా ఏమయినా కొత్తగా భూములు లభించినట్లయితే చట్టం ద్వారా వచ్చిన భూములను పేదలకు పంపిణీ చేసి వారిని ఆదుకుందని మనవి చేస్తున్నాను. ఈ రకంగా భూ సంస్కరణల ద్వారా భూములమీద సీలింగు ఏర్పాటు చేయడం జరిగింది. అర్బన్ ప్రాపర్టీస్ మీద కూడా సీలింగు ఉంటే బాగుంటుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. భూసంస్కరణ మంచిదే. ఈ నాడు రష్యాలో కూడ భూమి కమతాలు, చిన్న కమతాలు ఉంటే అభివృద్ధి కాదు. ఎక్కువ పంటలు పండించేదానికి అవకాశం లేదు. ట్రాక్టర్లు, మెకనైజ్డ్ సిస్టం ద్వారా ఈ రకంగా పంటల ఉత్పత్తి తగ్గిందని మళ్లీ కూడా పునరాలోచనలో పడింది. మన దేశంలో కూడా చిన్న కమతాలు ఉన్నప్పుడు. జనాభా ఎక్కువ కలిగిన భారతదేశంలో ఎక్కువ పంటలు పండించే దానికి యాజమాన్యం సక్రమంగా చేసి దేశానికి అవసరం అయ్యే తిండి గింజలను ఆహార దాన్యాలను పండించే అవకాశం ఉంటుంది ఈ పాలసీలో సోషియో ఎకనామిక్ కండిషన్ పెట్టుకుని ఆనాడు భారత దేశంలో శ్రీమతి ఇందిరాగాంధి భూసంస్కరణలు అమలు జరపడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈనాడు కూడా మన ముఖ్యమంత్రి రైతు కుటుంబం నుంచే వచ్చిన విజయభాస్కర రెడ్డి గారు రైతుల యొక్క కష్టసుఖాలు తెలిసిన వారు కనుక అనేక ఎకరాలు ఒకే కుటుంబంలో ఉంటే సక్రమంగా యాజమాన్యం చేయులేక బీడుగా పడి ఉన్నట్లయితే తద్వారా రాష్ట్రానికి దేశానికి నష్టం జరుగుతుందని ఆ రకంగా లేకుండా మిగులు భూములు పేదలకు పంపిణీ చేసి వారికి అవసరమయిన నిధులు లోన్ల ద్వారా సమకూర్చి అధిక పంటలు పడించి మన రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ప్రభుత్వానికి సహాయంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. భూసంస్కరణలు అమలు జరిగే విధానంలో ల్యాండ్ సీలింగ్ యాక్టును అవసరమయిన మార్పులు, చేర్పులు, చేసి కోర్టులలో ఉన్న కేసులను కూడా ఎమెండుమెంటు యాక్టులోకి తీసుకునస్తే తద్వారా ఏమయినా మిగులు లభించినట్లయితే మా ప్రభుత్వం తప్పకుండా పేదలకు పంపిణీ చేసి వారికి అవసరమయిన నిధులు కూడా మంజూరు చేస్తుందని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందులకు మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను.

అనధికార తీర్మానము :
భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ట పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

శ్రీ మహ్మద్ రజబ్ అలీ:- అధ్యక్షా, ఈ అనధికార తీర్మానం నేను బలపరుస్తూ కొన్ని విషయాలు తమరి ద్వారా ప్రభుత్వానికి తెలుపుకున్నాను. భూసంస్కరణ అన్నది ఈ కాలం ఎంతో అవసరం ఉందని చెప్పి శాసన సభలో అనేక పర్యాయాలు ఈ విషయాలు చర్చకు వచ్చినప్పుడల్లా ఆత్రుతను మాత్రం ప్రభుత్వం కనపరుస్తున్నది కానీ కార్యాచరణ వచ్చేసరికి నత్తగుల్ల నడకన్నా నడుస్తున్నది. అంతే కాకుండా భూ సంస్కరణ అమలు పరచాలని ఆనాడు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ తరువాత రెండయింది మూడయింది ఏదయినా కానీ మొత్తం దున్నేవాడిదే భూమి అన్న నినాదం భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర మహా సభలో ఆందోళనలో తీసుకున్నాము. 44 సంవత్సరాలు గడిచిపోయింది. ఈ 44 సంవత్సరాలలో రైతాంగం అంతా కూడా ఈ హక్కుల కోసం పోరాడుతున్నారు. ఈ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థను పటా పంచలు చేసి మరి భూమిని దున్నుకునే వాళ్ళు, కౌలుదారులు, సాగుచేసుకునే వాళ్ళు, దీనిలో ఉత్పత్తి సాధించే వాళ్ళు ఈ భూమి పై పట్టా హక్కు ఉండాలి కానీ వాళ్ళకు ఉండకూడదని అనేకమంది రైతు వ్యవసాయ కార్మికులు పోరాటం చేశారు. 4 వేల మంది తెలంగాణా ప్రాంతంలో ఈ భూ సమస్యపైన నేలకు ఒరిగారు. రక్తాన్ని చిందించారు. 1950 లో తమకు తెలియనిది కాదు. అగ్రికల్చరల్ టెనెన్సీ యాక్టు 1950 లో వచ్చింది. దాని పర్యవసానంగానే రావడం జరిగింది. ఆ తరువాత తమకు తెలియనిది కాదు. 1955 లో ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం మొత్తానికి కమ్యూనిస్టు పార్టీ యొక్క ఇమేజ్‌ని తగ్గించడానికి దున్నేవాడికే భూమి అన్న నినాదాన్ని తగ్గించడానికి దాని స్కేలును మరింత తగ్గించడానికి ప్రభుత్వం గతంలో అదే యాక్టులో 38 ఇ కూడా తీసుకోవడం జరిగింది. 38 ఇ అంటే ఎన్నో రాయితీలతో కూడుకున్నది. చట్టం కూడా ప్రోగ్రెసివ్ అని చెప్పి భారత దేశంలోనే ప్రసిద్ధి చెందిన చట్టం అని అనేక రాష్ట్రాలలో ఈ యాక్టును అహ్వానించడం జరిగింది. మామూలు విషయం కూడా కాదు. అంత చరిత్ర కలిగిన చట్టం. ఆచట్టం తరువాత 1955 లో ప్రయోగాత్మకంగా కాంగ్రెసు ప్రభుత్వం మన రాష్ట్రంలో 38 ఇ ని ఇంప్లిమెంటు చేసి అందులో లక్షలాది ఎకరాలపైన యాజమాన్యం హక్కులను సాధించుకున్నారు. ఈ భూస్వాములు తమ పట్టు వదలకుండా సీలింగ్ యాక్టు ఆనాడు ఆ యాక్టు ప్రకారంగా ఒక్కొక్క కమతానికి 270 ఎకరాలు ఉంచు కోవడం కోసం అవకాశం కలిగి ఉంది. అట్లా చేసినా కూడా అనేకమయిన బినామీ పేర్లతో వ్రాసుకున్నారు. పుట్టిన బిడ్డకు, పుట్టే బిడ్డకు, గుర్రాల పేర్లతో, కుక్కల పేర్లతో, నక్కల పేర్లతో వ్రాసుకుని భూమిని మరుగున దాచుకున్న ఆ భూమిని మనం వెలికి తీయడానికి ఎన్నో ఆందోళనలు చేసినా పాలకవర్గాన్ని అంటి పెట్టుకుని భూస్వామ్య వ్యవస్థ మొత్తానికి ఆ భూమిని బయటకు రానివ్వలేదు. ఇది చాలా శోచనీయం. విచారకరమయిన విషయం. ఆనాటి నుంచీ నేటి వరకూ దాదాపు 40 సంవత్సరాలు అయిపోతున్నా ఇవన్నీ దేశానికి ఏదో చేస్తాము ఒరగపెడతాము అని ఎన్నోసార్లు చెప్పింది. ఇవ్వాళ కూడా చిన్న కమతాలు వద్దని నీతులు చెప్పింది. పెద్ద కమతాలు మంచివని చెప్పింది ఇవన్నీ అది మరుగున దాచి వేసుకునే విషయాలు. అధ్యక్షా, నేను మనవి చేసేది మనకు అతి

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

ఉన్నతమయిన న్యాయస్థానం సుప్రీంకోర్టు, సుప్రీంకోర్టు మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకి ఆదేశించింది. ఇన్ని లొసుగులతో సీలింగుని ఇంప్లిమెంట్ చేయడం న్యాయం కాదు ఒక ఎమెండుమెంటు తీసుకువచ్చి మిగులుగా ఉన్న 10 లక్షల ఎకరాల భూములను మీరు పేదలకు పంచండన్న విషయాన్ని కూడా మీకు చెప్పడం జరిగింది. సుప్రీంకోర్టు ఇచ్చిన రూలింగు సుప్రీంకోర్టు మెట్లు దాటకుండానే ఉంది. స్టేట్ గవర్నమెంటుకు స్పందన రాలేదు. అది స్పందించడం లేదు. ఎమెండుమెంటు తీసుకు రావడం లేదు. ఎందుకు తీసుకురాకుండా ఉండాలి? ఇవ్వాళ అనధికార తీర్మాన రూపంలో మేము దేశానికి ప్రజలకు ఏదో చేస్తామని చెప్పి ఎంత చాటి వేస్తున్నదో అన్న విషయాన్ని చెప్పవలసిన అవసరం ఇందులో నిబిడీకృతమయి ఉంది. ఈ తీర్మానం చాలా పెద్దది. 10 లక్షల ఎకరాలు భూమి దాచుకుని పంచకుండా పేదలకు దక్కకుండా చేసే నీకిపోలీస పని, భూస్వాములు చేస్తే ప్రభుత్వం ఎమెండుమెంటు తెచ్చి ఆ భూమిని వెలిక్ తీసి పంచడానికి ఎందుకు తయారు కావడం లేదో అర్థం కావడం లేదు. అధ్యక్షా, ఇప్పటికి 9 మంది ముఖ్యమంత్రులు 12.00 అయిపోయారు. 1955 నుంచే 9 మంది ముఖ్యమంత్రులు అయ్యారు. ఇప్పుడు మ. ప్రధానమంత్రిగా ఉన్న పి.వి.నరసింహారావు గారు కూడా ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రోజులలో ఈ యొక్క సర్ప్లస్ ల్యాండ్‌ను నేను పంచి తీరతానని చెప్పి వారు ఇచ్చిన కరపత్రాలు బుక్‌లెట్స్ ఇవన్నీ కూడా మా దగ్గర ఉన్నాయి. ఆ కరపత్రాలు ఎటు పోయాయి? ఈ కాగితాలు ఆ భూమి ఎటు పోయింది? ఆ భూమి ఎందుకు తీయరు? ఈ తీర్మానంలో పొందుపరచిన విధంగా ప్రభుత్వం స్పందించి మా తీర్మానం, మీ తీర్మానం అనకుండా ఇది ప్రైవేటు బిజినెస్ డేలో ప్రవేశపెట్టిన తీర్మానం కాబట్టి ప్రైవేటుగా ఉంచకుండా చేయండి. దీని వెనకాల అనేకమైన భూమి కోసం, భూ దాహం కోసం ఎదురు చూస్తున్న సాగుచేసేటువంటి రైతాంగం యొక్క ఆందోళన దీనిలో నిబిడీకృతం అయి ఉంది. దీనిని ఓదార్చడానికి కాంగ్రెసు ప్రభుత్వంగా మీరు చేసే గొప్ప పని మీరు కీర్తిని తెచ్చుకోవడం చాలా అవసరం. ఈ తీర్మానం న్యాయంగా అందరూ బలపరచాలి. చిలవలు, పలవలు చేసి ఇంకో పద్ధతిలో మార్చి భూమిని పంచగలిగే శక్తి మాకే ఉందని, ఈ కమతాలు కాన్సిల్ కావడానికి ఏదో నిర్వహణ చేసి దీనిని నీరు కార్చడానికి ప్రయత్నం చేస్తే దీని పరిష్కారం ఎప్పుడో కాదు రేపు ఎలక్షన్సులో వస్తుంది. భూమిలేని నిరుపేదలంతా హాకారాలతో మేస్పె అవేశం చూపిస్తున్నారు. అప్పుడు మీరు దానిని చవి చూడవలసి వస్తుంది. ఇక్కడ సీనియర్ లెజిస్లేటర్లు కూడా ఉన్నారు. భూమి పంపక విధానాలు మీ కార్యక్రమాల్లో ఒక విధానంగా ఉంది. ఎన్నికల ప్రణాళికలో వ్రాసుకుంటున్నారు. సుప్రీంకోర్టు మీకు వత్తాసు వచ్చింది. ఎవరినో ఏడిపిస్తే వారు బాధపడతారని మీరు అనుకోనక్కరలేదు. అందువల్ల సుప్రీం కోర్టు ఇచ్చిన రూలింగును శిరసావహించి అందరమూ బద్ధులుగా ఉండవలసిన అవసరం ఉంది కనుక దానిని స్వీకరించి ఒక ఎమెండు మెంటు తెచ్చి తక్షణమే దాచుకున్న భూమిని అబద్ధాల పేర్లతో ఉంచుకున్న దానిని, బినామీ పేర్లతో ఉంచు కున్న దానిని, భూమిని తమ గుప్పెట్లో పెట్టుకున్న దానిని పటా పంచలు.

అనధికార తీర్మానము :
భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

చేయవలసిన బాధ్యత ఉంది. ఈ తీర్మానం తమరందరూ బలపరచాలని కోరుతున్నాను. అధ్యక్షుల వారు 10 నిముషాలే అవకాశం ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ అంతా చెప్పకుండా కేవలం ఈ తీర్మానం యొక్క ఉద్దేశ్యాన్ని నేను వివరించలేని స్థితిలో కొంతమటుకే వివరించగలిగాను ఈ తీర్మానం మీ మా అన్న విషయం లేకుండా ఎలాంటి మీమాంస లేకుండా బలపరచి దీనికి చట్టాన్ని తీసుకు వచ్చి భూసంస్కరణలు అమలు జరపాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- సర్ క్వశ్చనవర్ అవుతూనే నేను ఒక పాయింటాఫ్ ఆర్డర్ లేవ దీశాను. గౌరవనీయ పురుషోత్తమ రావు గారు చైర్‌లో ఉన్నారు. సమయం లేదు. ఇంతకు ముందు, రామచంద్రారెడ్డి గారు స్పీకర్‌గా ఉన్నప్పుడు 12 క్వశ్చన్స్ వచ్చేయి. దాని తరువాత 10 వచ్చాయి. నిన్నా. ఈరోజు 8 ప్రశ్నలే వేశారు. క్వశ్చన్ వేసే హక్కు సభ్యునికి ఉంది. ప్రతిరోజూ క్వశ్చన్స్ తగ్గిపోతుంటే సభ్యునియొక్క రైట్ పోతుంది. కాబట్టి దానికి మీరు ఒక రూలింగు ఇవ్వండి. ఎందుకు క్వశ్చన్స్ తగ్గిపోతున్నాయి?

మిస్టర్ స్పీకర్– కరక్టే. నేను కూడా బాధపడుతున్నాను. మనదగ్గర బి.ఏ.సి. డెసిషన్ ప్రకారం గ్రూప్‌వైజ్ గా క్వశ్చన్స్ తీసుకోవాలని ఏ.బి.సి. గ్రూపులు పెట్టుకున్నాము. మనకు పార్లమెంటు తీరుగా లాటరీ సిస్టం లేదు. గ్రూప్ క్వశ్చన్స్ వస్తాయి కనుక ఆ గ్రూపుని రాకుంటే తగ్గుతున్నాయి. రేపు నేను బి.ఏ.సి. లో ఇదే చెప్పబోతున్నాను. ఒక గ్రూపువి రాకుంటే వేరే గ్రూపువారివి వేసుకోవడానికి వాళ్ళు డెసిషన్ తీసుకోవాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- ఒక గ్రూపువి రాకపోతే వేరే గ్రూపువి వేసుకోవాలి కానీ ఇలా తగ్గించేస్తే ఎలా?

మిస్టర్ స్పీకర్:- అదే చెబుతున్నాను. ఒక గ్రూపువి రాకుంటే వేరేవి తీసుకో మని చెబుతాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, అనేకమయిన రైతాంగ పోరాటాలు జమీందారి వ్యవస్థ మీద, భూస్వామ్య వ్యవస్థ మీద కార్మికులు, కర్షకులు పోరాటాలు చేసి తత్ఫలితంగా ఎట్టకేలకు 1973 సంవత్సరంలో ఈ చట్టాన్ని ప్రస్తుతం ప్రధాన మంత్రి అప్పటి ముఖ్యమంత్రి ఈ చట్టాన్ని తెచ్చారు. ఈ చట్టాన్ని తెచ్చి నప్పుడు ఏ ఉద్దేశ్యంతో ఆరోజు ఈ చట్టాన్ని చేశారో ఆ ప్రతిఫలం వారు పొందలేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. అందుచేత ఇది హైకోర్టునుంచి సుప్రీంకోర్టు వరకూ వెళ్లి సుప్రీంకోర్టు జడ్జెస్ దీనిని బాగా పరిశీలించి ఒక జడ్జిమెంటు ఇచ్చారు. ఆ జడ్జిమెంటు వచ్చిన తరువాత దాని ప్రకారం ఉన్నటువంటి ఏ ప్రభుత్వం కూడా దానిని చిత్తశుద్ధితో అమలు చేయలేదు. అంతే కాకుండా కోర్టుని గౌరవించవలసిన అవసరం ప్రతి ఒక్క పౌరునికి ప్రభుత్వానికి ఉంది.

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను–ఈ ప్రభుత్వం ఎందుకు సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను తీసుకొని అమలుచేయడం లేదు? అధ్యక్షా, ఈ రోజు చాల మంది చాల విషయాలు చెప్పారు. కాని నేను ప్రత్యేకంగా చెప్పుతున్నాను, మీరు సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌కు అనుకూలంగా చట్టాన్ని సవరించండి, అయితే అలా చేసినప్పటికి బినామీ పేర్లతో ఉన్న భూములను బయటకు తీయడం చాల కష్టమైన కార్యక్రమం కావచ్చు కాబట్టి రీ–సర్వే జరిగి తీరాలి. దాని వల్ల భూసంస్కరణలను అమలుచేయడమే కాకుండా, భూముల విషయమై జరిగే తగాదాలను పరిష్కారం చేయవచ్చు. ఒకవేళ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చట్టాని అమలు చేసినా ఈ రాష్ట్రంలోనే కాకుండా, ఇతర రాష్ట్రాలలో ఉంటున్న వారి పేర్ల మీద గాని, విదేశాలలో ఉంటున్న వారి పేర్ల మీద గాని ఉన్న భూములు బయటకు రావాలంటే, భూమి మీదకు వెళ్ళి, అసలు ఆ భూమిలో ఎవరు వ్యవసాయం చేస్తున్నారు ఎవరు సాగుచేస్తున్నారు మొదలగు విషయాలన్నీ బయటకు రావడానికి అవకాశం ఉంటుంది. తద్వారా పేద ప్రజానీకానికి పంచడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా సరే 2,3 సంవత్సరాలలో యుద్ధప్రాతిపదిక పైన ఈ రాష్ట్రంలో రీ–సర్వే జరిపితీరాలి. భూసంస్కరణల అమలే కాకుండా, కోర్టులో 50 శాతం పెండింగ్‌లో ఉన్న భూమి తగాదా కేసులన్నీ పరిష్కారమవుతాయి. తద్వారా శాంతిభద్రతల సమస్యను కూడ పరిష్కరించవచ్చు. ఈరోజున ఇక్కడ ఉన్న రెవెన్యూ మంత్రి రామిరెడ్డిగారికి, తోటి శాసనసభ్యులకు – మన అందరి ఉద్దేశ్యం ఒకటే ఉంది కాబట్టి పెద్దలు గౌరవనీయులు బోడేపూడి వెంకటేశ్వరరావుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అందరూ బలపరుస్తున్నారు, కాబట్టి ప్రభుత్వం చిత్తశుద్ధితో సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం చట్టాన్ని సవరించాలి. ఈ రాష్ట్రంలో రీసెంట్ సర్వే జరగాలి. ఈ సమస్యను నేను అనేక పర్యాయములు శాసనసభలో అడిగాను. కాబట్టి వెంటనే రీసెంట్ సర్వే జరిపించండి అని ప్రభుత్వాన్ని కోరుకొంటూ పెద్దలు బోడేపూడి వెంకటేశ్వరరావుగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి నా హృదయపూర్వకమైన మద్దతు ఇస్తూ, ఈ అవకాశంఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ డి. కిరణ్‌కుమార్:– అధ్యక్షా, సాంఘీక సమానత్వం కోసం, ఆర్థిక న్యాయం కోసం భూసంస్కరణల చట్టాన్నైతేనేమి, కౌలుదారి చట్టాన్నైతేనేమి, 1977 అమెండ్‌మెంట్ చట్టాన్నైతేనేమి అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఒకవైపు స్వాతంత్ర్య పోరాటం చేస్తూ, మరొకవైపు సాంఘీక సంస్కరణల గురించి కాంగ్రెసు పార్టీ తీవ్రంగా ఆలోచించిదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అప్పటి ప్రధాని నెహ్రూ ఈ దేశంలో సోషలిస్టుతరహా సమాజాన్ని తీసుకొనిరావాలని, ఆర్థిక సంస్కరణలు తీసుకొనిరావాలని,

అనధికార తీర్మానము:

భూముల బినామీ లావాదేవీలన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

ప్రజలకు సామాజిక న్యాయం చేకూర్చాలని గట్టి పట్టుదలతో, కృతనిశ్చయంతో, ఉండి దేశాన్ని ముందుకు తీసుకొనివెళ్ళారు. దాని అనుగుణంగానే, శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన తరువాత, ఆమె కూడ ఆర్థిక సంస్కరణలతో బాటు భూసంస్కరణలను అమలు చేయడానికి ప్రయత్నించారు. అయితే అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్న లోపాలను సరి చేయకపోవడం వల్ల గాని, లేదా, కొన్నాళ్ళు కాంగ్రెసు పార్టీ అధికారంలో లేకపోవడం వల్ల గాని, భూసంస్కరణలను అమలు చేయడంలో కొన్ని ఇబ్బందులేర్పడ్డాయి. తెలుగుదేశం ప్రభుత్వం కూడ భూమి దాచుకొన్న వారిని ప్రోత్సహించేందుకు, "గాలికి పోయేల పిండి కృష్ణార్పణం" అన్నట్లు రంగారెడ్డి జిల్లాలో భూవాసులు లేని కాలం చూసి ఆ భూములు పంచడానికి వివేకానందుని వేషంలో వెళ్ళి తగుదునమ్మా అంటూ ఆనాటి ముఖ్యమంత్రి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి లేదని చెప్పుతున్నారు. అది తప్పు అధ్యక్షా, నేను ఈ సందర్భంగా ఒక మాట గుర్తు చేస్తున్నాను-శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 20 సూత్రాలను అమలు చేయడంలో కాని, భూసంస్కరణలను అమలు చేయడంలో కాని "కమిటెడ్ అడ్మినిస్ట్రేషన్" "కమిటెడ్ జ్యుడిషరీ" ఉండాలని ఆమె చెప్పేవారు. భూసంస్కరణలను, 20 సూత్రాల పథకాన్ని అమలు చేయడానికి, రాడికల్ మార్పులు తీసుకొనిరావడానికి ఆమె అహర్నిశలు కష్టపడి పనిచేసింది. ఇప్పటి ప్రధాని శ్రీ పి.వి.నరసింహారావుగారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చిత్తశుద్ధితో ప్రవేశపెట్టిన భూసంస్కరణలలో భూస్వామ్య శక్తులు, బూర్జువా శక్తులు, పెద్దఎత్తున ప్రాంతీయతత్వంతో కాని లేదా అనేక ఇతర కారణాలతో ఈ రాష్ట్రంలో ఉద్యమం తీసుకొనివచ్చి అల్లకల్లోలం చేయడానికి ప్రయత్నించారు. కార్మిక ప్రభుత్వం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే మార్క్సిస్టు ప్రభుత్వ పరిపాలనలో ఉన్న బెంగాల్ రాష్ట్రం భూసంస్కరణల అమల్లో రెండవ స్థానంలో ఉంటే, మన ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందనే అంశాన్ని గుర్తుచేస్తున్నాను, చెపుతున్నాను. నిన్న మొన్నటివరకు భూస్వాముల ప్రయోజనాలను కాపాడటానికి ప్రయత్నం చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత మరియు ఆనాటి ముఖ్యమంత్రి ఈవేళ మాకు చిత్తశుద్ధి లేదని. చెబుతూ ఉంటే "దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా" ఉంటే అసలు మనుష్యుల సంగతి ఏమిటి? కాబట్టి భూసంస్కరణల చట్టాన్ని పకడ్బంధీగా, సమగ్రంగా అమలు జరపాలని ఉద్దేశ్యంతో కాంగ్రెస్‌పార్టీ ఉందని చెబుతూ, దానిని అమలుచేయడానికి ఈ రాష్ట్రంలో కమిటెడ్ అడ్మినిస్ట్రేషన్ "కమిటెడ్ జ్యుడీషర్"ని తీసుకొనిరావలెనని చెప్పుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:- మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు. భూసంస్కరణల చట్టం గురించి మా నాయకులు మాట్లాడారు. అయినా నేను మాట్లాడవలసింది ఒకటి, రెండు మాటలు మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావలసిన అవసరం ఉంది.

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

భూమిని ఎందుకు సంస్కరించాలన్న కమ్యూనిస్టు పార్టీ పోరాటాలను అర్థం చేసుకొని, అవగాహన చేసుకొని, పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ శ్రీమతి ఇందిరాగాంధీ, మరి ఈనాటి ప్రధాన మంత్రి పి.వి.నరసింహారావు భూసంస్కరణలను అమలుచేయడానికి ప్రయత్నించారు. భూమి అన్నది పంచభూతాలలో ప్రధానమైనది. భూమిని అందరికీ ఆమోదయోగ్యంగా, సమానంగా పంచే అవకాశం లేకపోతే ఈ దేశంలో దారిద్ర్యం పోదని, కూడు, గుడ్డ, చేతి నిండా పని దొరకదని భావించి, వాటి అన్నిటిని పొందే హక్కు అందరికీ సమానంగా కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. మీ పార్టీ అని మా పార్టీ అని కాదు. ఈ దేశాన్ని సుభిక్షం చేయాలని, సైనికులుగా, సేవకులుగా జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ పి.వి. నరసింహారావు పనిచేశారని నమ్ముదాం. కాని అన్నీ ఉన్నా అల్లుడి నోటిలో శని అన్నట్టు 45 సంవత్సరాల తరువాత కూడ భూమిని పంపకం చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. వందలాది, వేలాది ఎకరాల భూములు ఇంకా ఏ ఒక్కరి చేతుల్లోనే ఉంటే, నిరుద్యోగం, దారిద్ర్యం పెరిగిపోయి, దేశం అష్టకష్టాలు పడుతుంటే ఇంకా మేము ఏదో చేస్తామని వారు (కాంగ్రెసు పార్టీవారు) చెప్పుతున్నారు. చేసింది మీరే, చేసేది మీరే అందులో సందేహం ఏమి లేదు. తెల్ల కాగితాల మీద వ్రాతలు, దొంగ సంతకాలు, బినామీ బదలాయింపులు చెల్లవు, అటువంటి అవకతవకలు జరిగిన భూములను మీరు వెంటనే పరిష్కరించి, స్వాధీనం చేసుకోమని సుప్రీంకోర్టు తీర్పు చెప్పితే దానిని ఇంతవరకు ఎవరు అమలుపరచలేకపోయారు. ఏడేళ్ల పరిపాలన చేసిన తెలుగుదేశం ప్రభుత్వం కూడ అందుకు సుముఖం వ్యక్తం చేయలేదు. "మేము చేస్తాం, మేము పంచుతామని" చెప్పిన ఆనాటి ముఖ్యమంత్రులు జనార్ధన్‌రెడ్డిగాని, చెన్నారెడ్డిగాని లేదా తరువాత వచ్చిన విజయభాస్కరరెడ్డిలు ఏమాత్రం ప్రయత్నం చేయక, కనీసం ఈ బడ్జెట్‌లో ఒక నయాపైస ఖర్చు చేయడానికైనా ప్రయత్నం చేయలే[illegible]సవరణకు కూడ [illegible] సరైన ప్రయత్నాలు జరగలేదు. మమ్మల్ని ఎలా నమ్మమంటారు? భూమి కొరకు, భుక్తి కొరకు, విముక్తికొరకు పోరాడిన పార్టీ మాది, సంస్కరణలు జరిగితేతప్ప ఈ దేశం బాగుపడదనే మా విశ్వాసాన్ని మీకు మరీ మరీ నొక్కి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పోయిన సంవత్సరం పి.వి.నరసింహారావుగారు రాష్ట్ర రెవెన్యూ మంత్రులందర్ని ఢిల్లీకి పిలిచి ఆయన ఒక పథక శుద్ధి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. అది పథక శుద్ధో లేక అపథక శుద్ధో లేక ప్రజలను నమ్మించి నమ్మకద్రోహం చేయడమే అర్థం కావడం లేదు. వారు అక్కడ నిర్ణయాలు తీసుకొన్నా, ఇక్కడ రాష్ట్రప్రభుత్వాలు మాత్రం అమలుచేయడం లేదని ఈ సందర్భంగా ప్రజలకు నొక్కి చెప్పవలసిన పరిస్థితి వస్తున్నది. భూసంస్కరణల చట్టాన్ని తీసుకొని వచ్చిన తరువాత అనేక మార్పులు వచ్చాయి. ప్రాజెక్టులు వచ్చాయి, గుంటలు పెరిగాయి, చెరువులు పెరిగాయి, కరెంట్ బావులు వచ్చాయి అనేక బీడు భూములు వ్యవసాయ భూములుగా మారాయి. కాబట్టి దానికి అనుకూలంగా భూసంస్కరణల చట్టాన్ని మార్చాలని మా పార్టీ కోరుతున్నది. దానికి సంబంధించి పోయిన మార్చిలో ఒక నిర్ణయం

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

తీసుకొంటే ఇప్పుడు ఇంకొక మార్చి నేల వచ్చినా దానిపై ఈ ప్రభుత్వానికి స్పందన లేకపోతే మమ్మల్ని ఎలా నమ్మమంటారని మీరు సంస్కరణలు తెస్తారని. రెవెన్యూ మంత్రుల సమావేశం తరువాత, పి.వి. నరసింహారావుగారు చెప్పిన తరువాత కూడ ఈనాటి వరకు భూములు వర్గీకరించబడలేదు. ఆ విధంగా చేసినట్లయితే ఎంత భూమి ఈ రోజు మిగిలిఉండేది?

·20 నా లెక్కల ప్రకారం అయితే, సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం 10 లక్షల ఎకరాలు మిగులుతుంది. రెవెన్యూ మంత్రుల సమావేశం తరువాత ఇప్పుడు మళ్లీ 5 లక్షల ఎకరాల మిగులు భూమి సిద్ధంగా ఉంది. మీకు చిత్తశుద్ధి ఉంటే, నిజంగా ప్రజాసేవకు అంకితమైన వారైతే, వాస్తవంగా సేవకులు, సైనికులు అయితే, పరిపాలన దక్షత కల్గిన కాంగ్రెస్ పార్టీ అయితే, భూసంస్కరణలను అమలు చేసి ఆ 15 లక్షల ఎకరాల మిగులు భూమిని మీరు ఈ రోజు పేదలకు పెంచవలసిన అవసరం ఉంది. కాబట్టి అధ్యక్షా, వారికి స్పందన ఉంటే, ఈ తీర్మానాన్ని ఉన్నది ఉన్నట్లుగా ఒప్పుకొని అమలుచేయడానికి ప్రస్ఫుటమైన గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. భూస్వాములు ఈ భూసంస్కరణల చట్టం నుండి ఎలా తప్పించుకొంటున్నారో విఠల్‌రెడ్డిగారు చెప్పారు, నా ముందు మాట్లాడిన వారు చెప్పారు. నేను ఈ మధ్య ప్రకాశం జిల్లా అయ్యగారిపల్లెకు వెళ్లి చూశాను. అక్కడ పోరాటం జరుగుతున్నది. అక్కడ సుమారు 1350 ఎకరాల భూమి ఎన్.ఎస్.ఆర్. పంతులు అనే ఒకే వ్యక్తి క్రింద పట్టా ఉండి సాగుచేసుకొంటున్నాడు. 1973 చట్టం ప్రకారం పట్టాదారు ఇచ్చిన డిక్లరేషన్ తప్పుడు డిక్లరేషన్ అని అప్పిలేట్ ట్రిబ్యునల్ ధృవపరచింది. ఈ భూమి అయనది కాదని తేల్చి చెప్పింది. సర్వే నెంబరు 97 ప్రకారం, సీనియార్టీ ప్రకారం దాదాపు 294 ఎకరాల పోరంబోకు భూమిగా అది ట్రీట్ చేయబడింది. మిగిలిన ఈ 294 ఎకరాలు, 962 ఎకరాలు మొత్తం భూమినంతా పేదలకు పంచమని ఆర్.డి.వో. తీర్పు ఇచ్చినా, అన్ని కోర్టుల తీర్పులు ప్రజలకు అనుకూలంగా వచ్చినా, దానిపై ప్రజలకు కబ్జా ఉన్నా, ఈనాటి వరకు పట్టాదారుని ఖాళీ చేయించి పేదలకు పంచలేదు. దాని మీద ఇంతవరకు ప్రభుత్వం యొక్క స్పందన లేదు, సరైన చర్య తీసుకోలేదు. ఆలోచన లేదు. ప్రజలు అనేక పోరాటాలు చేస్తున్నారు అదే విధంగా అక్కడ అన్నసముద్రం అనే గ్రామంలో కొన్ని వేల ఎకరాల మిగులు భూమి ఉంటే, మేము ఎన్ని రిప్రజెంటేషన్‌లు ఇచ్చినా, కమీషనరుకు తెలిపినా, ఇది సరైనది కాదు, ఇది అన్యాయమని చెప్పినా, మాకు ఆ రూల్స్ ఉన్నాయి, ఈ రూల్స్ ఉన్నాయని, అయినా అప్పీలు చేసుకొనే అవకాశం వారికి ఉంది చెప్పుతూ సాచివేత ధోరణని అవలంభిస్తున్నారు. నిజానికి ప్రభుత్వానికి భూసంస్కరణలను అమలుచేయాలని చిత్తశుద్ధి ఉన్నా, క్రింద యంత్రాగం ఈ విధమైన సాచివేత ధోరణలను అవలంభిసున్నది. చట్టంలో ఉన్న లొసుగులను, సవరించడానికి మీకే అధికారం ఉంది. కాని మీరు ఏమి చేయలేకపోతున్నారు. మీ అధికారం మాకు ఇవ్వండి మేము చేసి చూపిస్తాము. కాని

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

ప్రజలు మాకు అధికారాన్ని ఇవ్వడంలేదు. మేము చేసే అవకాశం లేదు. అదే విధంగా కృష్ణా జిల్లాలో కన్నామర్లపర్వతాపురంలో దీనిమ్మైన ఒక సదస్సు జరిగింది. దానికి రెండు వేల మంది స్త్రీలు, పురుషులు, నాతోబాటు పాతూరి రామయ్యగారు, కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ. భాస్కరరావుగారు, వడ్డే శోభనాద్రీశ్వరరావు వచ్చి కళ్లారా చూశారు. అయిదుగురు మంత్రులు కూడ అక్కడకు వచ్చి అక్కడ జరుగుతున్న పోరాటం న్యాయమేనన్నారు. నిజంగా అది అటవీ భూమి కూడ కాదు. కోర్టులు తీర్పు ఇచ్చిన తరువాత ఆ తీర్పును అమలుపరిచే ఉద్దేశ్యంతో ప్రజలు ఆ స్థలాన్ని ఆక్రమించుకొని పర్యావరణం పేరిట చెట్లు, పెంచి, గుడిసెలు వేసుకొని 200 మంది స్త్రీలు, పిల్లలు, పురుషులు నివసిస్తు ఉంటే, గుడిసెలు కాలపెట్టడం, చెట్లను పీకివేయడం చేశారు. అసలు అది అటవీశాఖకు చెందనిది కాదని అధికారులు అంటున్నారు. అది ప్రభుత్వ భూమి అని నిర్ణయించబడింది. అయినప్పటికీ భూమిని తిరిగి కాజేయడానికి గుడిసెలలో ఉంటున్న స్త్రీలను, పిల్లలను విపరీతంగా కొట్టి చిత్రహింసలు చేస్తున్నారు. ఇంతవరకు ప్రభుత్వ స్పందన లేదు. మీకు భూసంస్కరణలపై చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఆ భూమిని పంపిణీ చేయండి. చట్టాలను అమలు చేయడంలో వైఫల్యం ఎందుకు అని నేను ప్రశ్నిస్తున్నాను. ప్రజలకు ఇబ్బంది ఎందుకు? ప్రజలను మభ్య పెట్టడం ఎందుకు అని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను. ఇకనైన ఈ విషయమై చేయిజారకుండా చుసుకొండి. ప్రజలు రేపు వచ్చే ఎన్నికలలో మీ చేయిజారుతారు. తప్పకుండా మీకు వ్యతిరేకంగా వోటు చేసి మిమ్మల్ని ఓడిస్తారు. ప్రజలను ఆషామాషీగా చూడకండి. ప్రజలు ఎవరినైనా గెలిపిస్తారు. ఎవరినైనా ఓడిస్తారు. మీరు ప్రజలతో చెలగాటమాడటం మానండి. మీరు భూసంస్కరణలను అమలు చేయడానికి తప్పకుండా పూనుకోవలసిన అవసరం ఉంది.

ఈనాడు పి.వి.నరసింహారావుకు చెందిన వంగర భూముల విషయంలో ఇంకా గందరగోళమే. ఎందుకు ఇంకా దాపరికం? ఎందుకు దాచుకోవలసిన అవసరం ఉంది మీకు? ఆయన నిజంగా కోరుతున్నారో లేదో కాని, ఇక్కడి అధికారులు ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భూసంస్కరణలను అమలు చేయడం లేదు. నిర్మొహమాటంగా ఎవరి దగ్గరైనా మిగులు భూములు ఉన్నా, ప్రజాసేవకులుగా మీకు చిత్తశుద్ధి ఉంటే, మిగులు భూములను దాచవలసిన అవసరం లేదు. కాబట్టి ఇటువంటి అవకతవకలన్నీ సరిచేయడానికి ప్రజాసేవకు అంకితమైన కాంగ్రెస్ పార్టీ వారు మిగిలిన పార్టీల వారు ముఖ్యంగా అనే మాటలకు చేతలకు పొత్తు ఉండే విధంగా కాంగ్రెస్ పార్టీ వారు మనమందరం భూసంస్కరణలను అమలుచేసి తద్వారా రాష్ట్రాభివృద్ధికి దోహదపడవలసిన అవసరం ఉందని చెబుతూ, మా బోడేపూడి వెంకటేశ్వరరావుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని చిత్తశుద్ధితో ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

అనధికార తీర్మానము:

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ట పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

శ్రీ. జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఈ రోజు ల్యాండ్ సీలింగ్ విషయం గురించి సభ్యులు ప్రవేశపెట్టిన ప్రయివేట్ బిల్లు గురించి చర్చిస్తున్నాం. ఇది చాల సంతోషం. భారతదేశంలో మొట్టమొదట భూసంస్కరణలను ప్రవేశపెట్టింది మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అది కూడ ఇప్పటి ప్రధాన మంత్రి అయిన పి. వి. నరసింహారావుగారు ప్రవేశపెట్టారు. దానికి చాల సంతోషపడాలి. ప్రధానమంత్రికి కూడ ఆ రోజుల్లో 1073 ఎకరాలుంటే, అందులో నుండి 941 ఎకరాల సర్‌ప్లస్ ల్యాండ్‌ను సరెండర్ చేయడం జరిగింది. అందులో 199 ఎకరాలు అమ్మినట్లు, అదే విధంగా బహుమానాల క్రింద ఇచ్చినట్లు పి. వి. కుటుంబం వారు తప్పుడు డిక్లరేషన్ ఇవ్వడం జరిగింది. ల్యాండ్ రిఫామ్స్ ట్రిబ్యునల్ కూడ పి. వి. కుటుంబం వారు ఇచ్చినది తప్పుడు డిక్లరేషన్ అని, ఆ 199 ఎకరాలను సర్‌ప్లస్ ల్యాండ్‌గా డిక్లేర్ చేయడం జరిగింది. తరువాత వారు ల్యాండ్ రిఫామ్స్ అప్పిలేట్ ట్రిబునల్‌కు పోయారు. వారు పి. వి. కుటుంబానికి అనుకూలంగా జడ్జిమెంట్ ఇచ్చారు. దాని మీద ప్రభుత్వం వారు హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు, సుప్రీంకోర్టు నుండి తిరిగి కరీంనగర్ ల్యాండ్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు కేసు రిఫర్ చేయడం జరిగింది. మరల ఈ ల్యాండ్ రిఫామ్స్ ట్రిబ్యునల్ ఈ కేసును విచారించి, వాదోపవాదాలు విని మిగిలిన భూమి ఎంత అన్నది తేల్చమని సుప్రీంకోర్టు తిరిగి కేసును కరీంనగర్ జిల్లాలోని ల్యాండ్ రిఫామ్స్ ట్రిబ్యునల్‌కు పంపించడం జరిగింది. ఆ ప్రకారం కేసునువారు టేకప్ చేయడం జరిగింది. అయితే విచారణ అంతా రహస్యంగా చేశారు. అడ్వకేట్స్ వాదోపవాదాలు చేస్తున్నప్పుడు పబ్లిక్‌నిగాని, ప్రెస్‌వారినిగాని, ఎవరిని కోర్టులోపలకు అనుమతించకుండా రహస్యంగా
2·30 వాదోపవాదాలు చేయడం జరిగింది. నిన్ననే ఆ కోర్టుతీర్పు ఇవ్వడం జరిగింది. నిన్ననే తీర్పు
10· యిచ్చారు. అందులో 83 ఎకరాలు ఎవరికో యిచ్చినట్లుగాని, అమ్మినట్లుగాని, బహుమానంగా యిచ్చినట్లు గాని పహాణిలో మార్పు లేదు. కాబట్టి ఆ 87 ఎకరాలు ప్రభుత్వానికి సరండర్ చేయాలని నిర్ధారించడం జరిగింది. ఈ రోజు భారత దేశానికి ప్రధాన మంత్రిగా వుండి, ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన చట్టాన్ని కాదని ఆయన కుటుంబ సభ్యులే తప్పుడు డిక్లేరేషను యిచ్చి 199 ఎకరాల కాస్ట్లీ ల్యాండ్ వుంచుకొని పనికి మాలిన ల్యాండును సరండర్ చేశారు. ఏద్నైతే మంచి ల్యాండు వుందో, కాస్ట్లీ వుందో, పంటలు బాగా పండుతాయో, నీటి వసతి వుందో అటువంటివి అన్ని ఎవరి పేరునో పెట్టి వీరు అనుభవించడం జరుగుతుంది. ఈ రోజు 87 ఎకరాలు ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని ల్యాండు రిఫార్మ్స్ అప్పెలెట్ ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పుకు రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుంది? ఆ ల్యాండును తీసుకుంటున్నారా లేదా? మిగతా దానికి అపీల్ చేస్తున్నారా లేదా? ముఖ్యంగా ఫాల్స్ డిక్లరేషను యిచ్చిన దానికి ఏమి చర్య తీసుకోబోతున్నారు? ఈ రోజు ప్రధాన మంత్రి కావచ్చు. ముఖ్యమంత్రి కావచ్చు. ఎవర్నైనా మంత్రులు కావచ్చు. యం ఎల్ ఎ. లు కావచ్చు. ఫాల్స్ డిక్లరేషను యిచ్చిన తర్వాత వారి మీద ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండు చేస్తున్నాను. నిజంగా ఇటువంటి పాల్స్ డిక్లరేషన్స్ వచ్చినందుకు,

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

ప్రధాన మంత్రి కుటుంబ సభ్యులు అందులో ఇన్‌వాల్వ్ అయినందుకు, ప్రధాన మంత్రి గారికి కూడ యిందులో భాగం వుంది గాబట్టి, న్యాయంగా అయితే యిటువంటి తీర్పు వచ్చిన తరువాత ఆయన ప్రధానమంత్రిగా కొనసాగడానికి వీలు పడదు. న్యాయంగా ఆయన నైతిక బాధ్యత వహించి రాజీనామా పెట్టవలసిన అవసరముందని సభా ముఖంగా డిమాండు చేస్తున్నాను. ఈ ప్రధానమంత్రి గారు ఫాల్స్ డిక్లరేషను యిచ్చి దాదాపు 87 ఎకరాలు ఎక్స్ట్రాగా ఆయన వుంచుకున్నారు ప్రజలకు జవాబు చెప్పవలసిన అవసరం వుంది. ఈ రోజు వంగరలో సెంట్రల్ రిజర్వ్ పోలీసును పెట్టి తమ భూములను కాపాడుకుంటున్నారు. లక్షలాది, కోట్లాది రూపాయలను పాడు పడిన భవనమును కాపాడడానికి. అదే విధంగా తన భూములను కాపాడుకోడానికి ప్రభుత్వ సొమ్మును సెక్యూరిటీ పేరు ఆ వంగర గ్రామములో ఖర్చు చేస్తున్నారు. ఇది సోషలిజమా? ఇదేనా నెహ్రూ గారు ప్రవేశపెట్టింది? ఇదేనా ఇందిరా గాంధీ గారు ప్రవేశపెట్టింది.

మిస్టర్ స్పీకర్:- నాన్ అఫిషియల్ రెజల్యూషనులో యిది యింక్లూడ్ కాలేదు. సబ్జెక్టు డీవియేట అయిపోతున్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- డీవియేట్ కావడం లేదు. కాబట్టి ల్యాండు రిఫార్మ్సును చిత్తశుద్ధితో ప్రవేశపెడితే వాటిని అమలు చేయాలి. పెండింగ్ కేసులు ఎన్ని వున్నవి? అప్పిలెట్ ట్రిబునల్‌లో గాని హైకోర్టులో గాని సుప్రీంకోర్టులో గాని ఎన్ని కేసులు పెండింగ్‌లో వున్నవి? వాటిని తొందరగా పరిష్కారం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుంది? ఏమైనా కొత్త చట్టం తెస్తుందా? సుప్రీం కోర్టు జడ్జిమెంటు ప్రకారం మీరు ఏమైనా ల్యాండు సీలింగు యాక్టుకు అమెండుమెంటు తీసుకురాబోతున్నారా అనే విషయం తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. పి.వి. నర్సింహారావు గారి ఎక్సెస్ ల్యాండు గురించి ఏమి చర్య తీసుకోబోతున్నారో చెప్పాలి. **

మిస్టర్ స్పీకర్:- *** దీనికి సంబంధం లేదు. It does not go on record.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- భూముల వద్ద ...

మిస్టరు స్పీకరు:- ఈ అమెండుమెంటుకు దానికి సంబంధం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- ***

Expunged as ordered by the chair.

అనధికార తీర్మానము:
భూముల బినామీ లావాదేవీలన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ట పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

Mr. Speaker:- You are again back. It does not go on record. చట్ట రీత్యా ఏమి చర్య తీసుకుంటారనే దాని గురించి assurance to be taken కోర్టు డెసిషను యిచ్చింది. how to go. పోలీసు అనేది రికార్డులోకి పోదు

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే యీ ల్యాండు రిఫార్మ్స్ అమెండుమెంటును తు.చ తప్పకుండా అమలు చేయాలి అని డిమాండు చేస్తున్నాను.. అధ్యక్షా, 5 నిమిషాల్లో ముగించుమన్నారు.. ముగించాను, సరిపోయిందా?

మిస్టరు స్పీకరు:- అలవాటులో పొరపాటుగా ఒక నిమిషం ఎక్కువ అయింది.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, భూసంస్కరణల చట్టం గురించి యీ సభలో చాలా మంది మాట్లాడారు. వాస్తవంగా ఎంతవరకు అయితే భూసంస్కరణల చట్టం పూర్తిగా అమలు జరపబడి దున్నేవాడికి భూమి యిప్పించడం జరుగదో అంతవరకు సామాన్యుడికి న్యాయం జరుగదనే మాట వాస్తవం. భూమి అనేది ఒక ఉన్నత వర్గాలకే గాకుండా సామాన్య వ్యవసాయ రైతులకు, వ్యవసాయి కూలీలకు, అందరికి అందజేయాలనే ఆలోచనతో ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న శ్రీ పి.వి. నర్సింహారావు గారు యీ రాష్ట్రములో భూసంస్కరణలను ప్రవేశ పెట్టారు. ఆనాడు వారు ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన తరువాత ఎన్ని అవరోధాలు ఏర్పడినప్పటికి చట్టాన్ని అమలు చేయడము జరిగింది. దానితో, వారు పదవిని త్యాగము చేయడం జరిగింది. ఆనాడు గౌరవనీయ పి.వి.నర్సింహారావు గారు భూసంస్కరణల చట్టాన్ని ఖచ్చితముగా అమలు చేస్తున్నారనే ఆలోచనతో యీ రాష్ట్రములో వున్న కొంత మంది భూస్వాములు వారిని పదవీచ్యుతులు చేయడానికి ఉద్యమం చేపట్టడం జరిగింది. అయినా పి.వి. గారు పదవిని లెక్క చేయకుండా తాను నమ్మిన సిద్ధాంతాన్ని అమలు పరచడానికి భూసంస్కరణల చట్టం అమలుకు వారు కృషి చేశారు. ఎవరైతే ఆనాడు ముఖ్యమంత్రిగా వుండి – అంటే శ్రీ పి.వి.నర్సింహారావు గారు – భూసంస్కరణల చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందో, వారే స్వయంగా వారి కుటుంబ విషయం వచ్చినప్పుడు అమలు చేయలేదని కొంత మంది విషయాన్ని వక్రీకరించి చెప్పడం జరుగుతున్నది. ఈ సందర్భంగా కొన్ని వాస్తవ విషయాలు చెప్పడానికి చొరవ తీసు కుంటున్నాను. ఆనాడు శ్రీ పి.వి.నర్సింహా రావు గారు, వారి యొక్క కుటుంబ డిక్లరేషను దాఖలుపరచడంతో పాటు ఆనాటి ట్రిబ్యునలు వుత్తర్వుల మేరకు వారు సర్‌ప్లస్ ల్యాండుగా కలిగి వున్న భూమిని 950 ఎకరాలను ప్రభుత్వానికి సరండర్ చేయడం జరిగింది. ప్రభుత్వానికి సరండర్ చేయడమే గాకుండా ఆ 950 ఎకరాలను ఆ గ్రామములో వుండే పేద ప్రజానీకానికి పంచిపెట్టడం జరిగింది. ఈ సంగతి మీకు తెలియనిది కాదు. ఆనాడు యీ రాష్ట్రములో వున్నటువంటి అత్యున్నతమైనటువంటి న్యాయస్థానము, హైకోర్టు, సింపుల్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ – రిజిస్టరు కానటువంటి అగ్రిమెంటు ఆఫ్ సేల్ – వాటిని – ఒప్పుకోవాలని తీర్పు యివ్వడం జరిగింది. ఆనాటి హైకోర్టు తీర్పును దృష్టిలో పెట్టుకొని

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

శ్రీ పి.వి.నర్సింహారావు గారికి సంబంధించిన భూముల సీలింగు విషయములో కూడ తీర్పు యివ్వడం జరిగింది. అయితే హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అపీలు చేసిన తరువాత, సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జిమెంటును రివర్సు చేస్తూ సింపుల్ అగ్రిమెంటు ఆఫ్ సేల్ అంగీకరించకూడదని జడ్జిమెంటు యివ్వడం జరిగింది. మళ్ళీ పి.వి.నర్సింహా రావు గారి కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత గురించి అప్పిలెట్ ట్రిబ్యునల్ అథారిటీని డైరక్టు చేస్తూ సాధ్యమైనంత తొందరగా మాసం లోపల వాటి నిర్ణయం చేయాలని తీర్పు యివ్వడం జరిగింది. ఆనాడు హైకోర్టు యిచ్చినటువంటి తీర్పును సుప్రీం కోర్టు తరువాత రద్దు చేయడం మూలంగా – ప్రస్తుతం అప్పీల్డ్ చేసిన తీర్పు దృష్ట్యా – సుప్రీం కోర్టు తీర్పు – ఆనాడు మొదట నరసింహారావు గారు తమ హోల్డింగ్ లో నుండి దాదాపు 80 ఎకరాలు ఎవరికైతే యివ్వడం జరిగిందో అది యీనాడు సర్‌ప్లస్‌గా నిర్ణయం చేయడం జరిగింది. ఇందులో ఏ విధంగా చూచినా నరసింహా రావు గారు తప్పుడు డిక్లరేషను దాఖలు చేయడం గాని చట్టం నుండి తప్పించుకోవడం గాని జరుగ లేదు ఇదంతా న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పుల దృష్ట్యా వస్తున్న అభిప్రాయబేధాలు తప్ప పి.వి. నర్సింహా రావు గారు చేసింది గాని వారి కుటుంబం వారు చేసింది గాని, ఎటువంటి అక్రమాలు గాని తప్పుడు పనులు గాని లేవు. వాస్తవ విషయాలు మనవి చేస్తున్నాను శ్రీ పి.వి.నరసింహారావు గారు, వారు నమ్మిన సిద్ధాంతం కొరకు స్వయంగా 950 ఎకరాల భూమిని సరండర్ చేయడం జరిగింది. ఆనాడు హైకోర్టు తీర్పు దృష్ట్యా వారికి వున్నటువంటి 80 ఎకరాల భూమి, తరువాత సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా, దానిని సర్‌ప్లస్‌గా డిక్లేరు చేయడం జరిగింది. అంతేగాని ఏ విధంగాను తప్పుడు డిక్లరేషను కాదని మనవి చేస్తున్నాను. పోతే గౌరవ ప్రతిపక్ష సభ్యులు వెంకటేశ్వర రావు గారికి తెలియని విషయం కాదు. భూసంస్కరణల చట్టముతో పాటు పట్టణ భూపరిమితి చట్టాన్ని కూడ ప్రవేశపెట్టి అమలు చెయవలసిన అవసరం వుంది. ఎందుకంటే యీనాడు పట్టణ ప్రాంతాలలో కూడ కొంత మంది ఎకరాల కొద్ది భూమి కలిగి వుంటే వాస్తవంగా సామాన్యుడికి ఇల్లు కట్టుకోవాలంటే స్థలం లేక బాధ పడుతున్నాడు. వాస్తవంగా భూసంస్కరణల చట్టం అమలు జరపాలని కోరుతున్నాము. ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి నప్పుడు కొంత మంది స్వార్థపరులు, ఒక కుటుంబం 14 ఎకరాల భూమి సర్‌ప్లస్ కలిగి వున్నారని ఆనాటి కమీషనరు, అగ్రోమరేషన్, తీర్పు యిచ్చిన తరువాత ఆ వ్యక్తి ఆనాడు రాష్ట్రములో అధికారములో వుండడాన్ని అవకాశముగా తీసుకొని, తన అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగపరచి, తన కేబినెట్‌లో పెట్టుకొని ఎగ్జంప్షన్ తీసుకోవడం జరిగింది. సామాన్యుడు కానివ్వండి.ముఖ్యమంత్రి కానివ్వండి ప్రధాన మంత్రి 12. కానివ్వండి, అందరికి ఒకటే చట్టం. ఈనాడు ప్రధాని పి.వి.నరసింహారావు గారు నిజంగా మ. చట్టానికి సంబంధించి ఏదైన తప్పుడు ఆలోచన చేస్తే, మనం అడగడానికి సిద్ధంగా ఉన్నాము. అదే విధంగా ఆ నాడు ఎన్.టి.రామరావు గారు అయన కుటుంబానికి ఈ హైదరాబాదు నగరంలో, నాచారంలో 14 ఎకరాల స్థలాన్ని కలిగి ఉన్నారు, ఈ అధిక 14

భూముల బినామీ లావాదేవీలన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ట పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి సరెండర్ చేయాలని కమీషనర్, అర్బన్ అగ్లమరేషన్ తీర్పు ఇచ్చిన తరువాత ఆ 14 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి దాఖలు పరిచి ఈ హైదరాబాదులో ఉన్న పేద ప్రజలకు సహకరించి ఇళ్ళుకట్టుకోవడానికి తోడ్పడవలసింది పోయి, తను ముఖ్యమంత్రిగా ఉన్న అవకాశాన్ని తీసుకుని, తన అధికారాన్ని దుర్వినియోగ పరచి, క్యాబినెట్ లో ఎగ్జెంప్షన్ తీసుకోవడం జరిగింది. ఈ విధంగా చేస్తే సామాన్యుడికి న్యాయం ఎలా చేయగలుగుతామో ఆలోచించమని కోరుతున్నాను. చట్టాన్ని రూపొందించే వాళ్ళం మనం, ఆ చట్టాన్ని అమలు పరచే వాళ్ళమూ మనమే. మరి ఆ చట్టాన్ని అమలు పరిచేటప్పుడు ఒక సామాన్యుడికి ఒక విధంగా, వ్యక్తిగతంగా మనకు వచ్చేటప్పుడు ఒక విధంగా అమలు పరచడం ఎంతవరకు సమంజసంగా ఉంటుందో ఆలోచన చేయమని కోరుతున్నాను.

గౌరవ ప్రతిపక్ష సభ్యులు బోడేపూడి వెంకటేశ్వర రావుగారు చాలా చక్కటి విషయం చెప్పారు. ఎంతవరకు అయితే సామాన్యుడికి భూమి పంపకంలో న్యాయం చేయులేమో, అంతవరకు నవ సమాజం మనం తీసుకు రాలేమనే మాట వాస్తవం. భూ సంస్కరణల చట్టం అమలుతోపాటు, పట్టణ భూ గరిష్ట పరిమితి చట్టాన్ని కూడా అమలు పరచడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. పట్టణ భూ గరిష్ఠ పరిమితి చట్టాన్ని అతిక్రమించే వ్యక్తి ఎవరైనా కానివ్వండి, ఏ ప్రాంతంలోనైనా కానివ్వండి, అతను ఎంతటి హోదాలో ఉన్న వ్యక్తి అయినా ఫరవాలేదు. మీరు ఆ భూమి తీసి పేద ప్రజలకు పంచండి అని ఈ సందర్భంగా మనవి చేస్తూ, నేను ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ మా నాయకులు ఎన్.టి.రామారావు గారు అర్బన్ ల్యాండ్ సీలింగు యాక్టు క్రింద ఎక్సెస్ 14 ఎకరాలు అధికంగా ఉన్నాయి, క్యాబినెట్‌లో అప్రూవల్ చేసుకున్నారు, ఎగ్జెంప్షన్ కోసం అన్నారు. మేము క్లియర్‌గా అడుగుతున్నాం. మేము అటువంటిది చేసినప్పుడు గవర్నమెంటు మీది. మీరు ఏమి చేస్తున్నారు ఈవాళ? ఏమైనా లొసుగులు ఉంటే, సెట్‌రైట్ చేయండి. లేనిపోని ఆరోపణలు చేయడం మంచిది కాదు. ప్రభుత్వం మీది. మీరు యాక్షన్ తీసుకోండి, తప్పు జరిగితే. అంతేకాని, అటువంటి ఆరోపణలు, నీలాపనిందలు వేయడం మంచిది కాదు. దయచేసి మీరు .... ప్రభుత్వం మీది .....

(అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మీరు చర్య తీసుకోండి అని ఇప్పుడు అడగడం పొరపాటు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే, చట్టం పరిధిలోకి తీసుకురావలసిందే. వాస్తవం ఏమిటంటే, సీతారాం గారిని ఒక శాసన సభ్యులుగా మాట్లాడమనండి. శ్రీ ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయన కుటుంబం నాచారంలోను, హైదరాబాదు నగరంలోను 14 ఎకరాల స్థలం అధికంగా కలిగి ఉన్నారు అని కమిషనర్, అర్బన్

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు
లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి
చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ
సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

అర్బన్ అగ్లమరేషన్ తీర్పు చెప్పిన తరువాత క్యాబినెట్‌లో ఎగ్జెంప్షన్ తీసుకున్నారా లేదా చెప్పమనండి. ఐ విల్ స్టాండ్ బై మై వర్డ్. ప్రభుత్వం మారింది, ఇప్పుడు మీది కాబట్టి మీరు చర్య తీసుకోండి అంటే, తప్పకుండా తీసుకోవాలి. సామాన్యుడికి న్యాయం చేయడం కొరకు ఎంతటి ఉన్నత వ్యక్తియైనా ఫరవాలేదు, మీరు చట్ట పరిధిలో చట్టం రూపంలో చర్య తీసుకోవలసిన బాధ్యత ఉందని ఈ ప్రభుత్వానికి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- నార్మల్‌గా మనం పదే పదే అనుకొంటున్నాము, ఇక్కడ లేనటువంటి వారిని గురించి ప్రస్తావన చేయడం అంత వాంఛనీయం కాదని. కాని అన్ని వైపులా సంయమనం ఉండాలి. బహుశ మీరు వింటూ ఉన్నారు. ప్రైం మినిష్టర్ గారి పేరు తీసుకువచ్చారు. నార్మల్‌గా ప్రైం మినిష్టర్ గారు వచ్చినపుడు ఇంకొకరు కూడా వస్తారు కదా? ఇంక రెండో విషయం, సీతారాం గారు చక్కటి సలహా ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం మీది ఉంది కదా? మీరు ఏ చర్య అయినా తీసుకోండి అని చెప్పారు. నేను వారికి అదే విధంగా ఒక సలహా చెబుతున్నాను. ఏడు సంవత్సరాలు మీరు పరిపాలన చేశారే, పి.వి.నరసింహారావు గారు ఇచ్చిన డిక్లరేషన్ తప్పుఅయితే, మోసం అయితే, ఈ ఏడేళ్లు మీరు ఏమి చేస్తున్నారు? ఎందుకు చర్య తీసుకోలేదు? ఏడేళ్లు అయిన తరువాత మీరు ఈవాళ మాట్లాడతారు. మీకు ఒక ధర్మమూ, మాకు ఒక ధర్మమూ? దీనికి అధిక ప్రాధాన్యత ఇవ్వకుండా, మెన్షన్ చేయకుండా ఉండడం మంచిది. మెన్షన్ చేసినప్పుడు అటు వైపువి ఇటు వైపువి కూడా వస్తాయి. అంతటితో ఒదిలేద్దాము. మీరు ఏమి చేస్తున్నారు? మీరు చర్య తీసుకోండి అంటే, అది వేరే విషయం.

శ్రీ టి. సీతారాం:- ***

శ్రీ టి. జీవన్ రెడ్డి:- ***

Chairman:- This will not go on record by either side.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- అధ్యక్షా, ఈ భూ సంస్కరణలు తీసుకురావడం, 2 దశాబ్దాలు పూర్తి చేస్తున్నా, మిగులు భూములను ఇంతవరకు పంచకపోవడం శోచనీయం. అయితే, ఇక్కడ మన పెద్దలు వెంకటేశ్వర రావు గారు చెప్పారు, కలెక్టర్లు తమంతట తాము గాని, ఎవరైనా దరఖాస్తులు చేసుకుంటే గాని, పూర్వపు కేసులను పునః ప్రారంభించడానికి వీలుగా లొసుగులన్నీ సరిదిద్దుటకై భూ గరిష్ఠ పరిమితి చట్టానికి అవసరమైన సవరణలు వెంటనే ప్రవేశపెట్టవలసిందిగా ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

*** Expunged as ordered by the chair.

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ట పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

భూ సంస్కరణలు తీసుకు రావడంతోనే, బినామీ పేర్లతో ఎంతో మంది భూములను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అయితే, ఇవి గ్రామాల్లో ఉన్నప్పుడు అక్కడ ఉన్న పేద ప్రజలకు గాని, భూమి లేనటువంటి పేద ప్రజలకు ఈ విషయం బాగా తెలిసినా, వాళ్ళు ఎన్ని సార్లు అర్జీలు పెట్టుకున్నా, కలెక్టరు గారికి, అది కేవలం కోర్టు కేసులో ఉన్నాయని చెబుతూ వస్తున్నారు. కాని ఎప్పుడూ భూములు పంచలేదు. అయితే, దీని గురించి కోర్టులో తీర్పు ఇవ్వాలనేటటువంటి దానికి, రెండు దశాబ్దాలు అవుతున్నా కూడా ఎలాంటి చట్టాన్ని మనం తీసుకు రావాలనే విషయంలో మరి గతంలో కాంగ్రెసు కాని, తెలుగుదేశం కాని, మళ్ళీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కాని ఆలోచించవలసిన అవసరం ఉన్నదనే విషయాన్ని ప్రతి సభ్యులూ కోరుతున్నారు. ప్రభుత్వం చేపట్టవలసిన చట్టాలను మార్చ డానికి ప్రభుత్వం ఇప్పటికైనా చేపట్టాలి. ఎందుకంటే ఒకప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న గౌరవ శ్రీ పి.వి నరసింహారావు గారు ఈనాడు మన దేశ ప్రధాన మంత్రిగా ఉన్నారు. మరి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడైనా ఆంధ్ర రాష్ట్రంలో అసెంబ్లీలో ఈ చట్టాన్ని సవరించడానికి ఈ ప్రభుత్వం ముందుకు రావాలని మేము కోరుకుంటున్నాము. మరి దున్నేవాడికే భూమి కావాలని అంటున్నారు. కాని మనం ఈవాళ ఆలోచిస్తే గ్రామాలలో కొంతమందికి భూమి పట్టాలు ఇచ్చారు. కాని వారు సేద్యం చేసుకోలేని పరిస్థితి ఉంది. చెట్టుకో పుట్టకో ఇచ్చిన భూములు ఈనాడు బినామీ పేర్లతో ఉన్నటు వంటి వారు మాత్రం చెలామణి చేసుకుంటున్నారు కాని, భూమి ఇచ్చిన పట్టాదారులు లబ్ధిదారులను ఈ రోజు వరకు కూడా భూమి వైపే పోనివ్వడం లేదు. మరి కలెక్టర్లకు అదనంగా ఇంకా ఏమి అధికారాలు కావాలని అడుగుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద రైతులకు, బలహీన వర్గాల వారికి ఇచ్చిన భూములను వెంటనే ఈ కలెక్టర్లు స్వాధీనం చేసుకుని, వారికి అప్పచెప్పడానికి అతనికి అధికారం ఉన్నప్పటికి కూడా ఎందుకు ముందుకు కొనసాగలేకపోతున్నారని నేను ఈ ప్రభుత్వాన్ని నిలదీసి అడుగుతున్నాను. ఆరోజుల్లో ప్రభుత్వం ఏ రకంగా పట్టాలు ఇచ్చిందో, ఆ ఇచ్చిన పట్టాదారులకు, బాధితులకు లబ్ధిదారులకు, పేద రైతులకు ఆ భూమిని ఇప్పించే చర్యలను ప్రభుత్వం ఇప్పటికైనా తీసుకోవాలని కోరుతున్నాను.

ఇంక రెండో విషయం, గ్రామీన ప్రాంతానికి సంబంధించిన విషయాలు మనం చూస్తున్నాం. కాని తెలంగాణా ప్రాంతానికి వచ్చినపుడు, 100 ఎకరాలు భూమి ఉన్న వ్యక్తి కూడా ఇక్కడ కరువు కాటకాల వల్ల వర్షాలు లేకుండా ఉండడంవల్ల పంటలు పండకుండా ఉండడంవల్ల హైదరాబాదు సిటీకి వచ్చి, కూలి, నాలి చేసుకుని, రిక్షా త్రొక్కే పరిస్థితులు ఈనాడు ఉన్నాయి. వాళ్ళకు అక్కడ తిండి దొరకదు, పని దొరకదు. సస్తూలు ఉండి చావాల్సిన పరిస్థితులకు దిగజారిపోయిన ప్రమాదాలు ఉన్నాయి. అటువంటి వర్షపాతంలేని

ప్రాంతాలలో, కరువు కాటకాలకు అలవాలమైన ప్రాంతాలలో ప్రభుత్వం తీసుకురావలసిన ప్రాజెక్టు విషయంలో 46 సంవత్సరాలు అవుతున్నా ఏ ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకు రాలేదు. ఉన్న భూములను పరాధీనం చేసుకుంటున్నాము కాని, అక్కడ ఉన్న ప్రజలకు పని కల్పించడంలో, సేద్యాన్ని పెంపొందించడానికి ఈ ప్రభుత్వం ఏ మాత్రం శద్ధ తీసుకోవడం లేదు. ఈనాడు ఉన్న భూములు ఏవైతే మిగులు భూములంటున్నారో, అవి కేవలం చెప్పుకోడానికే పనికి వస్తుంది కాని, సేద్యానికి పనికి రాకపోవడానికి ఈ ప్రభుత్వమే కారణం. మరి కోస్తా జిల్లాలలో ఉన్న మిగులు భూములు విషయం ఆలోచనకు రాదు. కేవలం తెలంగాణా ప్రాంతానికే వస్తుంది. 100 ఎకరాలు, 200 ఎకరాలు, 300 ఎకరాలు ఉన్నాయి. కాని, కోస్తా ప్రాంతానికి వెళ్ళినపుడు, 5 ఎకరాలు, 10 ఎకరాలలో మంచిగా పంటలు పండించుకుంటున్నారు. మరి వారికి భగవంతుడి సహాయ సహకారాలు ఉన్నాయి. ప్రాజెక్టులద్వారా నీరు అందుతున్నాయి, పంటలు పండుతున్నాయి. అయినా వారికి పరిమితుల ఇబ్బందులు లేకుండా, కేవలం తెలంగాణా ప్రాంతానికి వచ్చేసరికి, ఈనాడు పేదరికాన్ని అసరాగా చేసుకుని, లేక కుల తత్వాన్ని ఆసరాగా చేసుకుని, నక్సలైట్లను, రాడికల్స్‌ను పెంచుకోడానికి ఆస్కారం కల్పించే పరిస్థితులను మనం కల్పించుకుంటున్నాము. అందుచేత ఆర్థిక సమానత్వాన్ని తేసుకు రావడానికి ఈనాడు మిగులు భూములను పంచాలి. పంచిపెట్టిన భూములలో సేద్యం చేసుకోడానికి వాళ్ళకు అన్ని వనరులను కల్పించి రుణాలను కల్పించి, ఆ భూములపైన వారు పంటలు పండించి పని చేసుకునే బ్రతుకు తెరువును ప్రభుత్వం కల్పించాలి. అప్పుడు తీవ్రవాదులు అడిగే ప్రశ్నలకు ఈ ప్రభుత్వం జవాబుదారీగా ముందుకు రాగలదు. వందల కోట్లు ఖర్చు పెడుతున్నాము అని చెబుతున్నారు కాని అది ఎంతవరకు ఆచరణ రూపంలోకి వస్తోంది అనే విషయం ఆలోచించాలి. ఇప్పటికి కూడా ఒక చిన్న రైతు కరెంటుకోసం 6 నెలలు చెప్పులు అరిగేలా తిరిగితేనేగాని, అతని బావికి కరెంటు దొరకడం లేదు. ఒక హెచ్.పి.కి రు 1300/- 5 హెచ్.పి.కి 6,500/- అతను ఖర్చులు చెల్లించవలసి వస్తే, అతను తిరిగి, తిరిగి, అదనంగా ఇంకొక రు. 3,500/- ఖర్చు చేయవలసి వచ్చి, మొత్తం 10,000 రూ.లు అతను కరెంటు తేసుకురావడానికి ఖర్చు పెట్టవలసి వస్తే, ఇటువంటి ఇబ్బందులు కలిగితే, ఏ పేద రైతు, ఏ హరిజన, గిరిజన, రైతు మరి పంట పండించే పరిస్థితి ఉంగో ఆలోచించ మని అడుగుతున్నాను. ఈ భూగరిష్ఠ పరిమితిని అమలుపరుస్తున్నారు. రెండు శతాబ్దాల 12·5
నుంచి కానీ, ఇచ్చిన పట్టాలలో వారు చూసుకోకుండా వనరులు కల్పించకుండా రుణాలు మ·
కల్పించకుండా చెప్పుకుంటున్నామేగానీ, అది మంచి పద్ధతి కాదు. ఏ విధంగా అనే విషయం ప్రభుత్వం ఆలోచించవలసిన బాధ్యత వుంది ల్యాండ్ సీలింగ్ విషయం గత 10 సంవత్సరాల నుంచి ఎన్నో హౌజింగ్ సొసైటీలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలోగాని, సిటీలోని అనేక ప్రాంతాలలోగానీ ఇండ్లులేని పేద ప్రజలు సొసైటీల ద్వారా ఆనాడు మెంబర్ షిప్ అయితే, దానికి ఈనాడు సీలింగ్ పర్మిషన్ దొరకకపోవడం, సుప్రీమ్‌కోర్టు ఆజ్ఞాపించిన ఇక్కడ ఉన్న స్టేట్ గవర్నమెంట్ సరయిన ఉత్తర్వులు జారీచేయకపోవడం

భూముల బినామీ లావాదేవీలన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

ఇప్పటికే ఎంతో మంది పేదప్రజలు ఇండ్లు కట్టుకోకుండా ఎన్నో ఇబ్బందులకు గురవు తున్నారు. నిజాం ప్రాపర్టీ విషయంలో ఒక హౌజ్ కమిటీ వేయడం జరిగింది. గతంలో వేసినప్పటికీ ఈనాడు ఛాలెంజ్‌చేసి చెబుతున్నాను. పాతపట్టణంలోని ఫలక్‌నామా ప్యాలెస్ క్రింద 300 ఎకరాల భూమిని అన్యాక్రాంతంగా అక్రమదారులు ఆక్రమించుకుంటున్నా దానిని అరికట్టే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. బినామీ పేర్లతో దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి వాటిని అమ్ముకుంటున్నవాటిని మనము పట్టించుకోవడంలేదు. బంజారాహిల్స్. జూబ్లీహిల్స్ ఇక్కడున్న చుట్టు ప్రక్కల ఉన్న హైదరాబాద్, సికింద్రాబాద్ సిటీ మొత్తంలోగానే, ఎంతో మంది బినామీ పేర్లతోఉన్న ప్రభుత్వ భూములను అమ్ముకుంటుంటే ప్రభుత్వం వారిపై ఎటువంటి చర్య, శ్రద్ధా తీసుకోవడం లేదు. ఉదాహరణకు ఒకటి చెబుతాను. నేను ఎం. ఎల్.ఏ.గా కేవలం 20 ఎకరాలు ఉన్న భూమిని 3.19 ఇచ్చిన సర్‌ప్లస్ ల్యాండ్ క్రింద హరిజనులకు వెల్‌ఫేర్ అసోసియేషన్ క్రింద 10 సంవత్సరాల క్రింద సోషియో ఎకనామిక్ సర్వే పట్టాలు ఇవ్వమని చెప్పాను. నేను 8 సంవత్సరాలుగా వెంటవెంటనే మారుతున్న ముఖ్యమంత్రులను కలిసాను. ఎన్.టి.రామారావు, చెన్నారెడ్డి, జనార్దనరెడ్డి, విజయభాస్కరరెడ్డిగార్లను కలిసి మొరపెట్టుకుంటూంటే ఒక్కనాడూ ఒక్క పట్టా ఇచ్చిన పాపానికి పోలేదు. సీలింగు క్రింద సర్‌ప్లస్ ల్యాండ్‌గా డిక్లేర్ అయిన ల్యాండ్ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. 335/సర్వే నం: గుడిమల్కాపూర్ విలేజ్‌లో 10 సంవత్సరాల నుంచి పట్టా గురించి ప్రయత్నం చేస్తే ఒక్కపట్టా ఇంతవరకూ ఇవ్వలేదు. ఎం.ఏల్.ఏ గా తిరుగుతున్నాను. ఏమయినా అంటే కోర్టు ఆర్డర్ వచ్చింది. ఆ కోర్టు డైరెక్షన్ ఇచ్చింది పేద ప్రజలకు ఇండ్లు ఇవ్వమని అంటే, కొంతమంది సొసైటీలో ఉన్నవారు బినామీ పేర్లతో సీలింగ్‌కువెళ్ళి పిటీషన్ పెట్టుకుంటుంటే ఆ భూములన్నీ ఎక్కడికక్కడే ఉండిపోవడం. జాప్యం కావడం కోర్టులో ఉత్తర్వులు వచ్చిన దానిని ప్రభుత్వం చెప్పకపోవడం చివరకు కలెక్టర్లకు కూడా ఉన్న హక్కులు అవకాశాలు వినియోగించుకోకుండా పేద ప్రజలకు ఉపయోగించ డానికి ప్రయత్నించ కుండా అడ్డంకు పెట్టింది అని అడుగుతున్నాను.

(అంతరాయం)

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద రైతులకు, భూమిలేనివారికి భూమి ఇవ్వాలని నా కోరిక, మా పార్టీ కోర్కె. హైదరాబాద్ సిటిగానే, వరంగల్ విశాఖపట్టణంలోగాని అర్బన్ సీలింగ్ క్రింద ఉన్న భూముల్లో ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని ఇండు లేనివారికి పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి దానినివారు పొందేట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీమతి యం.లక్ష్మీదేవి:- (కళ్యాణదుర్గం) భూ సంస్కరణల చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరచిన విషయం అందరికి తెలుసు. బడుగువర్గాల ఆశాజ్యోతి ప్రపంచ

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ట పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

ప్రఖ్యాతి గాంచిన ఇందిరాగాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం అధినేతగా ఉన్నప్పుడు ఈ ల్యాండ్ సీలింగ్ యాక్టు తీసుకురావడం. దానిని బడుగువర్గాల ఆశాజ్యోతి అయిన ముఖ్యమంత్రిగా అప్పుడున్న పి.వి. నరసింహారావుగారు మాలాంటి ఎం.ఎల్.ఏస్‌నుపిలిచి, చదువుకొన్న బడుగువర్గాల సంక్షేమానికి సేవ చేయాలనే ఆత్రుత ఉన్న ఆయన మమ్ములను ల్యాండ్ సీలింగ్ కమిటీలో వేశారు. ఆ సందర్భంగా ల్యాండ్ సీలింగు యాక్టు ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలనేది దీర్ఘకాలంగా చర్చించడం జరిగింది. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ల్యాండ్ సీలింగు యాక్టు ఇంప్లిమెంట్ చేసి మిగులు భూమిని పంచలేదని చెబుతున్నారు. నాలుగున్నర లక్షల ఎకరాలు ఈనాడు పంచడం జరిగింది. నా నియోజకవర్గంలో దాదాపు 10 వేల ఎకరాల పంచడం జరిగింది ఎందుకు వీరు అలా అంటున్నారో నాకు తెలియడం లేదు. ఈ చట్టం మూలాన భూములు పంచలేదని అన్నారు. పంచవర్ష ప్రణాళికల దగ్గర నుంచి రాజభరణాలు రద్దు చేసిన దగ్గర నుండీ అన్నీ మీకు తెలుసు. బ్యాంకులు జాతీయం చేసినదీ తెలుసు. బడుగువర్గాల సంక్షేమం గురించే ప్రభుత్వం ఆలోచన చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇవన్నీ ఎవరి కొసం, పేదప్రజానీకం కోసం. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్న ప్రతి నిర్ణయం పేదవర్గాల కోసమే అని మనవిచేస్తున్నాను. సమానత్వం అనేది సృష్టించాలని బాగా భూస్వాములు అంతా అనుభవిస్తూ ఈ భూముల్లో సేద్యం చేస్తున్న బడుగువర్గాల సేవ నిష్ఫలితం చేస్తున్నారు. వారికి సరయిన న్యాయం జరగలేదని ఇందిరా గాంధీగారు గ్రహించిన తరువాత కాంగ్రెసు ప్రభుత్వం ఈ యాక్టు తీసుకురావడం జరిగిందనీ, ఎవరో చెబితే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం అధినేతలు అయినవారే అంచలంచలుగా ఈ పేదవర్గాలను గుర్తించి ఈ యాక్టు తీసుకురావడం, ఈనాడు ఎంతో మంది బీద రైతులు ఈ ల్యాండ్ సీలింగ్ యాక్టుద్వారా లాభం పొంది బాగుపడుతున్నారు. బినామీలు ఎంతో మంది ఎన్‌జాయ్ చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్న మనం కూడా ఈ యాక్టు ఇంప్లిమంట్ చేస్తున్నామా, లేదా అని ఒక్కసారి పరిశీలించుకోవాలని మనవిచేస్తున్నాను. నా దృష్టికి వచ్చిన విషయం ఏమంటే ఎప్పుడయితే ఈ ల్యాండ్ సీలింగ్ యాక్టు వచ్చిందో భూములు పోతాయనే ఉద్దేశ్యంతో విడాకులు పుచ్చుకొని భార్యా, భర్తలు భూములు పంచుకోవడం మళ్ళీవారే అనుభవించడం అనే అభిప్రాయంతో ఎంతో మంది ఆ విధంగా చేయడం జరిగింది. ప్రజలను గుర్తించి. ఆలోచన చేసి ఈ ప్రజా ప్రభుత్వం నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అన్యాయాలు, అక్రమాలు జరగకుండా చేయడానికి అంచలంచలుగా అధికారులకు సరయిన సలహాలు ఇచ్చి ఎక్కడయితే మిగులు భూమి ఉందో. ఎంత పెద్ద షావుకార్లయినా సరే, ఆ భూములన్ని తీసుకొని ఇవ్వాలనే నిర్ణయం తీసుకొన్నాము. మొన్ననే నా నియోజకవర్గంలో దగ్గరదగ్గర 1500 ఎకరాలు ఒక భూస్వామి అనుభవిస్తూంటే, తీసుకోవడం జరిగింది. పంచడం జరిగింది. ఇలా ప్రతీచోటా జరిగినట్లయితే, పేదవర్గానికి ఎంతో మేలు చేసినట్లు అవుతుంది. మన ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు గారు ఈ ల్యాండ్ సీలింగ్ యాక్టు ఇంప్లిమెంట్ చేయాలనే తపనబడ్డ మొట్టమొదటి వ్యక్తి ఆయన. 950 ఎకరాల తన భూమిని ల్యాండ్ సీలింగ్ యాక్టు క్రింద

ఇవ్వడం జరిగింది. ఆనాడు ఎంతోమంది ధైర్యంగా ఇలా వచ్చారు. తాను కూడా ఇలా చేసి చూపారు అని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రధానమంత్రిగా ఉన్న ఆయనే స్వయంగా చేసి చూపారు. అలాంటి వ్యక్తిపై ఈనాడు ఎవరో బురద చల్లాలని ఆయన ఏదో భూముల మీద ఆశపెట్టుకున్నారన్నారు, కానీ భూములంటే ఆయనకు ఆశ లేదు. ఇలా అనడం మంచిది కాదు. ఏది ఏమయినా, ఈనాడు ఈ ల్యాండ్ సీలింగ్ ద్వారా ఇంకా చేయవలసింది చాలా ఉంది. ప్రతి ప్రజా ప్రతినిధి వారి నియోజకవర్గంలో ఎవరయితే ఇలా భూస్వాములు అనుభవిస్తున్నారో, ఆ భూమినితీసుకొని పంచినట్లయితే పేదవారు అనుభవించడానికి వీలవుతుంది. కేవలం మాటల మూలంగా కాదు, చేతల మూలంగా చేసినట్లయితే ప్రతి బీదవారు బాగుపడడానికి అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తు.చా తప్పకుండా చేసి చూపింది, చూపుతోంది, చూపతుంది మనవిచేస్తున్నాను.

·00 అడుగడుగునా ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వమే యాక్టును యిప్లిమెంట్ చేస్తున్నదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం చేయక పోతే ఏ ప్రభుత్వం బడుగు వర్గాలకు చేసే అవకాశం లేదని చెపుతున్నాను. ఈనాడు నాలుగున్నర లక్షల ఎకరాలు పంచాము అంటే చిన్న విషయం కాదు అధ్యక్షా. ఈ భూమిని బీద వారు ఎంతో ఉత్సాహముతో, సేద్యం చేయడానికి అవకాశం కల్పించింది ఈ ప్రభుత్వం అని చెపుతున్నాను. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ యింప్లిమెంట్ చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, కాంగ్రెస్ నాయకులు కానీ వెనుకకు పోరని మనవి చేస్తున్నాను, ధైర్యంగా, ఉత్సాహంగా యింప్లిమెంట్ చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మనవి చేస్తున్నాను. ఈ యాక్టు చేసి బడుగు వర్గాలకు సమానత్వం సృష్టించడానికి ఏ విధంగా ప్రయత్నం చేశారో అదే విధంగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ చేసినట్లయితే చాలామందికి ఇండ్లు కట్టుకోవడానికి అవకాశం కల్పించడం ఔతుంది. బినామీ పేర్లతో ల్యాండ్ ఎంజాయి చేసే వారు ఎంత పెద్ద వారు అయినా చర్యలు తీసుకొంటాం అని ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది, ఇలాంటి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం సాధిస్తున్నా ఏమీ చేయడం లేదు అని అంటే నిజంగా నాకు బాధాకరంగా ఉంది. ప్రతిపక్షాలు చెప్పుకోవచ్చు, అది చేయడం లేదు, ఇది చేయడం లేదని చేసిన దానిని కూడా ఒప్పుకోవడం లేదు, ఏదేమైనా సరే కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుంది. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొంటుంది. ఈనాడు ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌లో ఏమైనా లొసుగులు ఉన్నా అవసరమైతే అమెండ్ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకాడదని మనవి చేస్తున్నాను. ల్యాండ్ ఇచ్చిన తరువాత పట్టాల పంపిణీలో కొన్ని లొసుగులు జరిగినట్లు మీకు తెలుసు, ఈనాడు రెవిన్యూ మంత్రి గారికి మనవి చేశాము, ఆనాడు కొంత మంది ఆఫీసర్లు చేసిన మిస్టేక్ వల్ల అడంగల్ చిట్టా మార్చేసి బీదవారు భూములు అంతా ఉన్నవాళ్లకు ఇవ్వడం జరిగింది, ఈ విషయాన్ని గవర్నమెంటు దృష్టికి తీసుకువస్తాను. ఆ కార్యక్రమం సాదించి బీద వారికి సహాయం చేయమని మనవి చేస్తున్నాను. ఈనాడు ఇది వరముతో సమానమైన యాక్ట్. పేద వారికి ఏదైతే బినామీ ల్యాండ్ ఇచ్చామో వారికి గ్రౌండ్ వాటర్ సోర్సెస్

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

పెంచి, నీరు కూడా సప్లయి చేసి, ఆర్థిక స్వోమత కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. ఇంకా చేయవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి: నా కల్యాణ దుర్గంలో ఇంకా చాలా ల్యాండ్ ఉంది, దాని మీద నిర్ణయం తీసుకోమని రెవిన్యూ మంత్రి గారికి మనవి చేశాము, ఈ అవకాశం ఇచ్చినందుకు నా ధన్యవాదాలు తెలియజేసుకొంటున్నాను.

శ్రీ జె.రత్నాకర రావు:- అధ్యక్షా భూ సంస్కరణలకు సంబంధించినంత వరకూ శ్రీ పి.వి.నరసింహారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వీటిని అమలు చేయడం జరిగింది. ఇది భూస్వాములకు వ్యతిరేకంగా తీసుకొన్న గొప్ప నిర్ణయం, ఆయనకు నాకు ఇరవై సంవత్సరాల నుండి పరిచయం ఉంది. ఎన్నికలలో తిరిగిన సందర్భాలలో ఈ సంస్కరణల గురించి చెప్పే వారు, ఈ దేశంలో నిజాం పరిపాలన తరువాత గ్రామీణ పేద ప్రజలకు, భూములు లేని వారికి అప్పుడు ఉన్న ప్రభుత్వం వ్యతిరేకంగా తీసుకొన్న కార్యక్రమం గురించి పదే పదే చెప్పే వారు. ముఖ్యమంత్రి అయిన తరువాత ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తీసుకొని అమలు చేయడానికి చాలా ఇబ్బందులు పడినారు కోర్టు సమస్యలు కూడా ఏర్పడినాయి. సాదాబాయి నామాలు మా తెలంగాణా ప్రాంతంలో భూములు తాత్కాలికంగా అమ్మిన భూములకు కూడా అప్పుడు ఉన్న కోర్టులు వారికి అనుమతి ఇవ్వడం జరిగింది. అప్పుడు సీలింగ్ అమలులో ఉన్నప్పుడు భూస్వాములకు ఏవైతే బినామీలు ఉన్నాయో బి.సి.లు కానీ, చిన్న చిన్న తరగతుల వారికి చెందిన 20 గుంటలు ఎకరం అమ్మడం జరిగింది. మరి వాటిని కూడా సీలింగ్‌లో డిక్లరేషన్ ఏదైతే ఉందో ఈ భూములు డిక్లరేషన్‌లో చూపించకుండా ఇవి అమ్ముకొన్నామని సాదాబాయినామాలు చూపినప్పుడు ఈ రోజు ఉన్న పరిస్థితి అధ్యక్షా, మళ్లీ ఇప్పుడు ఏవైతే వాళ్లు మొత్తము భూములను అమ్ముకొని మళ్లీ ఈరోజు అమ్మిన భూములను వాళ్లు డిక్లరేషన్‌లో ఇది మేము ప్రభుత్వానికి సరెండర్ చేసినామని చెప్పినప్పుడు ప్రభుత్వం వారు అర గుంట, 20 గుంటలు ఎకరాలు కొన్ని భూములు వాళ్లు కొన్నవే కాకుండా ఇతరులకు కూడా మళ్లీ చిన్న చిన్న భూ కమతాలను వాళ్లకు అమ్మితే ఈ రోజు ప్రభుత్వం వాళ్లను వెకేట్ చేయమంటోంది ఇది చాలా అన్యాయం. నా నియోజక వర్గంలో చాలా వరకు భూస్వాములు ఉన్నారు మరి తీవ్రంగా ఈ భూస్వాములు ఎవరు ఉన్నారో పూర్తిగా ల్యాండ్ అమ్ముకొని బయట హైదరాబాదు పట్టణం చేరితే అప్పుడు ఉన్న చిన్న రైతులు ఈ భూములు ప్రభుత్వం మాకు ఇచ్చిందని, మేము 30 సంవత్సరాల మీద కొన్నామని పహాణీలు మా పేర్లలో ఉన్నాయనీ, ప్రభుత్వానికి చెల్లించిన రసీదులు వారు చూపుతున్నారు అని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా బినామీ విపరీతంగా ఉంది, ఈ పేర్ల భూములను ఈ రోజు అయినా శాసన సభ్యులను నామినేట్ చేసి బినామీ అని చెప్పినా కూడా ప్రభుత్వం పరంగా అలాంటి యాక్షన్ తీసుకొని సందర్భాలు ఉన్నాయి. ఈ భూములను ఎస్.సి. కార్పోరేషన్ వారు కొని హరిజనులకు ఇవ్వడం జరుగుతోంది. రాజీవ్‌గాంధీ గారు జగిత్యాల వచ్చినప్పుడు ఒక నినాదం చేశారు, నేను, జీవన్ రెడ్డి కూడా అక్కడ ఉన్నప్పుడు వారు పదే

 అనధికార తీర్మానము :

భూముల బినామీ లావాదేవీలన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ట పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

పదే అడిగారు ఈ తెలంగాణా ప్రాంతములో భూసంస్కరణలు, పైన మీ అభిప్రాయం ఏమిటి అని అడిగారు, గ్రామీణ వ్యవస్థలో ఉన్న రాజ్‌గార్ నిధుల గురించి అడిగారు, బినామీ గురించి అడిగి తెలుసుకొన్నారు, ప్రత్యేకంగా భూసంస్కరణలను అమలు జరపడానికి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొంటామని చెప్పడం జరిగింది. గ్రామ పంచాయితీలకు కూడా ఈ భూసంస్కరణలు ఏవైతే ఉందో వాళ్ల పరిధిలో ఉండేట్లు చూస్తామని చెప్పారు. ఈ రోజు పి.వి.నరసింహారావు భూముల గురించి వారు ఏదో చేశారని డిక్లరేషన్ ఏదైతే చెపుతున్నారో అది అంతా సరైనది కాదు, ఈ రోజు సుప్రీంకోర్టు నుంచి వచ్చిన కేసు ఏదైతే ఉందో కరీంనగర్ ట్రిబ్యునల్‌లో సాదాబాయినామా చెల్లదని చెపితే 87 ఎకరాలు ఈ రోజు తేలాయో ఈ రోజు వారు డిక్లరేషన్ చేశారు, శ్రీ పి.వి.రంగారావు గారు వారికి ఉన్న భూమిలో 27 ఎకరాలు ఇస్తామని చెప్పారు, కాబట్టి ప్రధాన మంత్రి ఈ రోజు పదవిలో ఉన్నారు అన్న దాని మీద ఆయనపై బురద చల్లడం మంచిది కాదు అని మనవి చేస్తున్నాను. ఈ రోజు డిక్లరేషన్ ఇచ్చిన భూమి ప్రభుత్వం పరిశీలించాలని చెప్పి తద్వారా ఈ రోజు ఉన్న సీలింగ్ లను అనుకూలంగా ఆరువోర అనేది కూడా దానిలో ఉన్న భాగమే ఈ రోజు దానిని అమలు చేయాలని చెపుతూ ఆ సీలింగ్ కి సంబంధించినది అని చెపుతున్నాను. శాసన సభ్యులను కూడా ఈ రోజు ఫలానా చోట బినామీలు వున్నవో, ప్రభుత్వం ఏదైతే చెల్లించడం లేదో వాటిని ప్రభుత్వానికి తెలిపి, ప్రత్యేక శ్రద్ధతీసుకుని వాటిని పేదలకు పంచి పెట్టేలా ఏర్పాట్లు చేయాలని కోరుతూ నాకీ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

10 శ్రీ టి.వెంకయ్య :- అధ్యక్షా, ఈ నాడు భూసంస్కరణలమీద పెద్దలు బోడిపూడి వెంకటేశ్వర రావు గారు ప్రవేశపెట్టిన నాన్ అఫిషియల్ బిల్లు మీద నాకు మాట్లాడే అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెపుతూ, మొట్టమొదటగా ఈ ల్యాండు సీలింగు బిల్ వేయడం అనేది మంచి సిద్ధాంతం. ఎందుకంటే దున్నే వాడిదే భూమి అనేటటువంటి సిద్ధాంతంమీద ఈ నిర్ణయాలు తీసుకుని, . బడుగు వర్గాల వారికి, భూమి మీద ఆధిపత్యాన్ని యివ్వాలనే సిద్ధాంతం మీద, ఒక పోరాటం జరిపి, ఆ భూమి బీద ప్రజలకు దానం చేసి వారు దున్నుకునే హక్కు ఏర్పాటు చేసినందుకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం చేకూర్చాలనే వుద్దేశ్యంతో ఈ భూములను మొట్టమొదటగా కాంగ్రెసు పార్టీ జవహర్‌లాల్ నెహ్రూనుంచి, శ్రీ పి.వి.నరసింహారావు దాకా ఆలోచన చేసి పెట్టిన బిల్లు అందువల్ల దీనికి ఎంతో ప్రాముఖ్యం వుంది. ఇది చాలా పవిత్రమైంది. మీకు తెలుసు ఆనాటి వారికి అంటే కొంత మంది లార్డులకు సాగిన పెత్తనం ఈనాటి వరకూ యింకా పోకుండా వుంది. అలాంటి వారినుండి భూమిని తీసుకుని దానిని తిరిగి బీదవారికి, బడుగువర్గాల వారికి సేద్యం చేసుకునే హక్కు కలిగించిన పవిత్రమైన సిద్ధాంతం. అందుకే దీనిని సమర్థించడం జరుగుతూవుంది. అయితే జవహర్‌లాల్ నెహ్రూ మొదలు పెట్టిన, మరి

భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ట పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

జమీందారీ భూముల బిల్లు కూడా కమ్యూనిస్టులకు బాగా తెలుసు. జమీందారీలను రద్దుచేసి వారికి వున్నటువంటి భూములను, ఆస్తులను స్వాధీనం చేసుకుని బీద ప్రజానీకానికి, దున్నుకునే వానికి లేక అనుభవించే వారికి ఏర్పాటు చేసిన సందర్భాలు మీకు తెలుసు. అయితే యిటువంటి ధైర్యం సాహసోపేతమైన బిల్లు తీసుకుని రావడానికి కాంగ్రెసు ముందంజ వేసింది. అదీకాకుండా కమ్యూనిస్టు పార్టీ వారు, యితర పార్టీల వారూ కూడా వున్నారు భూస్వాములుగా. అయితే వారు కూడా చిత్తశుద్ధితో వారికి ఏదైతే ఎక్సెస్ ల్యాండు వుందో దానిని బీదవారికి పంచేందుకు యిస్తే మేము హర్షిస్తాము. నాకు తెలుసు మొట్టమొదటగా ఈ సీలింగు చట్టాన్ని ఆఫీసర్లు చాలా మంది కుమ్మక్కై ఈ బినామీ భూముల ట్రాన్సాక్షన్స్ చేశారు. శ్రీ రజబలీగారు చెప్పినట్లు కుక్కపేర, గుర్రం పేర, అన్నిటిపేరా ఈ భూములు చేసిన సందర్భాలున్నాయి. అయితే యిది ఒక మహాయజ్ఞం. ఈ యజ్ఞంలో యింత భూమి పంచిపెట్టవలసిన అవసరం వున్నప్పుడు, భూములను స్వాధీనం చేసుకోవలసిన అవసరం వున్నప్పుడు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన వలసి వస్తుంది. వాటిని ఎదుర్కొని భూములను బీద ప్రజలకు పంచి పెట్టగలిగితే అందరికీ కూడా, ఒకటి, అర ఎకరం వున్నందువల్ల వారు కూడా ఆ ప్రతిఫలాన్ని పొంది, దానిపై ఆధిపత్యాన్ని పొందుతారు అదీ కాకుండా ఈ బిల్లులో అక్కడక్కడ లొసుగులున్నాయి. ఈ లొసుగులను కరెక్టు చేసుకుని, వీటిని నిర్దుష్టంగా అమలు చేసేటటువంటి బాధ్యత మనకూ, ప్రభుత్వానికీ వుంది. అయితే మన ప్రియతమ నాయకుడు, ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కర రెడ్డి గారూ, రెవిన్యూ మంత్రి శ్రీ రామి రెడ్డిగారూ చిత్తశుద్ధితో ఈ భూసంస్కరణల చట్టాన్ని అమలు చేయాలన్న దృఢసంకల్పంతో వున్నారు. కాబట్టి వారు దీనిని తప్ప కుండా అమలు చేస్తారు, చేస్తారని, చేయాలని నా అభిప్రాయం. వారి మీద నాకా విశ్వాసం వుంది. కాబట్టి కాంగ్రెసు ప్రభుత్వం ముఖ్యంగా దేశం మొత్తం మీద కాంగ్రెసు ప్రభుత్వాలు పరిపాలిస్తున్నాయి. కమ్యూనిస్టులకు అవకాశం రాలేదు. అయితే ఈనాడు భూసంస్కరణలను అమలు చేయడంలో భారతదేశం మొత్తం మీద మన రాష్ట్ర ప్రథమ స్థానంలో వుంది. బెంగాలు కూడా చెప్పుకోదగిన స్థానంలో వుందని చెప్పుకోవాలి. బెంగాల్‌లో కమ్యూనిస్టులు పరిపాలన చేస్తున్నారు. వారు కూడా ఈ భూసంస్కరణలు చక్కగా అమలు చేస్తున్నారు. దానిని నేను హర్షిస్తున్నాను. అదే విధంగా కాంగ్రెసు ప్రభుత్వాలు దీనిని అమలు చేస్తూవుంటే శ్రీ పి.వి. నరసింహారావుగారు కూడా అదే సిద్ధాంతాన్ని అమలు పరిచారు. ఆ లక్ష్య సాధన కోసం ఈ ల్యాండు సీలింగు మీద ఆధిపత్యం వుండాలని 1972లో ఈ భూసంస్కరణలను తెచ్చారు దీనిని అమలు చేయడంలో ఎన్నో కష్టనష్టాలున్నాయి. అయినప్పటికి వారు దీనిని అమలు చేయడంలో కృతకృత్యులయ్యారు. వారు ఆ నిర్మాణ కార్యక్రమాలలో నిమగ్నులై వున్నారు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో మరీ ఎక్కువ భూములు వున్నాయి. వాటినికూడా బీద ప్రజలకు యిచ్చి, వాటిపై ఆధిపత్యం యిచ్చి వాటిలో సేద్యం చేసుకునే హక్కు ఏర్పాటు చేసే అవసరం వుంది. అలా చేయండని మంత్రి రామిరెడ్డిగారికి మనవి చేస్తున్నాను. అదీకాకుండా

భూముల బినామీ లావాదేవీలన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

రామిరెడ్డిగారు ఈ బినామీ ట్రాన్సాక్షన్స్‌ను వెలికి తీసి, వారు దాని మీద కృషి చేసి, రాష్ట్రంలో తిరిగి మొత్తం వున్న ఎక్సెస్ ల్యాండును చూసి, దానిపై ఒక రెవ్యూ ఏర్పాటు చేసి, తిరిగి కొత్త లెక్కలను తయారు చేసుకొని, వాటిని తీసుకుని సమాజంలో పేదలకు పంచవలసిన అవసరం వుంది. అందుకు ముఖ్యంగా ఆఫీసర్స్‌ను మనం కాన్ఫిడెన్సులో తీసుకుని వారి మీద ఎక్కువగా ప్రచారం చేసి, రివ్యూ టైమ్ టు టైమ్ చేసి ఎక్కడ ప్రభుత్వానికి యివ్వవలసిన భూములు వుంటాయో వాటిని స్వాధీనం చేసుకుని తిరిగి కమిటీలు వేయవలసిన అవసరం వుంది. జిల్లాలలో, రాష్ట్రంలో మొత్తం మానిటరింగు కమిటీ వుంటే తప్పకుండా దానిమీద మంచి ఫలితాలు వస్తాయి. కాంగ్రెసు ప్రభుత్వం వారికి వున్న చిత్తశుద్ధిని గూర్చి శంకించవలసిన అవసరం లేదు. ఎందుకంటే వారు ఎందరో బీదవారికి ఎక్సెస్ భూములు పంచవలసిన అవసరం వుంది. వారు దానిమీద చిత్తశుద్ధితో ఆలోచనతో కాంగ్రెసు ప్రభుత్వం యింకా దీనిని అమలు చేయాలని నేను మనవి చేస్తున్నాను. యింతకు ముందు పెద్దలు చెప్పినట్లు 7 సంవత్సరాల పాటు వారు పాలన చేసినా ఏమాత్రం సీలింగులో వున్న భూములను పంచిపెట్టారో మీరు గుర్తుంచుకోవాలి. కాంగ్రెసు ప్రభుత్వం ఈ సీలింగును అమలు చేస్తోంది. ఈ భూసంస్కరణలను అమలు చేసే ప్రభుత్వం మరొకటి లేదని నేను మనవిచేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ప్రస్తుతం వున్నటువంటి ఈ సీలింగును, అందులో సవరణ తీసుకు రావడం ద్వారా బీద ప్రజలకు భూములు లభించడంలో నేను ప్రతి పాదించిన సవరణలపైన 23గురు సభ్యులు ఒక్కొక్కరు ఒక్కోకోణం నుంచి దాని ఆవశ్యకతను తెలిపారు. అట్టడుగున వున్న బడుగు వర్గాల లో నూటికి 75 మంది గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తారు వారి సామజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరగాలన్న చిత్తశుద్ధితో దీని గురించి ఒక్కోరు ఒక్కోకోణం నుంచి సమర్థిస్తూ మాట్లాడిని మాటలను బట్టి నేను వారికి నా కృతజ్ఞతాభినందనలు చెపుతున్నాను. మీరు శెలవిస్తే వారి పేర్లను చెపుతాను. దాని గూర్చి మాట్లాడిన వారిలో శ్రీ ఓంకార్‌గారు, సి. హెచ్. విఠల్‌రెడ్డి, జి అప్పల సూర్యనారాయణ, జీవన్‌రెడ్డి, మాతంగి నర్సయ్య,, చిక్కాల రామచంద్రరావు, వంగవీటి చలపతిరావు, యన్. అంజనేయులు, యం. బి. చౌహాన్, సిహెచ్. విద్యాసాగరరావు, కోదండ రెడ్డి, ఇంద్రారెడ్డి, సి. నర్సిరెడ్డి, శ్రీ రజబలీ, శ్రీ ఎర్రన్నాయుడు, కిరణ్‌కుమార్, చినమల్లయ్య, ముద్దుకృష్ణమ నాయుడు, బద్దం బాల్‌రెడ్డి యం. జానికిరాం, లక్ష్మీదేవి, రత్నాకరరావు, టి. వెంకయ్య వీరందరూ ఒక్కొక్కరూ ఒక్కో కోణం నుంచి దానిని సమర్థిస్తూ మాట్లాడారు. నేను ముందే చెప్పాను. మన దేశం వ్యవసాయక దేశం నూటికి 73 మంది గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. వారు వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారు. పండిత జవహార్ లాల్ నెహ్రూ అనాటి కాంగ్రెసు ప్రణాళికలోనూ, ఎన్నికల

ప్రజాశికలోనూ ఆనాడు ఈ భూముల గూర్చి అనేక తీర్మానాలు చేసింది; అది 6కోట్ల 40 లక్షల ఎకరాలు తేలిందని ప్రొఫసర్ మహలా నోబిస్ కమిటీ చేసిన దానిని చట్టం చేసి పంచాలని చెప్పారు. తెలంగాణాకు సంబంధించినంతవరకూ, ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమం గురించి తమకు తెలియనిది కాదు. ఆనాడు మనం చాలా విప్లవాత్మకమైన చట్టం అని 1.2 అనుకొన్నాము మన తెలంగాణాలో. ఆనాడు 4వేల రైతు కూలీ బిడ్డలు తమ నిండు మ. ప్రాణాలు అర్పించుకొన్నారు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా. 6 కోట్ల 40 లక్షల ఎకరాలు మిగులు ఉందని వివిధ రాష్ట్రాలలో సీలింగు చట్టంలో ఉన్నటువంటి గొసుగులవల్ల 6 కోట్లు ఎగిరిపోయి చివరకు 40 లక్షలు మిగిలినది నేను ఉదహరణ చెప్పినాను. ఇంకా అందులో వివరణలోకి పోను. రాష్ట్రానికి సంబంధించి గౌరవనీయులైన ఇప్పటి ప్రధాన మంత్రి శ్రీ పి.వి.నరసింహరావు గారు 1972 లో ఒక చట్టాన్ని తెచ్చి బినామీ ట్రాన్‌జాక్షన్సు అన్నిటిని నిషేధించారు. 1973లో మన రాష్ట్రంలో 40 లక్షల ఎకరాలు మిగులుతుంది అన్నారు; 40 లక్షల ఎకరాల నుంచి 20 లక్షల ఎకరాలకు పోయింది. 20 లక్షల ఎకరాలు పోయి 1978లో ప్రభుత్వం దగ్గర లెక్కలు ఉండవచ్చు లేవని కాదు బహుశ చిత్తుకాగితాల్లో ఉంటాయేమో నేను చెప్పలేను; ఉంటే మంచిదే జిల్లాలవారిగా శ్రీకాకుళం జిల్లాలో 1374 కేసులు 20, 947 ఎకరాలు. విశాఖపట్టణం జిల్లాలో 1184 కేసులు 23, 246 ఎకరాలు, తూర్పుగోదావరి జిల్లాలో 6, 139 కేసులు 88, 310 ఎకరాలు పశ్చిమ గోదావరి జిల్లాలో 5,370 కేసులు 68.888 ఎకరాలు కృష్ణాలో 3,900 ఎకరాలు ఇట్లా మొత్తం 59 వేలు ప్రతి జిల్లాలోను ఉన్నాయి. 59,515 కేసులు ఉంటే 12,84,788 ఎకరాల మిగులు భూమి తేలింది. 1978 లో ప్రకటించారు. అది 14,15,495 ఎకరాలు మిగులు భూమి అని తేల్చారు. 1978లో ప్రభుత్వం ప్రకటించే వివరాలు సేకరించింది ఏమంటే 14,15,495 ఎకరాలు, 1991 వచ్చే నాటికి ముఖ్యమంత్రిగారు ప్రకటించింది 7,59,792 ఎకరాలు. అని కావాలంటే దీనిలో గౌరవనీయులు కీర్తిశేషులు ఎన్.శ్రీనివాసులురెడ్డి గారు; జి. యానాదిరెడ్డిగారు, కె.బిక్షం గారు, నారాయణరావు గారు, ఎం.టి.చౌహాన్‌గారు పి.నాగేశ్వరరావుగారు, మహమ్మద్ రజబలిగారు, సి.విఠల్‌రెడ్డిగారు, డి.చినమల్లయ్యగారు, జి.అప్పలసూర్యనారాయణ గారు చంద్రబాబునాయుడుగారు వీరు అందరు కలసి ఒక ప్రశ్న ఇచ్చినాము. ఆనాటి ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. రాష్ట్రంలో భూగరిష్ట పరిమితి చట్టం క్రింద పంపిణీ మిగులు భూమి విస్తీర్ణం ఎంత అని ప్రశ్న అడిగితే శ్రీ ఎన్.జనార్ధనరెడ్డిగారు చెప్పారు 5,29,387 ఎకరాల 74 సెంట్లుఅని, ఇంక ఎంత ఉన్నది అని అడిగితే 2.25.603 ఎకరాలు 6 సెంట్లు విస్తీర్ణం ఉంది అని చెప్పారు. నేను సవరణ ప్రతిపాదన చేసినప్పుడు చెప్పాను. ఈ సవరణతో నేను చెప్పింది ఏమిటంటే అయ్యా బినామీ ట్రాన్స్‌జాక్షన్సు వల్ల ఏనుగుదూరే కంతలతో తరలించుకుపోయారు. మీరు స్వాధీనం చెసుకొన్న భూమి కాగితాల మీదనే గౌరవనీయులైన కిరణ్‌కుమార్ మహబూబునగర్ జిల్లాలో చిన్న ఉదాహరణ చెప్పి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రెండవస్థానంలో వస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రథమ

అనధికార తీర్మానము:
భూముల బినామీ లావాదేవీలన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

స్థానంలో వస్తుందని చెప్పుకోడానికి నాకు ఏమీ అభ్యంతరంలేదు. అవాస్తవం అది. వారు సమర్థిస్తూ మాట్లాడారు వారి మీద నాకు కోపంలేదు. ఎందుకంటే మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగినటువంటి బదలాయింపులకు సంబంధించి కొన్ని లెక్కలు మొన్న కూడా చెప్పాను. ఇవాళ కూడ చెబుతాను. మహబూబ్‌నగర్ జిల్లాలో 43 వేలు డిక్లేర్ చేసి ఫైలు చేయబడగా 38 వేలు డిక్లరేషన్‌లో మిగులు భూమి లేదని తేల్చేశారు. మిగిలిన భూమి డిక్లరేషన్‌లో 44,900లో 1,79,000 ఎకరాలు మిగులు భూమిఅని చూపించారు చూపించిన దానిలో రెండు పంటలు విస్తీర్ణం ఉందని కొంత కలిపి ఉందనిచెప్పి దొంగ లెక్కల వల్ల పడించని రెండు పంటల విస్తీర్ణంలో పడిందని చెప్పి తీసివేయగా తేలింది ఎంత అంటే 1,28,000 ఎకరాలు తప్పించ బడింది. రెండుపంటల భూమి అనే పేరుతో నమోదు చేయడం తప్పు బడిందని 1,79,000 ఎకరాలలో 1,28,000 ఎకరాలుపోతే మిగిలింది ఎంతో చూడండి 50,900 ఎకరాలు మాత్రమే తేలింది. దీనిలో పెంచింది ఎంత అంటే 47 వేలు ఎకరాలు మాత్రమే అని చెప్పారు. ఇంకా 8,800 ఎకరాలు పంచాలి అని చెప్పి గవర్నమెంటు లెక్కలు. మిగులు భూమి ఎంత మీరు తేల్చింది 1,79,000 ఎకరాలు, దానిలో 47 వేల ఎకరాలు పంచాము అన్నారు. ఇందులో కాకులు లెక్కలు కూడా ఎన్నో ఉన్నాయని నేను చెప్పే అవసరంలేదు. కాగితంలో మాత్రమే పేద వాళ్ల చేతుల్లో ఉన్నాయి. భూములు మాత్రం వాళ్ల దగ్గర ఉన్నాయి. విఠల్‌రెడ్డిగారు చెప్పారు. చాల మంది చెప్పారు. నోదాహరణంగా చెబుతున్నాను నిజంగా మీరు ముందు ఉంటే నాకు ఏమీ అభ్యంతరంలేదు. నేను స్పష్టంగా లెక్క చెప్పాను కేసుల సంఖ్య చెప్పాను 1978లో 14,15,000 ఎకరాలని మీరు తేల్చింది. 7,59,792 ఎకరాల్లో ఇందులో మీరు స్వాధీనం చేసుకొన్నది ఎంతో మీ లెక్కల్లో నేను చెప్పాను. స్వాధీనం చేసుకోవలసింది ఉంది. మీరు పంచామని చెప్పింది. లెక్కల్లో రెండువంతులు అవాస్తవం. 1982లో సుప్రీంకోర్టు ఒక తీర్పు ఇచ్చింది చాలా స్పష్టంగా దానిలో చెప్పింది. ఈ బినామీ ట్రాన్‌జాక్షన్సు చట్టబద్ధం అని చెప్పి హైకోర్టు ఇచ్చిన తీర్పు చెల్లదు. దీనికి సవరణ తీసుకురావాలి. సవరణ తెచ్చి సామాన్యుడికి సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం జరగాలంటే వెంటనే సవరణ పెట్టాలని చెప్పింది. 1983లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది. 1983 నవంబరులో శ్రీ మహేంద్రనాథ్, రెవెన్యూ మినిష్టరుగా ఉన్నారు. మేము వెంటనే సవరణ తీసుకువస్తామని శాసన సభలో ప్రకటించారు. ఎవరు వచ్చినా తీసుకువస్తామని అనుకొన్నాము. తేలేదు. నేను మనవిచేసేది ఏమిటంటే పరస్పర ఆరోపణలు వద్దు. వారు తేలేదు మీరు వారు కలసి ఎట్లా వ్యవహరించారో ఒక సందర్భంలో చెప్పాను. నేను మనవిచేసేది ఒకటే సామాజిక న్యాయం అనేక మంది చెప్పారు. బడుగు వర్గాలు నేను సవినయంగా మనవిచేసేది ఒకటే సుమోటో సవరణ తీసుకురావడం ద్వారా కలెక్టరు తమకు తాముగా ఓపెన్ చేయడం కాని లేకపోతే వారు పిటీషన్ చేయడానికి కాని మీరు అవకాశం కల్పించండి. ఇకపోతే అసలు విషయానికి వస్తాను. ల్యాండు లార్డ్స్ యూనిట్ శ్రీ లాల్‌బహదూరుశాస్త్రి నేషనల్ ఎకాడమీ

అనధికార తీర్మానము:
భూముల బినామీ లావాదేవీ లన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

ముసోరి, ఇది గవర్నమెంటు. దీనిలో ఉన్నది అంతా కమ్యూనిష్టులు కాదు, కాంగ్రెసు కాదు సోషలిష్టులు కాదు. ఉన్నటువంటి ప్రముఖులైన ఆర్థిక శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు ఆర్థిక శాస్త్రంలో అనేక విషయాలలో గ్రామీణ ఎకనమిష్టులు ఉన్నటువంటి వాళ్లను అనుభవపరులైన ఐఎఎస్ ఆఫీసర్లు, వారు బీహారులో ఒకసదస్సు నిర్వహించారు; అదేవిధంగా ఇంకోచోట ఇంకోసదస్సు నిర్వహించారు; 3వ సదస్సు, Workshop on Land Reforms in Andhra Pradesh held at Hyderabad from 15th to 17th May, 1992. దీనిలో పాల్గొన్న అనేక మంది ప్రముఖులైన వాళ్లతో ముగిసింది. దీని విషయంలో వాళ్లు చేసినటువంటి రెకమెండేషన్సు ప్రభుత్వం దగ్గర లేవని నేను అనడంలేదు. ప్రభుత్వం దగ్గర ఉండి ఉంటాయి. నేను చెప్పినట్లు ఎక్కడో బుట్టలో పోయి ఉంటాయి. ఉంటే సంతోషం. నాకు అభ్యంతరంలేదు. రెవెన్యూ మినిష్టర్ ఏమిచెప్పారో మీరు చూసుకోండి ఇక మన రాష్ట్రానికి సంబంధించిన వారు- Prof. D. Narasimha Reddy, Head, Department of Economics, University of Hyderabad. He is Head of the School of Social Sciences. ఇలాంటివి కొన్ని పేర్లు వున్నవి. Faculty Members of Sri Lal Bahadur Sastry Academy of Administration, Mussori, Sri B.N. Yugundhar, Director of Sri Lal Bahadur Sastry Academy of Administration, Mussori, Sri Gopala Ayyar, Project Adviser, Sri Lal Banadur Sastry Academy of Administration, Mussori. Dr. Ahmed Karan, Head. ఆయన కూడ ఒక హెడ్. ఇక అడ్మినిస్ట్రేటర్సుకు సంబంధించి నంతవరకు. Sri S.R. Sankaran, Secretary to Government of India, Ministry of Rural Development. Sri Sivaraj Sinha, Joint Secretary, Land Reforms Division, Department of Rural Development. మన రాష్ట్రానికి సంబంధించి నంతవరకు T. Gopala Rao, IAS, Secretary to Government, Revenue Department, Hyderabad. వీరందరు పాల్గొన్నారు. 1.30 మ.

బెల్..

చైర్మన్:- హౌస్‌ను ఎడ్జర్న్ చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- ఈ శుక్రవారం పోతే మళ్లీ రాదు. ఇది చాలా అన్యాయం.

భూముల బినామీ లావాదేవీలన్నింటిని అరికట్టుటకు లొసుగులన్నింటిని సరిదిద్దుతూ భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణలను ప్రవేశ పెట్టవలసినదిగా యీ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

Chairman:- The House is adjourned to meet again at 8.30 A.M. tomorrow.

(The House then adjourned at 1.32 P.M to meet again at 8.30 A.M on Saturday, the 20th of March, 1993.)